Vol. IV
No. 2

30th June, 1978
(Friday)
9 Ashadh, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions ... 63

Short Notice Questions and Answers ... 88

Matters under Rule 329:

(1) Location of A.P. Heavy Machinery and Engineering Project at Kondapalli instead of at Gollapudi-Rayanapadu ... 91

Short Notice Questions and Answers ... 95

Business of the House ... 101

Short Notice Questions and Answers ... 102

Announcements:

re: Placing of Starred and Unstarred Questions on the Table of the House ...

Matter under Rule 329:

(2) Remission of land ... areas ...

(5) ... by ...

Sixth Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday 30th June, 1978.

The House met at Half-Past Eight of the Clock.

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS.

Forcible Collection of Dues by the Chityal and Parkal Branches of Co-operative Central Bank

76—

*6-(X)Q.—Sri C. Janga Reddy:—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that Co-operative Central Bank branches of Chityal and Parkal of Warangal district are forcibly collectino dues from the poor ryots who lost all their crops due to brought ;

(b) whether it is also a fact that Agricultural Development Bank, Parkal is also after forcible collections ; and

(c) whether the co-operative institutions are charging the old high rates interests or the revised reduced new rates on the loans advanced by them ?

(శ్రీ కె. యి. కృష్ణమూర్తి (పార్లమెంటరీ సెక్రటరీ) :— (ఎ) కాదండీ.

(బి) కాదండీ. వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు నిర్బంధ విధానాలను అనుసరించకుండా, శాసన నిబంధనలకు అనుగుణంగా నచ్చజెప్పడంద్వారా అప్పులు వసూలు చేస్తున్నాయి.

(సి) 1-8-1978 తేది నుండి వరంగల్లుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాథమిక సంఘాల సభ్యులనుండి ఈ క్రింది రేట్లచొప్పున వడ్డివసూలుచేస్తున్నది:—

1. 1—11—77 వరకు ఇచ్చిన రుణాలు 18.75%
2. 1—11—77 నుండి 28—2—78 వరకు ఇచ్చిన రుణాలు 12.5%
3. 1—3—78 న, ఆ తరువాత ఇచ్చిన రుణాలు 11.25%

*An asterisk before the name indicates confirmation by the Member.

(శ్రీ సి. జంగారెడ్డి (పాలకొల్లు):— అధ్యక్షా, ఈ రేటు తగ్గించినదానివల్ల ముందు లోన్ తీసుకున్న వారికి ఎక్కువ రేటు, వెనకసిరి తీసుకున్న వారికి తక్కువ రేటు అవుతున్నది. దీనిని పరిశీలించి సవరించి కొత్త రేటు ప్రకారంగా పాత రుణాలు వసూలు చేయడానికి త్వరలో ఆదేశాలు జారీ చేస్తారా?

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— పాత రుణాలు తీసుకున్నప్పుడు పాత ఇంట్రెస్టుతో ఆ రుణాలు రిజర్వు బ్యాంకునుంచి తీసుకోవడం జరిగింది. అప్పుడు రిజర్వు బ్యాంకు మనకు రిడక్షన్ చేయలేదు. ఇంట్రెస్టు రేట్లు కూడా అప్పుడు ఉంది. పాత రుణాలు ఏ రేటు ప్రకారం రిజర్వుబ్యాంకునుంచి తీసుకున్నామో అదీ, తరువాత ఇంట్రెస్టు రేట్ల పద్ధతి ప్రకారం అది ఉంటుంది. ఒకసారి పాలసీ తీసుకున్న తరువాత 1-3-78 నుండి తీసుకున్న రుణాలను మ్రతమే 11·5 శాతం రేటుతో తీసుకోవచ్చును. ముందు రుణాలు ఇంతకు మునుపు వడ్డీ రేటు ప్రకారమే చెల్లించాలి.

(శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం):— ఇప్పుడు ఆ కాలం గడువు పూర్తి అయిన తరువాత 14 1/2 పినల్ ఇంట్రెస్టుతోటి, జీపు చార్జెస్ 2 రు. ల ప్రకారం వసూలు చేస్తున్నారు. ఆర్డరుకి తాలూకా, గుంటూరు జిల్లాల నుంచి రిపోర్టు వచ్చాయి. ఎగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్సు వసూలుచేస్తున్నాయి.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— పినల్ ఇంట్రెస్టు అనేదిఇదివరకు ఉన్నదే అది అలిండియా లెవెల్‌లో రిజర్వు బ్యాంకుతో మాట్లాడుతున్నాము. ఇంకొక సదుపాయం కూడా రైతులకు ఉన్నది. వారు నిర్ణీత కాలంలో కడితే 2% రిబేటు కూడా ఉంది. నిర్ణీత కాలంతరువాత కడితే దానికి పినల్ ఇంట్రెస్టు ఉన్నది. అది ఎందుకు పెట్టారంటే సకాలానికి రైతులకట్టాలని పెట్టారు. జీపు చార్జెస్ విషయం వారు అన్న దానిని నేను కాదనడం లేదు. జీపు చార్జెస్ ప్రయిమరీ ఎగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్సులో వాయిదా పడిన అప్పులు వసూలు చేసే సందర్భంలో వసూలుచేస్తున్నారు. ప్రభుత్వం ఇదే రైతుల మీద పడకుండా చూడాలని కాగా ఆలోచిస్తున్నది.

Protected Water Supply Schemes In Srikakulam District

77— *4(Y)Q.—Sarvasri Pydi Srirama Murthy and K.A.N. Bhukta:— Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) the amount sanctioned for the protected water supply schemes at Palakonda, Amdalavalasa and Narasannapeta in Srikakulam district;

(b) the stage at which the works stand at present;

(c) the amount so far spent; and

(d) when the schemes will be put to use and open to the public?

(శ్రీ ఎన్. చార్లెస్ (పాల్ల మెంటరీ సెక్రటరీ):—పాలకొండ, అమడాలవలస నరసన్న పేటలో రక్షితనీటి పారుదల పథకాలు వరుసగా రు.9.25 లక్షలు,

రూ12.09 లక్షలు, రు. రూ11.92 లక్షల అంచనా వ్యయంతో మంజూరు చేయబడ గా, ఇంత వరకు వరుసగా రు41.86లక్షలు, రు 10.58 లక్షలు, రూ.11.00లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

పాల కొండ పథకం క్రింద పంపు హౌసు పని జరుగుతున్నది. కాని కొండరు కోరినప్పటికి జవాబులు లేక పోవుట చేత పంపింగు మెయిను, ఓవర్ హెడ్ సర్వీసు రిజర్వాయరు, పంపిణి పనులు 30-9-1978 తేదినాటికి పూర్తి అయి పని చేయడం ప్రారంభం కాగలవని భావించబడుతున్నది.

ఆమదాల వలస పథకానికి సంబంధించి, నేల మట్టం సర్వీసు రిజర్వాయరు, పంపిణి, పంపింగు మెయిను, జల సంగ్రహణ బావి—పంపు హౌసు, వడపోత బావి పూర్తి అయ్యాయి. వడపోత బావికి జల సంగ్రహణ బావికి మధ్య మెయిను కలిపే పనిని పూర్తి చేసిన మీదట పథకం 30-6-1978 నాటికిపని చేయడం ప్రారంభం కాగలదని ఆశించబడుతున్నది.

పాతిక వంపి తో నరసన్న పేట పథకం ఇది వరకే పూర్తి అయింది. మిగిలిన పంపిణి పని 30-6-1978 తేది నాటికి పూర్తి కాగలదు.

(శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆమదాలవలస):— ఈ స్కీమ్ము అన్నీ కూడా 74లో సేంక్షన్ చేసి పంచాయితీ కంట్రిబ్యూషన్, ఎల్.ఐ.సి. లోన్, ప్రభుత్వ సబ్సిడితో ఇచ్చారు. ఇప్పటివరకు ఇంట్రెస్టు అంతా పంచాయితీలు కట్టాలంటే దాని మొత్తం ఆదాయం కూడా దీనికి చాలడం లేదు. ఈలోగా రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పోయిన ప్రభుత్వంలో పంచాయితీరాజ్ మంత్రి గారు గత మార్చికే పూర్తిచేసి నీళ్లు ఇస్తాము అని ఈ హౌసులో వాగ్దానం చేశారు. పంచాయితీరాజ్ మంత్రిగారిని కోరేది ఏమంటే ఇప్పటికైనా పంచాయితీలను బీద తనానికి తేకుండా కంట్రాక్టర్సు దొరకకపోతే డిపార్టుమెంటల్ గా అయినా పూర్తి చేయాలి. లక్షలు లక్షలు జిల్లాపరిషత్తులో డిపాజిట్ చేసి పనులు చేయలేక పోవడం అనేది చాలా అన్యాయం. తప్పనిసరిగా ఈ మార్చిలోగా పూర్తి చేయిస్తారా? 8-40 a m.

(శ్రీ యమ్. బాగారెడ్డి:-ఇంతవరకు కొద్దిగా జాప్యము జరిగిన మాట వాస్తవమే అనుకొన్నా గౌరవసభ్యులు తమ నియోజకవర్గం వెళ్లే వరకు ఇది పూర్తి అయి పోతుంది. ఆముదాలవలస, నరసన్నపేటలది 30-6-1978 కి పూర్తి అయిపోతుంది. ప్రాలకొండ మాత్రము ఇంకా మూడు నెలలు పడుతుంది.

Supply of Drinking Water at Narasampet

78—

*1— (P) Q.— Sri M. Omkar:—Will the Minister for Panchaya Raj be pleased to state:

(a) whether it is a fact that the existing protected water suppl scheme at Narasampet in Warangal district has failed and the people are not getting drinking water; and

(b) if so, the reasons therefor and the steps taken to ensurer regular supply of drinking water?

(శ్రీ యన్. ఛార్లెస్: (ఎ) వరంగల్లు జిల్లాలో నరసంపేట వద్దగల రక్షిత నీటిసరఫరా పథకం1977 జులై నుండి గ్రామస్థులకు రోజూ నీరు సరఫరా చేయలేక పోయింది.

(బి) రక్షిత నీటి సరఫరాకు ఆధారమైన పెద్ద ॥ ఆరుబయలు ॥ బావిలో అనావృష్టి కారణాలవల్ల అతి తక్కువ నీరులభ్యం అవుతున్నందున, ప్రక్కన వున్న ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను వారి 6 అంగుళాల వ్యాసార్థం గల గొట్టపు బావి పాడైపోవడం వల్ల, గొట్టపు బావి జతచేయబడి నీరు నిల్వ చేయు టాంకుకు కలుపబడిన నీటిలో వుంచబడు పంపు చెడిపోయినందువల్లను ఆవిధంగా జరిగింది. 24-8-1978 తేదీన గొట్టపు బావి గొట్టమును కడిగి అందులో నీరు ప్రవహింపచేయడం ద్వారా మరమ్మత్తు చేయబడింది. 20-4-18 తేదిన నీటిలో వుంచబడు పంపు కొత్తది వెయబడింది. 21-4-1978 తేదీ నుండి రోజు విడిచి రోజు నీరు సరఫరా చేయబడుతున్నది పథకాన్ని మెరుగుపరచ డానికి చర్యలు తీసుకొనబడుతూ ఉన్నాయి.

(శ్రీ యమ్. ఓంకార్ (నరసంపేట) :- రోజు విడిచి రోజు నీరు సప్లయి చేస్తున్నాము అన్నారు. అసలు నీరే లేదు. అందుకే మేము ఆల్టర్ నేటివ్ సజెషన్స్ కొన్ని సూచించినాము. వాటిన్నిటి జోలికి ఇప్పుడు పోవాలంటే చాలా టయిము పడుతుంది. అందుకని మంత్రిగారు మేము సజస్టు చేసినవి చేయడానికి హామీ ఇస్తారా.

(శ్రీ యం. బాగారెడ్డి :- ఆల్టర్ నేటివ్ రోజులు కాకుండా ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతి దినము నీరు ఇస్తున్నట్లుగా సమాచారము వచ్చింది. రెండవ బోర్ కి కనక్షను ఇవ్వడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు కొద్దిగా ఆలస్యము చేయడం జరిగింది. అయినా గౌరవనీయ సభ్యులు అన్నట్లుగా వాటిని పరిశీలన చేస్తాము.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :- బోర్ స్టిము కాకుండా పాకాల చెరవు నుండి తీసుకోడానికి ఆల్టర్ నేటివ్ ప్రపోజల్సు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయా?

(శ్రీ యం. బాగారెడ్డి :- ఇంకొక బావి కూడా వేశినాము. అక్కడ వాగులో నీరు ప్రవహిస్తున్నది. నీరు కొద్దిగా తగ్గిన తరువాత ఈ ప్రయత్నము చేస్తాము.

(శ్రీ యం. ఓంకార్ :- పాకాల చెరువుకు సంబంధించి వాగు నుంచి నీరు తీసుకోడానికి వారు అంగీకరించారు. సర్వే జరిగింది. అట్లానే మాదన్నపేట వెనుక ఉన్న పెద్ద బావి నుంచి తీసుకోడానికి కూడా సర్వే జరిగింది. అవి అన్నీ ప్రతిపాదనలు. మేము అల్టర్ నేటివ్ సజెషన్సు కొన్ని చేశాము. వాటిని పరిశీలించి అమలుజరుపుతామని మంత్రిగారిని హామీ ఇమ్మంటున్నాను.

(శ్రీ యం. బాగారెడ్డి :- పరిశీలిస్తాము.

Starting Of Automobile Engineerring And Electronics Courses In Polytechnics In Coastal Districts

79—

*2 (A). Q.— Sarvasri K. A. N. Bhukta and Pydi Sriramamurty:— Will the Minister for Technical Education be pleased to state:

(a) whether there is any proposal to start Automobile Engineering and Electronics Courses in the Polytechnic Colleges in the Costal Districts;

(b) if not, whether the Government consider the proposal eveu now taking into consideration the enormous demand for the above courses;

(c) whether the courses be started during this academic year; and

(d) if so the names of the colleges in which the courses are going to be started ?

శ్రీ టి. హయగ్రీవాచారి :-(ఎ) లేదండి.

(బి) కోస్తాజిల్లాలలో ఈ కోర్సులు కాకినాడలోని ఆంధ్రపాలిటెక్నిక్ లోను కాకినాడ, గుంటూరులలోని ప్రభుత్వ మహిళాపాలిటెక్నికులలోను ఇది వరకే కలవు. ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషను ఇంజనీరింగు డిప్లోమా కోర్సులుకూడా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోను, తిరుపతిలోని శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్‌లోనుగలవు. ప్రణాళికలో సాంకేతిక విద్యాశాఖకుచేసిన కేటాయింపు తక్కువగా ఉండడంవల్ల ఈ సంవత్సరం ఆటోమొబైల్ ఇంజనీరింగు మరియు ఎలక్ట్రానిక్ కోర్సులను మిగిలిన పాలిటెక్నికల్ కళాశాలలలో ప్రారంభించుట సాధ్యంకాదు.

(సి), (డి) ఇవి ఉత్పన్నంకావు.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా కనీసం స్టూడెంట్సుకి ఆటోమొబైల్ ఇంజినీరింగు కోర్సులో ట్రెయినింగు ఇస్తే వారు సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద పరిశ్రమలు పెట్టుకోడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ విషయం మంత్రిగారు రీకన్సిడరు చేసి ఈ సంవత్సరము కాకపోయినా వచ్చే సంవత్సరము శ్రీకాకుళం జిల్లాలో ఆటోమొబైల్ ఇంజినీరింగు కోర్సును ప్రారంభిస్తామని ఎస్యూరెన్సు ఇస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:—మొన్న 26వ తేదీనాడు సదరన్ జోన్ కౌన్సిల్ ఎడ్వయిజరు, దానికి సంబంధించిన అధికారులు పాలిటెక్నిక్ విద్య గురించి, టెక్నికల్ ఎడ్యుకేషను గురించి ఇక్కడ ఒక సమావేశము జరిపారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కేంద్రప్రభుత్వం ఆరవప్లానులో మొత్తం భారతదేశానికి ఈ విద్యకు 180 కోట్ల రూపాయలు అని అందులో మొదటి సంవత్సరం 50కోట్ల రూపాయలు అని నిర్ణయించారు. దాని వల్ల మనకు 40 లక్షల రూపాయలు వస్తుంది. అందువల్ల

గౌరవసభ్యులు కోరినట్లు చేయడానికి ఈ సంవత్సరం అవకాశం లేదు. ఆ సమావేశంలో నేను, మా సెక్రటరీ, డైరక్టరు గారు ఈ ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతము ఈ విషయం ఆలోచించాలని చెప్పడం జరిగింది. ఇది వరకే ఆటోమొబైల్ ఇంజినీరింగు పాసయిన వారు అనంతపురం, హైదరాబాదులో 300 మందికి ఉద్యోగాలు లేవు అయితే వీరికి రిక్విజిట్ కోర్సు పెట్టాలని ఆలోచిస్తున్నారు. ఈ మధ్యనే సివిల్ ఇంజినీరింగు కోర్సుకు సీటు పెంచి ఉద్యోగావకాశాలు కల్పించాలని అనుకుంటున్నాము. ఎల్ ఎమ్.ఇ ప్యాసు అయిన వారికి కూడా కోర్సులు ఇవ్వాలని ప్రయత్నము చేస్తున్నాము. అయితే అవి అన్నీ చూసుకొని కొత్తవి పెట్టడానికి ప్రయత్నము జరుగుతుంది. ఇంతటితో అవడం జరగదు.

(శ్రీ కె.ఎ.ఎన్. భుక్త (హరిశ్చంద్రపురం):—40 లక్షలరూపాయలు అన్నారు ఇప్పుడు పాలిటెక్నిక్‌లలో వర్క్‌షాపులు ఉన్నాయి. వీటికి ప్రొయినింగు పొందిన లెక్చరర్సు ఉన్నారు స్టూడెంట్సు కూడా ఉన్నారు. శ్రీకాకుళంలో ఆటోమొబైల్ కోర్సు పెట్టడానికి అవకాశం ఎక్కువగా ఉంది. మరి గౌరవ సభ్యులు పి. శ్రీరామామూర్తిగారు చెప్పినట్లుగా రీకన్సిడరు చేసి ఈ సంవత్సరం శ్రీకాకుళంలో పెట్టే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ టి. హయగ్రీవాచారి:— ఈటెక్నికల్ విద్యకు డబ్బు తక్కువగా ఉంది. దీనికి మరికొంత డబ్బు ఇవ్వాలని మేము వారితో మాట్లాడడం జరిగింది. ఈ వెనుకబడ్డ ప్రాంతాల విషయం వారు ఆలోచిస్తున్నారు.

(శ్రీ సి. హెచ్. జంగారెడ్డి:— తెలంగాణాలో జిల్లా కేంద్రములో పాలిటెక్నిక్‌లు ప్రారంభిస్తామన్నారు. వాటిని ఈ సంవత్సరం ప్రారంభిస్తారా?

(శ్రీ టి. హయగ్రీవాచారి:—ఆవిషయము కూడా చర్చించాము. వెనుకబడ్డ ప్రాంతాలయిన అయిదు జిల్లాలలో పాలిటెక్నిక్‌లు లేవు. ఆంధ్ర ప్రాంతములో చీరాలలో కూడా లేవు. ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ ఉండాలని ప్రభుత్వము ఇదివరకు అనుకుంది. దీనివిషయం కూడా వారితో మాట్లాడడం జరిగింది. ఇప్పుడు అదిలాబాదు, కరీంనగర్, మెదక్, నల్లగొండ, చీరాలలో పాలిటెక్నిక్‌లు లేవు. ఈ జిల్లాలలో పాలిటెక్నిక్‌లు ఏర్పాటుచేయాలని, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో డబ్బు చాలా తక్కువగా ఉందని, ఈ వెనుకబడ్డ ప్రాంతాలలో పాలిటెక్నిక్‌లు ఏర్పాటు చేయవలసిన అవసరం గురించి వారికి చెప్పినాము. దీనికి వారు ఒప్పుకున్నారు. డబ్బు కేటాయించడం జరగలేదు. రేపు ఇక్కడికి ఎడ్యూకేషను మినిష్టరు గారు వస్తున్నారు. ఆయనతో ఎక్కువ నిధులు కావాలని చెప్పాలనుకుంటున్నాము. ప్రయత్నం విషయంలో ఎటువంటి లోపమూ లేదు.

Starting Of An Engineering College At Kurnool

180—

182-Q.-Sri G. Thimma Reddy:— Will the Minister for Technical Education be pleased to state :

(a) whether the Government propose to start an Engincering College at Kurnool;

(b) if so when;and

(c) if not, the reasons therefor ?

(శ్రీ టి. పాయగ్రీవా చారి:—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకుతావులేదు.

(సి) ఆరవ ప్రణాళికా కాలంలో, క్రొత్త సంస్థలను కోర్సులను ప్రవేశ పెట్టరాదని ఏ.ఐ.సి.టి.ఇ. సిఫారసుచేసింది.

Up-Grading of the Hospital at Mangalagiri

8I—

*123-- Q Sarvasi G V Rattaiah and G Ramaswamy Reddy:— Will the Minister for Health & Medical be pleased to state :

(a) whether it is a fact that there is only a small 10 bed hospital at Mangalagiri which is a Taluq head-quarters in Guntur District ;

(b) whether the Mangalagiri hospital would be up-graded providing 100 beds as it is an important centre ; and

(c) if so, by what time?

(శ్రీ ఎ. మదన్ మోహన్: (ఎ) వాస్తవమేనండీ.

(బి) ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదన ఏది లేదు.

(సి) ఇది ఉత్పన్నం కాదు:

Improvements to the T. B. Hospital at Mangalagiri

82—

*123 (A) Q. — Sarvasri G. V. Rattaiah and G. Ramaswamy Reddy:- Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the operation theater in the T. B. Hospital at Mangalagiri is without Surgeon, Anaesthesian and instruments and if so whether steps will be taken immediately to improve the hospital;

(b) whether it is a fact that there are many complaints against the said Hospital ; and

(c) whether the Government will enquire into the matter and see that the hospital functions properly?

(శ్రీ ఎ. మదన్ మోహన్: (ఎ) నిజంకాదు.

(బి) నిజంకాదు.

(సి) ఉత్పన్నంకాదు.

Mr. Speaker—:Let us take question No: 83

8-50 a. m. Sri Bhattam Sriramamurthy :— What happened to the Minister ir, he is disappearing.

(The Minister was not present in the House)

మిస్టర్ స్పీకర్:— కొశ్చన్ అవర్‌లోపల వస్తే సరే, లేకపోతే ముఖ్య మంత్రి గారిని.....

(శ్రీ పూల సుబ్బయ్య:— అధ్యక్షా, ఇట్లా జరగడం యిది మొదటి సారి కాదు, రెండు మూడుసార్లు యిట్లా జరిగింది. మినిస్టరు హాజరుకాకపోవడం, తమకు కూడా తెలియజేయకపోవడం, యీ విధంగా జరుగుతూ వుంటే యింక సభాకార్యక్రమాలు ఎట్లా జరగాలి? వారికి తమరు ఇన్‌స్ట్రక్షన్సు యివ్వాలి. మంత్రులు తప్పనిసరిగా హాజరుకావాలి. ఈ విషయంలో సభావాక్కులను మీరు సేఫ్ గార్డుచెయ్యాలి.

Sri G. Rajaram:—Sir, we will try to be present in the House we will discuss among ourselves about this matter Sir,... We also take care in future... and see that all the Ministers will take care of these things.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ):— అధ్యక్షా, ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది. సభా హక్కులకు భంగంకలిగించడం, నష్టం కలిగించడం అవుతుంది. ఈ విషయమై తమరు ఆదేశాలు యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:— నేను తప్పకుండా ఆదేశాలు యిస్తాను. మినిస్టర్సు లేకపోతే, అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుందని కూడా చెబుతాను. రాజారాం గారూ, యిది చాలా, సీరియస్‌గా తీసుకోవలసిన విషయం. కొశ్చన్ అవర్‌లో మినిస్టర్సు హాజరు కావాలి. నిన్న కూడా బిల్సు విషయంలో యిటువంటి పరిస్థితే ఏర్పడడంవలన చాయిచా వేయవలసి వచ్చింది. ఇదిసభా గౌరవానికి భంగకరం అవుతుంది.

(శ్రీ జి. రాజారాం:— తమ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ముందు ముందు యీ విధంగా జరగకుండా చూస్తాం.

(Note: Qs. No. 83 is taken up before S.N.Qs.)

Special pay to the Empolyees of Legislature Department

§4—

*221 Q.—Sri B.Niranjana Rao:—Will the Minister for Finance and Power be pleased to state;

(a) whether the Government will give any Spceial pay or allowance to the staff of the Legislature Department, who work even in odd hours (day and night also)and see that the work of the meeting of the Legislature and its comminttee run smoothly taking the entire burden in a team spirit and missionary Zeal.

(b)if so theparticulurs of the allowances proposed to be given to different categories; and

(c) if not, the reasons therefor?

(శ్రీ) జి. రాజారామ్:—(ఎ) అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదు.

(బి) మరియు (సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(శ్రీ) బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ప్రతి శాసనసభ సమావేశం జరిగే టప్పుడు—ఇతర ఉద్యోగులుగాక—వీరు ముందుగా రావడం, చాలా లేట్‌గా వెళ్లడం జరుగుతూ వుంటుంది. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరం వుందా లేదా?

(శ్రీ) జి. రాజారాం :—నేను మనవిజేశాను, దీని విషయంలో ఒక రూలు వుంది. ఆ రూలు ప్రకారంగానే ఏ ప్రతిపాదన అయినా పరిశీలన చేయబడుతుంది. గతంలో యిలాంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలోకి రాలేదు. అందువలన ప్రభుత్వం ఆలోచించలేదు.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) —ఫైనాన్స్ డిపార్టుమెంటులో, పే అండ్ ఎక్కౌంట్స్ శాఖలో యిలాంటి బోనసు, ఎలవెన్స్ యిచ్చే పద్ధాటు వున్నదా? దానిని ఇక్కడ కూడా వర్తింపజేస్తారా?

(శ్రీ) జి. రాజారాం :— ఒక రూలు వుంది. ఇక్కడ వారికి వర్తిస్తుందా అంటే—

"If the duties are of a kind outside the normal duties of the services, if the addition to the normal work of the service, the performance of these duties involve really so much material, as to justify the grant of separate remuneration in order to secure the contended discharge of their duties by the staff"...

ప్రస్తుతానికి కన్వేయెన్స్ ఎలవెన్స్ యివ్వడం జరుగుతున్నది. గౌరవసభ్యులకు వున్న సానుభూతి వారికు కూడా వుంది. అయినా ఒక మాట మనవిజేస్తాను. ఇది అంతా పే రివిజన్ కమిషన్‌కు రిఫర్ చేశాము కాబట్టి వారి సిఫార్సును ఎవెయిట్ చేస్తున్నాం.

(శ్రీ) పి. సుందరయ్య (గన్నవరం) :—ఇది పే కమిషన్‌కు రిఫర్ చేసి వారి రికమెండేషన్స్ కోరకు సంవత్సరం, రెండు సంవత్సరాలు ఆగవలసినంత పెద్ద విషయమేమీ కాదు. ఇక్కడ పనిచేసేస్టాఫ్‌కు, ఏ రోజు శాసనసభ సమావేశం జరిగితే ఆ రోజు డెయిలి వేజెస్ తప్ప వారికి యింకేమీ లేదు. రెండవది—వారికి యిదివరకు ట్రావెలింగ్ ఎలవెన్స్ యిస్తుంటే యిప్పుడు, ధరలు పెరిగినవి, అది అయినా యివ్వమంటే—5 కిలోమీటర్లు తరువాత వున్నవారికి యిస్తామని డిస్టింగ్విష్ చేసే ఫైలు మీ ముందు వున్నదని చెలుస్తున్నది. ఉదయం 8 గం. నుంచి రాత్రి 8 గంటల వరకు దాదాపు 14 గంటలు వారు పనిచేస్తున్నారు.

ఓవరాల్‌గా ఎంత కాకపోయినా, ప్రత్యేకంగా దీనికి సంబంధించి వారికి యివ్వవలసి వుంటుంది. వీటన్నింటినీ పే రివిజన్ కమిషన్‌కు, ఫైనాన్స్ కమిషన్‌కు రిఫరు చేశామనడం కాదు, మనకు వున్న ఫండ్సు నుంచి యివ్వడం మంచిది. ఈ రకంగా పని చేసే వారిగురించి మీరు వారిని పిలిచి ఒక కమిటిగా కూర్చుని దీనిని నిర్ణయించాలి. అందుకు హోమీ మంత్రిగారు యివ్వాలి. అవసరమైతే రూల్సు మార్చండి. రూల్సు చదివి యిది చెయ్యడం కుదరదని చెప్పడం సరి కాదు. అవసరమైతే రూల్సు మార్చండి. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయండి.

(శ్రీ) జి. రాజారాం :—ఏ నిర్ణయం తీసుకున్నా దాని పరిణామాలు యితర ఉద్యోగులపై ఏవిధంగా పడతాయో కూడా అలోచించవలసి వుంటుంది. అందుకని యిలాంటి సమస్యలన్నీ పే రివిజన్ కమిషన్‌కు రిఫర్ చేయడం జరిగింది. వారి సిఫార్సులు కూడా త్వరలోనే వస్తాయి. ఇలాంటి డ్యూటిస్ యీ పరిధిలోకి రావు, అందుకని పే రివిజన్ కమిషన్‌కు అప్పగించాము. వారి సిఫార్సులు కూడా మూడు నాలుగు మాసాలలో వస్తున్నవి. రాంగానే నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ) జి. లచ్చన్న (సోంపేట) :—సానుభూతి వున్నదని మంత్రిగారు చెలవిచ్చారు, చాలా సంతోషం, సానుభూతి ఆచరణ రూపంలో వ్యక్తం అయిన ప్పుడు మాత్రమే ఆ సానుభూతికి అర్థముంటుంది. తమరు నేను వెయ్యబోయే ప్రశ్న ఇరెలెవెంటు అని అంటే చెప్పలేనుగాని, అడిషనల్‌గా వర్క్ చేసే వారికి సంబంధించి యివ్వవలసిన అలవెన్స్‌స్ గురించి అలోచిస్తామన్నారు ఒక పక్కన, అలాగే చెంపొరరిగా వుంటున్న వారున్నారు దాదాపు 40 మంది వరకూ. వారిని తీసివేస్తామనేపరిస్థితి మరొక ప్రక్కన వున్నప్పుడు యీ ఎలవెన్స్‌స్ విషయంలో సానుభూతితో చూస్తాము అనేది నిజంగా కార్యరూపం దాలుస్తుందా? మంత్రిగారు దీనిపై చెలవిస్తారా?

(శ్రీ) జి. రాజారాం:—నేను మనవిచేశాను, గౌ. భ్యులకుప్రున్న సానుభూతి ప్రభుత్వానికి కూడా వుంది. గతంలో ఇలాంటి ప్రతివాదన లెజిస్లేచర్ నుంచి, ఎక్కడ నుంచీ రాలేదు. రాకపోయినప్పటికి, ప్రభుత్వం తనంతట తాను పే రివిజన్ కమిషన్‌కు యిలాంటి డ్యూటీస్ చేసే వారి విషయంలో అదనంగా యివ్వడానికిగాను ఏమి సిఫార్సు చేస్తారని రిఫర్ చేశాము. ఇది కమిషన్ ముందు వున్నప్పుడు వేరేవిధంగా ఎట్లా నిర్ణయిస్తాం.

(శ్రీ) జి. లచ్చన్న .—చెంపొరరిగా వున్న వారిని రెగ్యులరైజ్ చేసే ఆలోచన కూడా ఆ కమిషన్ ముందుకు వస్తుందా, రాదా?

(శ్రీ) జి. రాజారాం—అది వేరే సమస్య.

(శ్రీ) ఎం. ఓంకార్ — అధ్యక్ష, వీరు ఆడ్ అవర్స్‌లో పని చేస్తున్నటు వంటి వారు. స్పెషల్ ఎలవెన్స్‌గానియివ్వడానికి ఆలోచించాలి. గౌ. అర్థికశాఖా మంత్రిగారు గత మంత్రివర్గంలో వున్నారు. వారు వరుసగా మంత్రిగా వుంటూ వస్తున్నారు. గత మంత్రివర్గంలో కూడా బిజినెస్ ఎడ్వయిజరీ కమిటిలో యీ విషయం వచ్చింది. ఇది యివాళ హౌస్ వరకూ రావడం నిజంగా దురదృష్టకరం అక్కడనే చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవలసిన విషయం. ఇవాళ హౌస్ వరకూ

వచ్చింది. అందువలన, గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని దీనిని అమలుజరుపుతామని మంత్రిగారు హామీ ఇస్తారా?

(శ్రీ జి. రాజారాం:—ఒకసారి పే రివిజన్ కమిషన్‌కు యీ సమస్య రిఫర్ చేసిన తరువాత, మనం ఏ నిర్ణయం చెయ్యలేము మూడు నాలుగు మాసాలలోనే వారి సిఫారసులు రానున్నాయి. ఇందులో టీచర్సు, డాక్టర్సు, ఇంజినీర్సు యిలాంటి కార్యకర్తలు చేసేవారు, అధికంగా బరువు మోసే వారు—వీరందరి విషయం రిఫర్ చేశాము. వారి రిపోర్టు మూడు మాసాలలో రానున్నది. వచ్చిన వెంటనే తగు చర్య తీసుకుంటాము.

(శ్రీ పి. సుందరయ్య:—మన లెజిస్లేచర్ ఇండిపెండెంట్ బాడీ. గవర్నమెంటు కిందవ, గవర్నమెంటు రూల్సు దీనికి వర్తింప చేయవలసిన అవసరం లేదు. లెజిస్లేచర్, లెజిస్లేచర్ స్టాఫ్, ఫంక్షనింగ్‌కు సంబంధించి సంపూర్ణ అధికారంస్పీకర్ గారికివుండడంపార్లమెంటరీ సాంప్రదాయం.నాకుతెలిసినంతవరకు సలహా సంప్రదింపులతో యిని జరుగుతూవుండేవి. దీనిని పే కమిషన్‌కు ఫైనాన్స్ కమిషన్‌కు రిఫర్ చేయనక్కర్లేదు. ఇది మా దృష్టికి వచ్చింది—ఎందుకంటే బ్రిహ్మాండమైన ప్రభుత్వ రథాన్ని కదపడం కష్టం కాబట్టి, మీ చిన్న రథాన్ని కదిపితే తేలిక అవుతుందని. ఇప్పటికయినా గవర్నమెంటుకు అభ్యంతరం లేకపోతే, యీ సమస్యను మీదు తీసుకుంటే బాగుంటుంది. దీనికి గవర్నమెంటు ఒప్పుకుంటుందో, లేదో చెప్పాలి.

(శ్రీ జి. రాజారాం :—ఈ సభకు సంబంధించిన సిబ్బంది విషయంలో తమకు సర్వాధికారాలున్నాయి. తమరు ఎట్లా నిర్వహిస్తారో అందులో మా జోక్యం లేదు. అయితే ఫైనాన్స్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు. దాని పరిణామాలు యితర శాఖలపై ఏ విధంగా వుంటుందో అలోచించాలి కాబట్టి ఆయాశాఖలలో ఆడ్ అవర్స్‌లో పని చేసే వారి అందరి సమస్యలను రిఫర్ చేసాము. వీరి స్ట్రెనుయ్యస్ వర్క్, ఆడ్‌అవర్స్ యివన్నీ క్షుణంగా పరిశీలించి రిపోర్టు యివ్వమని.

మిస్టర్ స్పీకర్ :—స్పెషల్ ఎలవెన్స్‌యిదివరకుయిస్తున్నట్టు ఓంకార్ గారు చెబుతున్నారు.

(శ్రీ ఎం. ఓంకార్ :—గత ప్రభుత్వం యిచ్చిందియిప్పుడుకూడా యిస్తారా?

(శ్రీ జి. రాజారాం:—ఏదయితే ఇదివరకు యిస్తున్నామో దానిని అపలేదు. Whatever the emoluments they are entitled to now, they will be allowed to continue the same.

Setting Up of Meat Corporation

85—

*700 Q :—Sri E. Ayyapu Reddy :—Will the Minister for Animal Husbandry be pleased to state :

(a) whether the Government have set up the Meat Corporation ;

(b) if so, the authorised capital, the capital subcribed ;

(c) the programmes undertaken so for ; and

(d) the amount sanctioned to the Corporation from the six-point formula funds?

(శ్రీ బి. రామ్‌దేవ్ :- ఎ. 1-11-77 తేది నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాంస సంబంధమైన కోళ్ల పెంపకం అభివృద్ధి సంస్థను స్థాపించింది.

(బి) అధికృత వాటా కోటి పాయలు. చెల్లించిన వాటా ధనం రు. 32.5 లక్షలు కలుపుకొని,

(సి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

(డి) ఎమి లేదు.

Statement placed on the Table vide clause (c)

The following are the salient features of the work done during the last five months since its inception.

1. The existing staffing pattern and facilities have been reorganised to provide adequate health cover for all the established commercial poultry farms and units in the State.

2. The Unit officers in-charge of commercial activities have been entrusted with financial powers necessary for the escalation of activities. The working of these units during the last five months showed two fold increase in the turn over in retail trade in eggs and poultry meat within the State.

3. The Corporation has established a Poultry Export Promotion Centre and entered the wholesale egg market. An agreement was entered into with wholesale egg Dealers Association of Bombay which commands a sizable portion of the Bombay market. Under the agreement, the Corporation is now supplying about 5 lorry loads i.e., about 7 lakh eggs per week from Hyderabad to Bombay.

4. The Corporation has become principal service centre for health cover, feed supply and marketing for poultry units set up under Centrally Sponsored Livestock Production Programme for Poultry in 5 districts viz., Nizamabad, Karimnagar, Warangal, East Godavari and Kurnool. The Poultry Marketing Units in these districts are being strengthened with additional vehicles and godown space.

5. The Corporation is also acting as the service centre for marketing feed supply and health cover for poultry units set up under Drought Prone Area Programme Scheme in Mahaboobnagar, Cuddapah, Prakasam and Chittoor districts.

6. The Corporation has so far assisted in procurement of about 24,000 grown up pullets of 3-5 months age from Corporation's poultry demonstration and Research farms or from the private poultry farms for Poultry Development in cyclone affected area.

7. A feed analytical Laboratory is being set up to have quality control for the Poultry feed supplied by private agencies.

8. Proposals are under way to establish a full fledged diagnostic Laboratory.

(శ్రీ జి. అచ్చన్న:— 1-11-77 నుంచి స్థాపించాము అన్నారు. దానికి 9-00 a.m.
కోటి రూపాయలు కాపిటల్‌గా నిర్ణయించాము అన్నారు. ఏదైనా యాక్షన్‌లోకి వచ్చినదా లేదా?

(శ్రీ బి. రామ్‌దేవ్ :— పని చేసినది. వివరాలు సభాసమక్షములో పెట్టాము.

Leasing of the Canteen at Tirumalai to a Private Party

86—

*325 Q.—Sri Ch. Kasaiah (Kothagudem) :— Will the Minister for Planning and Endowments be pleased to state :

(a) whether the Canteen at Thirumalai has been leased out to a Private Party;

(b) if so, whether tenders were called for;

(c) the details of quotations received; and

(d) the name of the Party who secured the lease?

(శ్రీ వి. వెంకటనారాయణ:—(ఎ) తిరుమలలోని క్యాంటిన్లు కాలుకు ఇవ్వలేదు. కాని వాటినినడపడానికి ప్రియివేటు వ్యక్తులకు లైసెన్సులు మంజూరు చేయబడినాయి.

(బి) ప్రైవేటు సంప్రదింపుల ద్వారా లైసెన్సులు మంజూరు చేసినందు వల్ల టెండర్లు పిలవబడలేదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఏ వ్యక్తులకు కాలు మంజూరు చేయలేదు. కాని ఈ క్రిందివారికి లైసెన్సులు మంజూరు చేయబడ్డాయి.

1. ఇండియా కాఫీ బోర్డు,
2. అన్నపూర్ణ కేటరర్సు,
3. ఉడ్‌లాండ్స్, మద్రాసు.
4. టీ బోర్డు.

(శ్రీ సిహెచ్. కాశయ్య :— పెద్దగా ఆదాయం వచ్చేటటువంటి దేవస్థానానికి ఓపెన్ టెండర్స్ అనే విధానాన్ని రద్దు చేసి కేవలం కొటేషన్స్ అంటే నలుగురు ఎవరికి వారే తెచ్చుకొనే కొటేషన్స్ పద్ధతి తీసుకు వచ్చి దీనికి నిర్ణయించడానికి గల కారణం ఏమిటి? అన్నపూర్ణ కాటరర్స్ అని చెప్పారు. వేరే వాళ్లు దేవస్థానానికి లాభం వచ్చే రేట్ కోట్ చేసినప్పటికి ప్రత్యేకంగా వీరికే కావాలని యిచ్చారు కదా?

(శ్రీ వి. వెంకట నారాయణ:—టెండర్స్ పిలవకుండా, వేలాది, లక్షలాది సంఖ్యలో వచ్చే ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన పదార్థాలు అందించాలనే ఉద్దేశ్యంతో పి. డబ్ల్యు.డి. వారు నిర్ణయించిన రేట్స్ ప్రకారం స్థలాలు కేటాయించడం జరిగింది. ఆ ప్రకారమే టీ బోర్డ్, కాఫీబోర్డ్, యిత సంస్థలకు కూడ యివ్వబడింది. ఆదాయం ఏమి తగ్గలేదని వారి సమాధానంలో వ్రాస్తున్నారు. కాంటీన్-1. 2,500. కాంటిన్-2. 5,500 కాంటిన్-3. 2,600,

కాంటీన్-4. 1,356, చిన్న టీ స్టాల్-242. ప్రతి సంవత్సరం 10 పర్సంట్ ఈ ఎమౌంట్ మీద పెరుగుదల అవుతున్నది. వారు ఖాళీ చేయడం, క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేయడం కష్టంగా ఉంటే ఈ లైసెన్స్ ఎప్పుడు పడితే అప్పుడు మనం రద్దు చేయవచ్చుననే ఉద్దేశ్యంతో కౌండర్స్ పిలవకుండా తిరుపతి తిరుమల దేవస్థానం వారిచే ఈ నిర్ణయం తీసుకోబడింది.

(శ్రీ సిహెచ్. కాళయ్య:—అన్నపూర్ణ కాటరర్స్‌కు మూడుసంవత్సరాలకు లైసెన్స్‌యిచ్చి, మూడు సంవత్సరాల గడువు పూర్తి కాకముందే మధ్యలో సంవత్సరంన్నరకే నోటీసు యిచ్చి రద్దుచేసి తిరిగి అదే పార్టీకి మళ్లీ మూడుసంవత్సరాలకు మొత్తం నాలుగున్నర సంవత్సరాలు కలిసి వచ్చేటట్లుగా ఉపాయం చేసి గతంలో రాష్ట్రప్రభుత్వం వారికి లైసెన్స్ యివ్వడం జరిగిందా? దానిమీద తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. కావాలంటే నేను ఏర్పాటు చేస్తాను. దానికి ప్రభుత్వం సిద్ధం అవుతుందా? ఈ జరిగిన కుంభకోణం మీద విచారణ జరిపించడానికి మంత్రిగారు ఉత్తరువు జారీ చేస్తారా?

*(శ్రీ వి. వెంకట నారాయణ :— 31-3-79 వరకు మొగట యిచ్చిన లైసెన్స్ వున్నది. అది రద్దు చేసి మరల యివ్వడం అనే ప్రశ్న రానే రాదు. వారు ఆ కాంటీన్‌కు రు. 5,500లు డబ్బుకడుతున్నారు. దేవస్థానం వారియిష్టం అయితే ఒక సంవత్సరం తరువాత దానికి 10 పర్సంట్ కలిపి 1979 ఏప్రిల్ నుంచి యివ్వబడుతుంది. ఇష్టం లేకపోతే యివ్వడానికి లేదు. ఇందులో యిచ్చిన వారికి, పుచ్చుకొన్న వారికి ఏ ఉద్దేశ్యాలు ఉన్నా ప్రస్తుత ప్రభుత్వానికి ఏ ఉద్దేశ్యం లేదు. యాత్రికుల యొక్క సౌకర్యం మన ఉద్దేశం, యింకొకటి కాదు.

(శ్రీ సిహెచ్. కాళయ్య :— రు. 5,000 లకు రు. 10,000 ఇస్తాము అంటున్నారు. వారికి ఈ ప్రభుత్వం యిస్తుందా?

*(శ్రీ వి. వెంకట నారాయణ:— ఇతర దేవాలయాల అనుభవంలో నాకు ఉన్న కొద్ది అనుభవంలో ఆన్నవరంలో కౌండర్స్ మీద యిస్తే పదార్థాలు ఏమి బాగుండ లేదు అని వచ్చింది. ఆ యిబ్బందులవల్ల ఈ పద్ధతి మేము ప్రయత్నం చేశామని దేవస్థానం చెప్పడం జరిగింది.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) :— ప్రభుత్వం దేనికైనా లీజ్‌కు యిస్తునప్పుడు, లేక లైసెన్స్ యిస్తునప్పుడు కౌండర్స్ పిలవడంఅనవాయితీగా వస్తున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో కౌండర్స్ పిలవకపోవడమే గాక దానిలో పెద్ద కుంభకోణం జరుగుతున్నది, దాని మీద విచారణ జరిపిస్తారా అని కాళయ్య గారు అడిగారు, దానికి సమాధానం చెప్పలేదు. విచారణ జరిస్తారా? దేవాదాయ ధార్మికాదాయ శాఖ అంటే వచ్చేటటువంటి ఆదాయం రాబట్టడం అని శాఖలో పేరులోనే వున్నది. ఎక్కువ ఎమౌంట్‌కు యివ్వడం గాని లేక దేవస్థానం వారు ఎందుకు ఆ కాంటీన్‌ను నిర్వహించకూడదు? నేను కూడ వెళ్లి చూశాను. మొత్తం మీద కుంభకోణం జరిగింది. పాత ప్రభుత్వంలో ఉన్న కొంత మంది వ్యక్తులు ఈ యాజామాన్యంతో కుంభకోణం అయినందువల్ల వారికే కాంట్రాక్ట్ యిచ్చారు, ఎక్కువ యిస్తామన్న పార్టీని

నెగ్లెక్ట్ చేశారని ఆరోపణ వున్నది. మంత్రి గారు దానికి ఏమి సమాధానము చెపు తారు? 10 వేల రుపాయలు ఎక్స్‌గ్రేషియా యిస్తాము అ టున్నారు. దాని మీద అయినా రద్దు చేయవచ్చుగదా? దానిమీద మంత్రి గారు ఏమి సమాధానం చెపుతారు?

*శ్రీ వి. వెంకటనారాయణ :— 31 మార్చి 1979 తో ఈ గడువు పూర్తి అయినప్పుడు యిది తప్పకుండా గమనించబడి ఈ ఆందోళన, ఈ కుంభకోణం విషయాలు సవిస్తరంగా ఆలోచించి ఆపసరమైనమార్పు చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది.

Conversion of Post-Graduate Centre at Anantapur into Srikrishnadevaraya University

87—

* 448Q.—Sri Nallapureddi Srinivasulu Reddi:—Will the Minister for Education be pleased to state:

(a) whether there is any proposal to convert the postgraduate centre at Anantapur in o Srikrishnadevaraya University; and

(b) if so, when will the proposal be materalise ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి):— (ఎ) అవునండి. పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రాన్ని విశ్వవిద్యాలయంగా మార్చే ప్రతిపాదనలు ఉన్నాయి.

(బి) విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషను ఆమోదం పొందిన మీదట రాష్ట్రప్రభుత్వం తదుపరి చర్య తీసుకుంటుంది.

శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి):—ఈ విశ్వవిద్యాలయానికి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయమని పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్దేశ్యం వున్నదా? దీనిని రెసిడెన్సియల్ విశ్వవిద్యాలయంగా పెడతారా? ఎఫిలియేటెడ్ కాలేజి ఉండేటట్టుగా యూనివర్శిటిగా పెడతారా? రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నది?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— గత ప్రభుత్వం దీనికి కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అని పెట్టాలనే ఉద్దేశ్యం వెలిబుచ్చడం జరిగింది. ఆ పేరు అట్లాగే పెట్టాలనే ఉద్దేశ్యం ప్రస్తుత ప్రభుత్వానికి వున్నది. దీనిని రెసిడెన్సియల్ యూనివర్శిటిగానే ఉంచాలనే ఉద్దేశ్యం వున్నది.

శ్రీ నల్ల రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు ఎప్పుడు వ్రాశారు? వారిదగ్గర నుంచి ఇంప్లికేషన్ రిప్లయి వచ్చినదా? ఎడ్యుకేషన్ మినిష్టరుగారు డిల్లీ కి వెళ్లి యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్‌ను ఒప్పించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:— ఈ విషయమై పూర్వ విద్యా శాఖామంత్రి గారు కేంద్ర విద్యా శాఖా మంత్రి గారికి 26 9-1977 న ఉత్తరం వ్రాసారు. తరువాత డిసెంబరు 1977లో సమాధానంఇచ్చారు. 1977 నవంబరు 7,8 తేదిలలో జరిగిన సమావేశంలో చర్చ జరిగింది. వారు 11-1-1974 తేదీన యిచ్చిన మార్గదర్శక 9-10 a.m.

సూత్రాలను అనుసరించి రిప్లయి పంపాలని అన్నారు. 21-1-1978 న ఇక్కడ నుంచి కేంద్ర ప్రభుత్వానికి సమాధానం పోయింది. తరువాత యు. జి. సి. వారు రిప్లయి పంపాలి. నేను ఫ్రిబ్రవరి 24 న ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర సంస్థి గారితోను యు. జి. సి. వారితోను చర్చించాను. ఈ విషయం సత్వరం తేలక్ చెయ్యాలని చెప్పడం జరిగింది. చందర్ గారిని అనంతపురం వచ్చి చూడాలని త్వరగా పూర్తి చేయాలనికోరడం జరిగింది. దురదృష్ట వశాత్తు వారికి సైం లేక జూలైలో రాలేనని లెటర్ వ్రాసారు. సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా విశ్వ విద్యాలయాన్ని రప్పించాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు (విశాఖపట్టణం-1):— ఉత్తరాదిని చూస్తే ప్రతి కాలేజిలోను పి. జి. కోర్సులున్నాయి. అక్కడ యువకులకు ఎన్నో అవకాశాలు న్నాయి. యుజిసి వారు దక్షిణాది విషయంలో ఎందుకు ఆంక్ష పెడుతున్నారు. అనంతపురం పి.జి సెంటరు విశ్వ విద్యాలయం కాకుండా ఉండిపోయింది దక్షిణాదికి సంబంధించి వేరే యు.జి.సి. పెట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుందా?

శ్రీ బి. వెంకటాస్వామిరెడ్డి:—గౌరవ సభ్యుని సూచన చాలా సమంజసమైనది. నా ఉద్దేశం కూడా అదే. ఉత్తరాదిని ఉండే విశ్వ విద్యాలయాలకు ఎక్కువ ప్రాధాన్యత వస్తున్నదనే అనుమానంతో దక్షిణాదికి వేరే యుజిసి కావాలనే ఉద్దేశాన్ని నేను వెలిబుచ్చడం జరిగింది. అందుకే ప్రయత్నం చేస్తున్నాను. తగిన యత్నం చేస్తామని అందుకు గౌరవ సభ్యుల సహకారం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపురం) :— కేంద్రప్రభుత్వం అదనపు విశ్వవిద్యాలయాలు ప్రారంభించకుండా బాన్ ఏర్పరచిందని వింటున్నాము. అటువంటి బాన్ ఈ రెసిడెన్షియల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి అడ్డం వస్తుందా? వస్తే, ప్రభుత్వ వైఖరి ఏమిటి?

శ్రీ బి. వెంకటాస్వామి రెడ్డి:— కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూనివర్సిటీ లను స్థాపించకూడదని మారటోరియం పెట్టలేదు. యుజిసి నిర్వహించిన వైస్ ఛాన్సెలర్ల సమావేశంలో మారటోరియం పెడుతున్నామన్న మాట వాస్తవం. దీనికి కేంద్ర ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని తెలుసుకున్నాను. వైస్ ఛాన్సెలర్ల సమావేశంలో ఆ రకమైన సూచన యుజిసి చేసి ఉండవచ్చు. కాని కేంద్ర ప్రభుత్వానికి యథాతథంగా సంబంధం ఉండదని నేను భావిస్తున్నాను. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు తెలుసుకుని శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ ఆవశ్యకత గురించి చెబుతాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి:—రెసిడెన్షియల్ యూనివర్సిటీగానే అంత కాలం ఉంటుందా? శాశ్వతంగా అట్లాగే ఉంటుందా?

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :— రెసిడెన్షియల్ యూనివర్సిటీగా ఉంచడం కోసమే స్థాపిస్తాం..

Recognistion to Kakathiya and Nagarjuna Universities by U.G.C.

8—

*561Q.—Sri Nallapvreddi Sreenivasul Reddy:—Will the Minister for Education be pleased to state:

(a) whether the University Grants Commission has accorded recognition to Kakatiya and Naga-juna Universities in Andhra Pradesh; and

(b) if not, the reasons therefor?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— (ఎ) లేదండీ.

(బి) ఈ విషయం విశ్వ విద్యాలయ విరాళాల సంఘు పరిశీలనలో ఉన్నది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం యు.జి.సి అనుమతి లేకుండానే ఈ విశ్వ విద్యాలయములను స్థాపించిందా? స్థాపించిన తరువాత రాటిఫికేషనుకు యు.జి.సి కి వ్రాసారా? యు.జి.సి గుర్తించనందున ఇందులో ఇచ్చిన డిగ్రీలకు గుర్తింపు లేని పరిస్థితి వస్తున్నదా? వారినుంచి విరాళం అసలే లేకుండా పోతున్నదా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—అప్పటి ప్రభుత్వం కాకతీయ, నాగార్జునసాగర్ విశ్వ విద్యాయాలను ప్రారంభించనప్పుడు యు.జి.సి అనుమతితోనే చేశారు. గ్రాంట్లకు సంబంధించి 12-ఎ క్రింది యు.జి.సివారు రికగ్నైజ్ చేయవలసి ఉంది. వారి గుర్తింపును పొందవలసి ఉంది. వారి నిపుణుల సంఘం వచ్చి చూడడం జరిగింది. ఇంతవరకు వారి రిపోర్టు కంక్లూజన్స్ తెలియలేదు. ఇటీవల డిల్లీ వెళ్లినప్పుడు వాటిని ఎందుకు గుర్తించలేదని అడగడం జరిగింది. మేము ఏమైన చేయవలసి ఉంటే పిన్‌పాయంట్ చేసి చెప్పాలని ఆ విధంగా లెటర్ వ్రాయాలని అభ్యర్థించడం జరిగింది. మేము ఏప్రిలు 24 న అడిగితే ఇంతవరకు సమాధానం రాలేదు. ఆ విషయమై వారికి రిమైండర్లు పంపుతున్నాము. త్వరలోనే ఈ విషయం గుర్తింపు చేయవలసిందని మేము వత్తిడి చేయడం జరుగుతుంది. నాగార్జున, కాకతీయ విశ్వ విద్యాలయాలకు సంబంధించి యు.జి.సి వారినుంచి త్వరలోనే సమాధానం రావాలి. గుర్తింపుకు ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఈజ్ సీజ్డ్ ఆఫ్ ఇట్.

9.20. a.m.

శ్రీ పి. వెంకటాస్వామి (నూజివీడు) :— యుజిసి వారు కేంద్ర ప్రభుత్వం వారు పర్మిషన్ ఇచ్చారు. రాష్ట్రంలోని జనాభా బేసిస్ మీద విద్యార్థుల బేసిస్ మీద చూసుకుంటే మనకు ఇంకా అనేక విశ్వ విద్యాలయాలు రావలసిన అవసరం ఉంది. గతంలో ఇష్టం వచ్చినట్లు, తాలుకా హెడ్ క్వార్టర్సును పి.జి.సెంటర్లుగా పెట్టుకున్న పరిస్థితి ఉంది. యు.జి.సి ఫండ్స్ మన రాష్ట్రానికి వస్తున్నవి ఎంత? ఇతర రాష్ట్రాలకు వస్తున్నవి ఎంత? ఎందుకు మనం పెట్టుకునే యూనివర్శిటీలకు గుర్తింపు లేదు? జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీకి ఎందుకు గుర్తింపు లేదు? ఈ విషయమై ఒక పద్ధతిలో కార్యక్రమం చేపట్టకపోతే

క్రొత్తగా పెట్టుకున్న వాటిని అనుమతించే లక్షణం కేంద్ర ప్రభుత్వంలో కనపడడం లేదు. యు.జి.సి నుంచి జరిగే అన్యాయాన్ని మొత్తం స్టడీ చేసి పరిష్కారం చేస్తారా?

శ్రీ బి. వెంకటాస్వామిరెడ్డి :— ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరియా, యు.జి.సి వైఖరియా అనే విషయం నిర్దుష్టంగా తెలుసుకోవలసి ఉంది. గౌరవ సభ్యులు చేసిన సూచనలు చాలా సమంజసమైనవి. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో ఉన్న పి.జి. సెంటర్లు తక్కువ. మూడు యూనివర్శిటీలను రికగ్నైజ్ చేయవలసిన అవసరం ఉంది. శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడానికి అ మతి ఇవ్వవలసి ఉంది. వీటిపై సరైన వైఖరి తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వం పదేపదే చెబుతుంది. ప్రభుత్వంతో చర్చించి వారిపై వత్తిడితెచ్చి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— సారీ స్టేట్ ఆఫ్ ఎఫయిర్స్—ప్రభుత్వానికే తెలియకపోవడం శోచనీయమైన విషయం. ప్రభుత్వం ఏమి వాకబు చేసింది? వారేమి సమాధానం ఇచ్చారు? దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? రికగ్నైజ్ చేయకపోతే గ్రాంట్లు రావు కదా, ఇతర విశ్వ విద్యాలయాలు ప్రారంభించడానికి ప్రతిబంధకం అవుతుంది కదా. ఇంతవరకు ఏఫెక్టివ్ స్టెప్స్ ఏమి తీసుకున్నారు.

శ్రీ బి. వెంకటాస్వామి రెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు రెండు విశ్వ విద్యాలయాల విషయంలో ఏ రకమైన లోటు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు యు జి సి. సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకోడం జరిగింది. వారి గైడ్ లైన్స్ ప్రకారం చేస్తామని వినవి చేయడం జరిగింది. తరువాత వారు ఒక దర్యాప్తు సంఘాన్ని పంపారు. వారి రిపోర్టు ఏమైనది వారు చెప్పలేదు, అందువల్ల మనం ఉత్తరం వ్రాయడం జరిగింది. ఏవైలు 24న వ్యయంగా కలుసుకున్నాను. ఎందుకు నిర్ణయం తెలియచేయరు, మాకు పిస్ పాయంట్ చేసి మేము చేయవలసింది ఏమైన ఉంటే తెలియచేస్తే రెక్టిపై చేస్తాం, లోపాలు లేకపోతే రికగ్నైజ్ చేస్తున్నట్లు లెటర్ వ్రాయండి, మా విశ్వ విద్యాలయాలు అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందని అడిగితే వారం రోజులలో రిప్లయి పంపుతామని సతీష్ చంద్ర గారు చెప్పారు. ఇంతవరకు లెటర్ వ్రాయడం జరుగలేదు రిమైండు చేయడం జరిగింది. యు.జి.సి. వైస్ ఛెర్మన్ బి. ఆర్. రావు గారు వచ్చినప్పుడు స్వయంగా చెప్పాను. 13, 14, 15, తేదిల్లో ఢిల్లీలో ఉన్నప్పుడు వివరాలు తెలుసుకొని సత్వరంగా రికగ్నిషను రావడానికి ప్రయత్నం చేస్తాను. పదేపదే రిమైండర్లు వ్రాస్తున్నప్పటికి వ్యయంగా చేయుతున్నప్పటికి యు జి సి. వారిలో కదలిక తక్కువగా ఉంది. 13, 14, 15 తారీఖులలో విద్యా మంత్రుల సమావేశం ఢిల్లీలో ఉంది. అప్పుడు తెలుసుకుంటాను.

(శ్రీ) కె. సత్యనారాయణ (రేపల్లి) :—మన రాష్ట్రప్రభుత్వం ఈ యూనివర్సిటీకి ఇవ్వవలసిన మొత్తాన్ని చెల్లించామా?

(శ్రీ) బి. వెంకట్రామారెడ్డి :—వారు ఇంత మొత్తం కట్టాలని చెప్పలేదు. నాగార్జున యూనివర్సిటీకి 80 లక్షలు పంపించడం జరిగింది. 75.16 లక్షలు ఖర్చు పెట్టి దానికి కావలసిన భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది. మ్యాచింగ్ గ్రాంటు పంపించాలని చెప్పాము. వారు రికగ్నిషన్ ఇచ్చేటప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇవ్వాలో అంతా ఇవ్వటానికి సిద్ధంగా వుంది.

(శ్రీ) సి. హెచ్. జంగారెడ్డి:—డబ్బు సంగతి అలా వుంచండి. ఇక్కడి డిగ్రీలను ఎవరూ గుర్తించడం లేదు. నార్త్ ఇండియాలో ఇక్కడ పాస్ అయినవారికి ఎడ్మిషన్స్ దొరకడం లేదు. కనుక ముందు డిగ్రీల రికగ్నిషన్ గురించి ఆలోచిస్తారా? తరువాత, కాకినాడ పి.జి. సెంటర్‌కు ఇవ్వవలసిన గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు?

(శ్రీ) బి. వెంకట్రామారెడ్డి :—డిగ్రీలకు రికగ్నిషన్ లేదు అనే ప్రశ్న లేదు. ఇక రెండవ ప్రశ్నకు ప్రత్యేక ప్రశ్న వేయాలి.

(శ్రీ) భాట్టం (శ్రీ) రామమూర్తి :—విశ్వవిద్యాలయం ఏర్పాటు అయిన తరువాత డిగ్రీలకు రికగ్నిషన్ లేకపోవడం అన్న ప్రశ్న లేదు మనం లెజిస్లేషన్ పాస్ చేసినప్పుడు యూనివర్సిటి పెట్టటానికి కాంపెటెన్సీ వుంది. యు.జి.సి. యాక్టులో సెక్షన్ 12-ఎ. క్రింద నిధులు రావటం అనేదే ప్రశ్న. ఆలాంటి గ్రాంటు రాబట్టటానికి రికగ్నిషన్ కావాలి. దాని గురించి ప్రయత్నిస్తారా?

(శ్రీ) బి. వెంకట్రామారెడ్డి :—గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. యూనివర్సిటికి రికగ్నిషన్ లేదనే మాట లేదు. 12-ఎ. క్రింద నిధుల కోసం రికగ్నిషన్ కావాలనేది వాస్తవం.

Filling up of the Posts of Joint and Deputy Directors in the Directorate of Agriculture

89—

385Q.—Sri D.K. Satya Reddy: Will the Minister for Agriculture be pleased to state:

(a) the number of Posts of Joint Directors and Deputy Directors existing in the Directorate of Agriculture;

(b) whether they are also filled by I.A.S. personnel; and

(c) if so, their nature of duties and their power of administration?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ) వై. వెంకట్రావు):— (ఎ) వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరులు-1

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

(శ్రీ డి.కె. సత్యారెడ్డి (గద్వాల్) :—మెడికల్ డిపార్టుమెంటులో, వెటర్నరి డిపార్టుమెంటులో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ లేనప్పుడు ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఐ.ఎ.ఎస్ అధికారిని ఎందుకు వేస్తున్నారు? నేను ఒరిజినల్‌గా పంపించిన ప్రశ్నకు పిగింటు అయిన ప్రశ్నకు తేడా వున్నది. నా ప్రశ్న ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుకు మాతగ్రమే ఎందుకు ఐ.ఏ. ఎస్. అధికారిని వేయాలి అని.

9-03 a.m

(శ్రీ వై. వెంకటాగ్రివు :— అంధగ్రిప్రదేశ్ ఫారమ్ అయిన తరువాత మొదట్లో 1-11-56 నుండి 31-8-58 వరకూ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు ఆ పదనిని నిర్వహిస్తూవచ్చారు. తరువాత 58 నుండి 70 వరకూ డి. కేడర్ టెక్నికల్ డైరెక్టరును నియమించడం జరిగింది. 1-8-70 నుండి తిరిగి ఐ.ఏ.ఎస్. అధికారి డైరెక్టరు పదవిని నిర్వహిస్తూ వచ్చారు. కేరళ, హరియానా, ఆంధ్రప్రదేశ్‌లలో తప్ప మిగిలిన రాష్ట్రాలలో టెక్నికల్ డైరెక్టర్స్ వున్నారు. ఆ విషయంలో అనేక రిప్రజెంటేషన్స్ వచ్చాయి. అవి పరిశీలనలో వున్నాయి.

(శ్రీ డి. కె. సత్యారెడ్డి :—మిగిలిన డిపార్టుమెంటులలో లేనప్పుడు ఇక్కడ మాతగ్రమే ఎందుకు ఐ.ఏ.ఎస్ ఆఫీసరును వేశారు?

(శ్రీ వై. వెంకటాగ్రివు :— అది పరిశీలన చేసి ఏది సబబు అయితే ఆ ప్రకారం చేస్తాము.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—కలెక్టరుకు, డిప్యూటి కలెక్టర్లకు కొందరిని ఐ.ఎ.ఎస్. చేసినట్లుగా ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటులో పని చేసేవారిని కూడా ఐ.ఎ.ఎస్.గా కన్వర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తారా?

(శ్రీ వై. వెంకటాగ్రివు :— ఐ. ఏ.ఎస్.గా కన్వర్ట్ చేయటానికి కొన్ని నిబంధనలు వున్నాయి. దానికి లోబడి చేయాలి.

(శ్రీ సిహెచ్. పరశురామ నాయుడు :—వ్యవసాయం కూడా చాలా నిపుణతతో కూడుకున్న విషయమని వ్యవసాయదారులైన వ్యవసాయశాఖామంత్రి గార్కి తెలుసును ఈ డైరెక్టరుగా ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను వేయడంకంటే ఈ డిపార్టుమెంటులో నే ట్రెయినింగ్ అయి పై వరకూ వచ్చిన అధికారునే డైరెక్టరుగా వేయటానికి తొందరగా నిర్ణయం తీసుకుంటారా?

(శ్రీ వై. వెంకటాగ్రివు :—డైరెక్టరేట్‌లో జాయింట్ డైరెక్టర్లు డిప్యూటి. డైరెక్టర్లు వున్నారు. ఒకరు ప్లాన్లేషన్. ఒకరు హార్టికల్చర్ ఇన్‌చార్జ్‌గా వున్నారు. సూపర్ విజన్‌కు ఒక్కొక్కరికి 2.3 జిల్లాలు అప్పగించడం జరిగింది ఎడ్మినిస్ట్రేషన్ ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ చూస్తూన్నారు. ఇది పూర్వాపరాలు ఆలోచించి చేస్తాము.

(శ్రీ జి. లచ్చన్న :—కేడర్ నుండి తీసుకోవడం, నాన్ కేడర్ నుండి తీసుకోవడం రెండు పద్ధతులు వున్నాయి. ఎగ్రికలర్ డిపార్టుమెంటులో మొదటి నుండి నాన్ కేడర్ వారిని తీసుకుంటున్నారు. ఇప్పుడు వచ్చిన ప్రశ్న బట్టి కేడర్‌లో వున్నవారిని డైరెక్టరుగా వేయటానికి ఆలోచిస్తారా?

శ్రీ వై. వెంకటాద్రి :—అంధ్రప్రదేశ్ ఫారమ్ అయినప్పుడు ఐ.ఎ.ఎస్ వారు వున్నారు. తరువాత 12 సంవత్సరాలు నాన్ కేడర్ వ్యక్తి వున్నారు తరువాత ఐ.ఎ.ఎస్. వారు వున్నారు. సభ్యులు చెప్పింది పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను.

Loss Incurred by the Girijan Co-operative Corporation due to Spoiled Adda Leaves

90—

*534Q.— Sri Bhattam Sriramamurthy :—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that a loss to the extent of about Rs. 5 Lakhs was incurred by Girijan Co-operative Corporation during 1976-77 due to the fact that Adda Leaves were spoiled and rotten; and

(b) whether there is a storage officer to look after the storage of Minor Forest produce?

పార్లమెంటరి సెక్రెటరి (శ్రీ. డి.రవీంద్రనాయక్):—(ఎ) 1976-77 సంవత్సరానికి సంస్థయొక్క ఆడిట్ జరుగుతున్నది కాబట్టి అడ్డ ఆకులు చెడిపోయినందువల్ల లేదా కుళ్ళి పోయినందువల్ల సంస్థకు వచ్చిన నికరమైన నష్టాన్ని గూర్చిన వివరాలను అందజేయడం ప్రస్తుతానికి సాధ్యం కాదు.

(బి) చిన్న అటవీ ఉత్పత్తుల నిల్వలను చూడటానికి స్టోరేజి అధికారి 27-8-1975 నుండి నియమింపబడి, పని చేయుచున్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—గిరిజన కార్పోరేషన్‌లో గిరాకి లేకపోవడం కాదు. ఎప్పుడు ధర వస్తుందో ఎప్పుడు రాదో మేనేజింగ్ డైరెక్టరుకు తెలియదు. మేనేజర్లకు పవర్స్ ఇస్తే మార్కెటును స్టడీ చేసి ఎప్పుడు లాభం వస్తుందో, ఎప్పుడు నష్టం వస్తుందో చూసుకుని చేస్తారు. అలాంటి పవర్స్ వారికి ఇస్తారా ?

శ్రీ డి. రవీంద్రనాయక్ : పార్లమెంటరీ సెక్రటరి:—పరిశీలిస్తాము.

శ్రీ వి. నరశింహారావు :—76-77లో 12 లక్షలు విలువ గలసరుకు నిల్వ వుంది. అడ్డ ఆకు నిల్వ వుండదు కనుక ఎప్పుడు కలెక్ట చేసింది అప్పుడే అమ్మటానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ డి. రవీంద్రనాయక్ :—మార్కెటు వాల్యూ సరిగా లేకపోవడం వల్ల ఆ టైమ్‌లో అమ్మలేకపోవడం జరిగింది. అందువల్లనే 1976లో సరుకు నిల్వ వున్నది.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—అడ్డాకులు ఎంత ధరకు కొంటున్నారు ? ఎంత ధరకు అమ్ముతున్నారు ?

(సమాధానం లేదు)

(Qn. No. 40 *122 was taken up after S. No. 90F.)

Cost of Levy Sugar in Andhra Pradesh

41 —

*148 Q.--Sri Pydi Sriramamurthy:—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) whether it is a fact that the cost of levy Sugar in Andhra Pradesh is less than in Tamilanadu and Karnataka;

(b) whether it is also a fact that the cost of sugar cane paid to Ryots is proportionately low;

(c) whether it is also a fact that sugar factories especially co-operative sugar factories are sustaining loss in view of the above; and

(d) the steps taken by the Government in negotiating with the Central Government to avoid this discrimination ?

చెక్కరశాఖ మంత్రి (శ్రీ. కె. బి నరసప్ప) :—

(ఎ) అవునండీ.

(బి) ఆంధ్రప్రదేశ్ సహకార పంచదార ఫ్యాక్టరీలు చెల్లించే చెరుకు ధర, తమిళనాడులో కంటే ఎక్కువగా వున్నది. కర్ణాటకలో కంటే తక్కువగా వున్నది.

(సి) అవునండీ.

(డి) కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయం గురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— మొత్తం భారతదేశంలో కంటె మన రాష్ట్రంలో లెవి ధర తక్కువగా వుంది. లెవి రేటును ఎక్కువచేయక పోతే రైతుకు ప్రతిఫలంగానూ గిట్టుబాటు కాదు. కనుక రాష్ట్రప్రభుత్వం కేంద్ర మీద వత్తిడి తెచ్చి అయినా లెవి రేటు 250 రూపాయిలు చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. బి. నరసప్ప:— చక్కెర లెవి ధర విషయంలో చాలాసార్లు మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడం జరిగింది. అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో తక్కువ రేటు వున్న మాట వాస్తవమే. 142 వున్నది 142 రూపాయిలు అయినప్పుడు కాస్తం నయం అని అనుకున్నాము. మరాటా కమిటి రిపోర్టు పరిశీలించి అయినా చేయండి అని కేంద్రమంత్రిగారికి చెప్పాము. అప్పుడు 160 రూపాయలు చేశారు. ఏమైన కేంద్ర ప్రభుత్వం మన కోర్కెను పెడచెవిని పెడుతున్నదని అనుకుంటున్నాను.

9-40 a. m.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— లెవి ధరలో మనకు జరిగిన అన్యాయం వల్ల మన రాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రీ నష్ట పడే పరిస్థితికి వచ్చింది. మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలి. మరాటా కమిటి రిపోర్టును అంగీకరించమనండి. లేదా లెవి ధర పెంచమనండి. ఆ విషయంలో ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకుంటారా?

శ్రీ కె. బి. నరసప్ప :— చాలా ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకుంటున్నాము. కౌన్సిల్‌లో చెప్పాను జనతాపార్టీవారు నిరాహార దీక్ష. అమరణ దీక్ష వహించాలని కూడా చెప్పాను. మేము చెప్పేది కేంద్రం వినిపించుకోనడం లేదు.

శ్రీ ఖాట్టం శ్రీరామ్మూర్తి:—ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఇక్కడ కేన్ ధర తక్కువగా వుంది. లెవి ధర తక్కువగా వుంది. ఫ్యాక్టరీలకు బాగా నష్టం వస్తున్నది. ఈ వివరాలన్నీ తెలియచేసూ ఏసంబ్లికి అందచెస్తే ఇప్పుడు కాకపోయినా వచ్చే సమావేశంలో చర్చించ వచ్చు క్వశ్చన్ అవర్ సాధ్యపడదు. అన్ని యాస్పెక్ట్స్ మీద ప్రభుత్వం తీసుకున్న చర్యల మీద వివరమైనటువంటి నోటును సెపరేట్‌గా మళ్లీ వచ్చే అసెంబ్లీ సెషనులోగా సభ్యులకు అందజేస్తారా?

శ్రీ కె. బి. నర్సప్ప:— తప్పకుండా అందజేస్తాము.

శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా ముఖ్యంగా జనతా ప్రభుత్వం కేంద్రములో వచ్చిన తరువాత అన్ని ధరలు పడిపోయినవి. ముఖ్యంగా ఖండసారి రైతులు, చెరుకు రైతులు దివాళ తీసే పరిస్థితి వచ్చింది.

(యింటరప్షన్స్)

Sri S. Jaipal Reddy:—Point of order Sir.

Mr. Speaker:—There is no Question of point of order. Do not raise unnecessarily any extraneous issues.

Sri P. Venkata Rao:—It is a bare fact that the Central Government has not considered the safety and rights of the ryots.

Sri S. Jaipal Reddy:—Let him put a question. Sir.

మిస్టరు స్పీకరు :— క్వశ్చను వేయండి. కేంద్ర ప్రభుత్వం సంగతి ఎందుకు?

శ్రీ పి వెంకటరావు:— అదే అడుగుతున్నాను. ఇక్కడ వున్నటువంటి రైతులను కాపాడడానికి కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చి దేశములో రాష్ట్రాలలో వున్నటువంటి రకరకాలైన లెవీ ధరగాకుండా ఒకే రకమైన లెవీ ధరను ఫిక్స్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తీసుకువస్తుందా?

శ్రీ కె. బి. నర్సప్ప:—వెంకట్రావుగారు చెప్పింది వాస్తవమే. రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్యన బేధాలుండడానికి కారణం ఏమిటో అర్థం కాలేదు. మేము చేయవలసినకార్యక్రమం చేశాము. పర్సనల్‌గా వెళ్లి మంత్రిగారితో చర్చించాము చేస్తామంటున్నారు. మరొక కమిటీ రిపోర్టు వస్తే అనుకూలంగా వుండి 192 రూపాయలు వస్తుందనుకుంటే దానిని అమలు చేయలేదు. కారణం తెలియదు. కాని టన్ను ఒక్కంటికి 18 రూపాయలు పెంచించారు. తక్కువ వున్న వాటికి ఎక్కువ వున్న వాటికి అందరికి 18 రూపాయలే పెంచించారు. మనకు 142 రూపాయిలు వుంటే 18 రూపాయలు పెంచించారు, బీహారులో 219 రూపాయలు వున్నా 18 రూపాయలే పెంచించారు. దానివల్ల న్యాయం జరుగలేదని ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ పి. శ్రీరామమూర్తి:—లెవీ ధరల వల్ల గత సంవత్సరము వచ్చిన సైక్లోను, డ్రాట్ వల్ల అంధ్రదేశములో వున్న రైతాంగము కోఆరేటివ్ షుగరు ఫ్యాక్టరీలు దెబ్బ తిన్నాయి. పోతే చాలా కోఅపరేటివ్ సుగరు ఫ్యాక్టరీస్ పర్చేస్ టాక్స్ ఎగ్జంప్షన్ యివ్వాలని విజ్ఞప్తి చేసినవి. 20,25 లక్షల నష్టముతో నడుస్తున్నవి. అందుకని వారు కోరిన విధంగా పర్చేస్ టాక్స్ ఎగ్జంప్షన్ చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

(శ్రీ కె.బి. నరసప్ప:—గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే. తుఫాను వల్ల చాలా ఫ్యాక్టరీలు దెబ్బ తిన్నాయి. అది సెంట్రల్ సబ్జక్ట్ మినిమం స్టాట్యూటరీ ప్రైస్ చేయాలన్నా లెవీ ప్రైస్ చేయాలన్నా సెంటరుచేయవలసిందే వారి చుట్టు తిరుగుతున్నాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తుఫానువల్ల రైతులు లక్షల కొలది రూపాయలు నష్టం పొందారు. పర్చేస్ టాక్స్ రిఫండు చేస్తామని చెప్పిన మాట నిజమే. అ విషయము యింకా పరిశీలన జరుగుతున్నది.

ఒక గౌరవ సభ్యులు:—లెవీ రేటు ఫిక్స్ చేసేప్పుడు స్టేటు గవర్నమెంటు పార్ట్ ఏమీ లేదా? కల్టివేషను కాస్ట్ కన్సిడరేషనులోనికి తీసుకొని లెవ్వి రేటు ఫిక్స్ చేస్తున్నారా? రాయలసీమలో లిఫ్ట్ యిరిగేషను పథకాల వల్ల ఎక్కువ ఖర్చు అయ్యే విషయము మంత్రిగారికి తెలుసు. దానిని దృష్టిలో పెట్టుకొని లెవ్వి రేటు ఫిక్స్ చేశారా? స్టేటు గవర్నమెంటు బాధ్యత ఏమీ లేదా?

(శ్రీ కె. బి. నరసప్ప:—ఇందులో స్టేటు గవర్నమెంటు బాధ్యత లేదు.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్ష, చక్కెర లెవ్వి రేటు పాత ప్రభుత్వం నిర్ణయించిన రేటు ఈనాడు అమలులో ఉందా? కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత పెంపుదల చేసిందా? పాత ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో తేడా వుంచిందా? అ తేడా ఇప్పుడు వచ్చిందా?

(శ్రీ కె. బి. నరసప్ప:—యీ ప్రభుత్వం వచ్చిన తరువాత టన్నుకు 18 రూపాయలు. (మేం, మేం జనతా పార్టీ సభ్యుల నుండి) దాని వల్ల సంతోషపడుతున్నారా? రైతులకు న్యాయం చేసినట్లు కాదు.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—మీరు దుఖపడుతున్నారా?

(శ్రీ కె. బి. నరసప్ప:—పూర్తిగా వినకుండా సంతోషపడితే ఎట్లా? దేశాని కంతటిలోకి మేము అట్టడుగున వున్నాము రు. 142లే యిస్తున్నారు, కారణం మిటో తెలియదు, న్యాయం చేయండి అన్ని మూడు ఏడ్లుగా అడుగుతూవుంటే అందరికి 18 పాయలే పెంచించారు. బీహారులో 292 రుపాయలున్నా 1 రూపాలు పెంచించారు.మనకు 142 వున్నా 18 రూపాయలే పెంచించారు

(శ్రీ యం. వెంకయ్యనాయిడు:—అందరము కలసి ఫైట్ చేయాలి.

(శ్రీ వి. సుందరయ్య:—అధ్యక్ష, ఇదివరకున్న ప్రభుత్వమే యీ బేధాలకు ఒప్పుకుంది. ఇదివరకున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది ఢిల్లీలో కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయింది. ఇంత అన్యాయాన్ని ఎందుకు తొలగించలేదనేదేబాధ కాంగ్రెస్ ప్రభుత్వం గాని జనతా ప్రభుత్వం గాని, ఏ రాష్ట్రానికీఅయినా అది కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ వున్న రాష్ట్రము గాని కాంగ్రెస్ (ఐ) పార్టీ

వున్న రాష్ట్రము గాని జనతా ప్రభుత్వం వున్న రాష్ట్రము గాని అన్యాయం చేసి వుంటే ఆ అన్యాయాన్ని తొలిగించడానికి చర్య తీసుకుంటే ఏ ప్రభుత్వం అయినా హర్షిస్తుంది, రాష్ట్రానికి రైతులకు న్యాయం కలగజేసిందని సంతోషిస్తుంది. కనుక ఏది తప్పు చేసింది ఏది తప్పు చేయలేదనేది చర్చిస్తే ఉపయోగం లేదు.

Amount Sanctioned Under Six-Point Formula for The Development of Twin Cities

83—

*332 Q.— Sri B. Machander Rao:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) the total amount of grant sanctioned under the Six-Point Formula for development of the twin cities of Hyderabad and Secunderabad;

(b) the amount spent so far ; and

(c) the nature of works under taken with this central assistance ?

(d) The Deputy Superintendent of Vigilance cell. Nellore, proceeded to Angamalai in Kerala on 1-3-76 and traced the wagon containing paddy booked from the Railway Station on 22-2-76. the seizure was made on 22-2-76. There were 4 consignments of paddy seed sent earlier from Gudur Railway Station to Angamalai for Kaladi which were alredy delivered to the parties whose addresses were not available in Railway records and hence could not be traced, inspite of deputation of an officer to Kerala to enquire and obtain information.

The samples from the last consignment seized on 12-2-76 were sent to the seed Testing Laboratory Rajendernagar for testing. According to the Assistant Director of Agriculture Seed Testing) out of 467 bages (each of 50 Kgs.) of paddy seized by Vigilance Cell. 128 bags contained Molagolakulu Variety and it was not possible to specify the variety of paddy in other bags The Assistant Director of Agriculture (Seed Testing Laboratory) has further stated that the Molagoluklu variety is not a notified variety under seed Act, 1966. According to the expert, the entire paddy was fit for sowing purposes with a percentage of germinatton ranging between 82 bags and a purity of 99.7%.

The opinion of hand-writing experts was also obtained to prove the hand writing of the accused Sri N. Padmanabha Reddy, and his Clerk Sri Gopinath and it is established that some of the contested consignments were booked by Sri Gopinath.

(e) Sri N. Padmanabha Reddy and his Clerk Sri Gopinath.

(f) Yes, Sir. Both Sri N. Padmanabha Reddy and his clerk Sri Gopinath were arrested.

(g) A case was filed under section 6 (a) of Essential Commodities Act in the Court of D.R.O., Nellore for contravention of Sec .3 of SSRE Order.

(h) As both the accused disowned paddy stock seized by Vigilance Cell, the DRO, Nellore, ordered confiscation of the same to Government and an amount of Rs. 27,000/— was realised and credited to Government account.

At this stage the Director of Vigilance Cell referred the matter to the P.R.O., for legal opinion. He opined that the concerned officials of the Railway and Agricultural Department have also conspired and connived with Sri N. Padmanabha Reddy and his Clerk Sri Gopinath in the commission of offences under Sec 7 of the seed Act, 1966, and C. 6-7 8 of the Seed rules, 1968. As the offences under Seed Act are noncognisable the P.R.O. advised to seek permission of the concerned Magistrate for further action.

In view of the above, the Director of Vigillance Cell stated that he orderd that further action under SSRER order to be dropped. and prosecution launched against the concerned offiers of the Agriculture and Railway Departments and also against Sri Padmanabha Reddy and his Clerk Sri Gopinath for the offences committed under Seed Act, 1968. At this stage, the matter was taken up by the Director of Agriculture and processing was done to launch prosecution against the officers of the Railway and Agriculture Departments and the party. But it was seen that there was no effective case to launch prosecution under Seed Act and Seed rules. In view of the above further action in the matter was dropped.

Milk Chilling Plant at Venkatagiri.

99.—

907— Sri Nallapareddi Srinivasul Reddy:— Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether tenders have been called for the civil works for locating the milk chilling plant at Venkatagiri in Nellore District:

(b) the reasons for the abnormal delay in starting the work, and

(c) the period by which the work will be started and completed?

A.—

(a) Yes, Sir.

(b) The estimated cost of this chilling centre is Rs.14.70 lakhs, out of which Rs. 7.0 lakhs is to be sanctioned from Six Point Formula Funds or Small Farmars Development Agency as agreed to by the District Collector. The approval of the State Planning Board to the Scheme has not yet been received.

(c) The work will be started as soon as the approval of the State Planning Board is received and scheme sanctioned.

Seed Development Farm at Jangamaheshwarapuram.

100—

1205—Sri K. Govinda Rao;— Will the Minister for Agriculture be pleased to state:

(a) The total extent of land under the control of the Seed Development Farm at Jangamaheshwarapuram, palnad Taluk, Guntur district;

(b) The extent of land under the cultivation in the said farm;

(c) Whether it is a fact that most of the area under the control of Agricultural Farm has been full of weeds by name 'Jammu' without any clutivation of seed development;

(d) if so, the reasons therefor;

(e) Whether the Government are aware of the fact that landless poor of the neighbouring Villages have been forcibly evicted from the said tank poramboke which has been handed over to the Agricultural Department for raising seeds beds;

(f) Whether the Government now consider to keep sufficient area for development of seeds and distribute again the balance waste land to landless poor for cultivation;

(g) If not, the reasons therefor; and

(h) Whether it is also a fact that the said Agricultural Farm has been handed over to the A. P. Agricultural University now?

re: Remission Land Revenue to the ryots of cyclone effected areas.

A—

(a) The total extent of land under the control of State Seed Farm, Jangamaheshwarapuram, Planad Taluk, Guntur district is 452. 36 acres.

(b) The cultivation on the farm is in 137. 58 acres.

(c) There is an area of 73. 85 acres having Jammu weed without being cultivated out of the total area of 452. 36 acres.

(d) This area could not also be cultivated after reclamation and ploughing with heavy tractors, etc. The same is not done for want of budgetory provision, involving heavy expenditure.

(e) The Seed Farm lands in tankbed area of Nanamma tank comprising to an extent of 428. 25 acres was handed over to the Agriculture Department on 18-4-67 and later additional area of 24.11 acres was acquired for construction of Farm buildings, etc. There is no information regarding forcible eviction of the landless poor, as the P. W. D. handed over the lands to the Agriculture Department in the year 1968.

As per the report of the ADA incharge of the Farm an area of 64.07 acres is still under the occupation of Harijans which is said to have been allienated by the Collector, Guntur, to the said Harijans.

(f) It has been decided to keep the entire farm area for production of nucleus and foundation seed by the A.P. Agricultural University for supply to the A.P. State Seeds Development Croporation under the National Seeds Project aided by World Bank and accordingly the Farm has since been handed over to A.P. Agricultural University.

(g) Does not arise, in view of the answers at (F).

(h) Yes. The farm was handed over to A.P. Agri. University with effect from 1-4-1978.

MATTERS UNDER RULE 329

re: Remission Land Revenue to the ryots of cyclone effected areas.

(శ్రీ యస్. జనార్దనరెడ్డి:– అధ్యక్షా, జి.ఓ.ఎమ్.ఎస్. నం. 1550 రెవెన్యూ వారి ఆర్డరు ప్రకారం 1977 నవంబరులో తుఫానుకు గురయిన ప్రదేశాలలో తుఫానువల్ల జరిగిన నష్ట తీవ్రతను బట్టి 3 జోన్స్‌గా విభజించడం జరిగింది. పై చెప్పబడిన ఉత్తర్వుల ప్రకారం మొదటి జోన్‌లో చేర్చిన అన్ని ప్రాంతాలకు పూర్తి రెమిషన్ యివ్వవలసి వుంది, భూమి శిస్తుకు రెమిషన్‌కి అర్హత గల భూములకు, ప్రత్యేకంగా నీటి తీరువను విధించిన చోట్ల అదికూడ రెమిషన్ అర్హత పొందవలసి వుంది. ఈ ఉత్తర్వు ప్రస్తుత ఫసలీలో మొదటి పంటకు అనగా అబీ, ఖరీఫ్

పంటలకు మాత్రమే వర్తిస్తుంది. జి. ఓ. 665, తేది. 18.4.78 లో గన్నవరం మొదటి జోన్‌లో చేర్చబడింది. పై చెప్పబడిన ఉత్తర్వుల అనుసరించి గన్నవరం తాలూకాలో తుఫాను సమయములో వున్న చెరుకు పంటకు పూర్తి రెమిషన్ మంజూరు చేయబడింది. కాని మొదటి పంట తరువాత అదేపొలములో రాటూన్ చెరుకుకు మాత్రమే రెమిషన్ ఇవ్వలేదు. జమాబందీలో ఈ విషయములో ఎటు వంటి దరఖాస్తు రాలేదు. ఎక్కడైనా పొరపాటున శిస్తు విధించి వున్నట్లయితే అది ఆ అధికారి దృష్టికి తీసుకువస్తే న్యాయం చేకూరుతుంది. చెరుకుపై పర్చేజ్ టాక్స్ గురించి అడగబడింది. దీన్ని గురించి దానికి సంబంధించి పరిశ్రమ శాఖ కూలంకషంగా పరిశీలన చేస్తున్నది.

(శ్రీ బి. నిరంజనరావు :— మొదటి జోన్‌లో శిస్తు లేకుండ చేశారు. మొదటి పంటకు అక్కడే పెనాల్టీలు వేస్తున్నారు. అదికూడ రద్దు చేస్తారా?

(శ్రీ యస్. జనార్దనరెడ్డి :— ప్రత్యేకముగా నా దృష్టికి తీసుకువస్తే పరిశీలన చేస్తాను.

re: Production of Original Certificates by the Medical Graduates at the time of appointment.

Sri A. Madan Mohan:—The candidates recently selected by the Andhra Pradesh Public Service Commission have been offered temporary appoiniments only, pending verfication of their antecedents and physical fitness, in order to fill up the large number of vacancies existing in various medical institutions in the State. At the time of joining duty, the candidates have to necessarily produce originals of their certificates, but as they had all been selected after their original certificates had been verified By the Andhra Pradesh Public Service Commission, it is enough if they produce attested true copies of the certificates to the Heads of Institutions where they are posted.

According to Andhra Pradesh Leave Rules, unless a candidate oints duty and services for a period of atleast one year under the Government, he is not entitled for any Extra Ordinary Leave or study leave, Previously, no candidate was given such leave immediatly on joining duty, even if it is for prosecuting post-graduate courses. and only such candidates who were working as temporary Civil Assistant Surgeons already for more than two years as on 1-1-1973 and who were subjected to Special Qualiying Test for regular appointment, were allowed to join the post-graduate course without insisting on their resignation. The candidates recently selected by Andhra Pradesh Public Service Commission are now appointed only on a temporary basis pending completion of formalities like verfication of antecedents etc. These candidates will be offered regular appointments only after t

antecedents are verified and other formalities gone through. All these formalities will take considerable t me in view of the large number of candidates involved. Even if any candidate fails to join duty now as temporary Civil Assistant Surgeon because of his doing post-graduate course, or otherwise he will not lose his chance for regular appointment-Regular appointment will be offered to him only after completion of formalities and he will be allowed 60 days time to join duty when such regular appointments offered. By the time the a tecedents are verified, the candidates who are now in the final year post-graduate course would have taken their examination and there would not be any difficulty for them to join duty when they are offered regular appointment. The problem would arise only for those who are in the 1st and 2nd year post-graduate courses now. The cases of such candidates would be considered sympathically.

re: (4) Health condition of Kum. Yamuna in Gandhi Memorial Hospital, Warangal due to negligent treatment by the Doctors.

(శ్రీ ఎ. మదన్ మోహన్ :— వరంగల్లులోని మహాత్మా గాంధీ మెమోరి **11-00 a.m.**
యల్ హాస్పిటల్‌లోనే వుంటూ వైద్యం చేయించుకున్న కుమారి యమున పరిస్థితి గురించి ప్రభుత్వానికి ఒక నివేదిక అందింది. నేను వరంగల్లు సందర్శించి నప్పుడు వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరక్టరుతో కలిసి ఆ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆ రోగిని చూడటం సంభవించింది. నా సలహా మేరకు వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరక్టరు, ఆరోగిని పరీక్షించి సవిరమైన నివేదిక అందచేయటానికి ఒక న్యూరోలజిస్టు ఒక సైక్రియాటీస్టుతో కూడిన ఒక డాక్టర్ల బృందాన్ని డిప్యూట్ చేశారు. 29.6.1979 తేదీన నాకు వారి నివేదిక అందింది. డాక్టర్ల బృందం ఈ క్రింది విధంగా సలహా ఇచ్చింది. 1. ప్రస్తుతం చేస్తున్న చికిత్సనే కొనసాగించడం. 2. తగిన పౌష్టికాహారం ఇవ్వడం మరియు ద్రవ సంబంధమైన మరియు ఎలక్ట్రొ లైటు బ్యాలెన్స్ నిర్వహించడం. 3. మోటారు రెస్టులెన్ సెన్సును కంట్రోలు చేయడం. 4. రోగి బంధువులు ఇష్టపడితే ఆమెను నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు బదిలి చేయడం. డాక్టర్ల బృందం చేసిన సలహాల మేరకు అవసరమైన చర్యతీసుకొన వలసిందిని నేను వైద్య, ఆరోగ్యసర్వీసుల డైరెక్టరును ఆదేశించాను. దీనికి తోడు రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుండి చికిత్స జరపడంలో ఏదైనా నిర్లక్ష్యం జరిగిందా లేక ప్రవీణులైన డాక్టర్లు ఆమెను పరీక్షించ లేదా లేక మొత్తం చికిత్సలో ఏదైన పరిపాలనా లోపం జరిగిందా అనే విషయాలు తెలుసు కోవడం కోసం విచారణ జరిపించాలని కూడా ప్రభుత్వం నిశ్చయించింది, ఈ విచారణ పనిని మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రిలో పనిచేయని ఒక సీనియర్ అధికారికి అప్పగించవలసిందని వైద్య సర్వీసుల డైరెక్టరును ఆదేశించడం జరిగింది. రోగి పరిస్థితి దిగజారి పోయినందుకు కారకులైనట్లు కనుగొనబడిన అధికారిపై ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుంది.

*శ్రీ యం. జగన్నాధం (వర్ధన్నపేట) :— యమున 17 సంవత్సరాల యువతి వరంగల్ గాంధి హాస్పిటల్‌లో మే 1978 ఒకటవ తేదిన కడుపు నొప్పితో బాధపడుతూచేరింది. అక్కడ డాక్టర్ శివప్రసాద్ ఆమెకు షుగర్‌కు సంబంధించిన టాబ్లెట్స్ ఇచ్చారట. రెండు రోజులు ఆ టాబ్లెట్స్ వాడిన తరువాత ఆమె స్పృహ కోల్పోయింది. ఆమె బంధువు వచ్చి చూసినప్పుడు ఇంకా రెండు టాబ్లెట్స్ మిగిలిన, ఆయన కూడా షుగర్ వ్యాధి గనక దానికి సంబంధించిన మాత్రలు వాడుతూవుంటారట కనుక ఆయనకు సందేహంవచ్చి సూపరెండెంట్‌కు చూపారట. వచ్చిసూసి కేస్‌షీట్ చూసి దానిని స్వాధీనం చేసుకొని, పిల్ల తల్లి దండ్రులకు ఏదో చెప్పారట. ఆయనకు కంటి చూపు వున్నదిగాని ఎవరిని గుర్తు పట్టడం లేదు. అధ్యక్షా ఆహాస్పిటల్‌లోని కొందరు డాక్టర్లు రాతుసుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. ఇటీవలనే ఒక అమ్మాయివస్తే ఇంజెక్షన్‌కు డబ్బు లేదంటే ఏదో ఇంజెక్షను ఇస్తే అది సెప్టిక్ అయి నెలరోజుల్లో ఆమె చెయ్యి తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది. శివ ప్రసాద్ వాలుగు రోజులు సెలవుపెట్టి తిరిగి చేరాడు. ఆయనతో యమున తలిదండ్రులు మాట్లాడితే ఏమి చేసుకుంటారో చేసుకోండి. అని అన్నారట. ఇప్పుడు ఆమెను ఎలా కాపాడుతారో మంత్రిగారు సెలవివ్వాలి.

శ్రీ ఎ. మదన్ మోహన్:- నేను యింతకుముందే మనవి చేశాను. అక్కడ పనిచేసే డాక్టరు విచారణ జరిపితే పక్షపాతంతో చేయవచ్చుననే అభిప్రాయంతోనే వేరే వారిని విచారణకు నియమించడం జరిగింది. నేరం రుజువు అయితే ఎటువంటి డాక్టర్లు అయినా సరే వారిపై కఠినమైన చర్య తీసుకొంటుంది. నేను స్వయంగా చూసినతరువాత వెంటనే నూరోలజిస్టును, ఒక సైక్రియాటిస్టును అక్కడకు పంపితే వారు 24 గంటలలోనే అక్కడకు వెళ్లి ఈ నిర్ణయానికి వచ్చారు. వారి బంధువులు అంగీకరిస్తే ఇక్కడ నిజాం అర్థోపెడిక్ హాస్పిటల్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి ఇక్కడఎడ్మిట్ చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

Sri S. Jaipal Reddy :— This is not a case which has to be seen in isolation. This is only an illustrative example of what is happenning in our Government Hospitals. Our Minister appears to be taking the issue in an isolated prespective. Secondly, in regard to the enquiry has been instituted so far. She was admitted on 1st May; she has been unconscious for the last 55 days. No Enquiry has been so far. The records have been tampered. Therefore, I would request the Minister not only to send an Expert for enquiry but also a High-Power official from Secretariat and thar Enquiry Committee should not only enquire into this question but also into other incident that Mr. Jagan nadham referred to.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— అధ్యక్షా, వాస్తవంగా చెప్పాలంటే మాకు ఈ నోటీసు రాత్రి పదకొండు గంటలకు అందింది. ఇంతఆలస్యంగా వచ్చినా కూడా మా ఆఫీసర్లు శ్రమ తీసుకొని వీలైనంత వరకూ సమాచారం అందించడం జరిగింది. Otherwise I am within my own right to submit to you tha we

can't at this rate take strain and I cannot allow the officers to strain themselves, Iam supposed to get myself prepared with allthe information విచారణ జరగలేదనే మాట వాస్తవం కాదు. సూపరెంటెండ్‌కు తెలియగానే ఆయన కమిటి వేశారు. అది నిష్పక్షపాతంగా వుంటుందో వుండదోనని, ఫేవరిజమ్ అంటారని, ప్రభుత్వం అబ్జెక్టివ్‌గా పనిచేస్తుందని విశ్వాసం కలిగించటానికి ఆ కమిటిని ఎలా చేయకుండా ఇక్కడనుండి, ఆ హాస్పిటల్‌కు సంబంధం లేని ఆఫీసర్ చేత విచారణ జరిపించాలని నిర్ణయం తీసుకున్నాము. ఏ చర్యా తీసుకోలేదనడం భావ్యం కాదు. దానికి భాద్యుడైన డాక్టరును సస్పెన్షనులో పెట్టడం కూడా జరిగింది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—అధ్యక్షా, కుమారి యమునలాంటి అనేక మంది నష్టపడ్డారు. కారణం ఏమిటి? అయిదారు రోజుల నుండి చూస్తున్నాను ఉస్మానియాలో ఎనోన్ ఠా మ్మునుండి యూరిన్ పట్టుకొని వస్తారు ఎగ్జామినేషను కొరకు కిటికిలో పడవేస్తారు. ఫలానావారిది అని పేరు గాని నెంబరు గాని ఏమీ వుండదు. కావాలంటే పేరేఫై చేయండి పేరు లేనప్పుడు ఒకరి రిజల్ట్ యింకొకరికి పడిపోతుంది. దానివల్ల యీ చిక్కులు అన్ని వస్తున్నాయి. అలాంటిది మినిస్టరుగారు చెక్ చేసే ఏర్పాటు వెంటనే చేయిస్తే నివారణ అవుతుంది యాక్షను తీసుకుంటారా?

శ్రీ ఎ. మదన్ మోహన్:— తప్పకుండా. 11

శ్రీ పూల సుబ్బయ్య:— కుమారి యమున విషయమే కాదు, గుంటూరు అసుపత్రిలో స్వర్ణలతకు జరిగిన విషయముపై ఆమె తండ్రి మెమొరాండం పంపించాడు. అది చదివితే హృదయవిదారకంగా వుంది. ఆమె కూడా డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోయింది. వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు అలాగే మాచ్చాపురములో సాంబశివరావు అనే లెక్చరరు వున్నాడు. అయన కుమారుడికి డిఫ్తీరియా వు చే డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోయినట్లు తెలిసింది. వరంగల్, హైదరాబాదు, గుంటూరు అని గాకుండా సర్వేసర్వత్రాయిలాంటి నిర్లక్ష్య ఘటనలు దృష్టికి వస్తున్నాయి. కాబట్టి ఒక హౌస్ కమిటి వేసి అన్ని విషయాలు పరిశీలన చేస్తేతప్ప లైఫ్‌కు భద్రత లేదు. వారి బిడ్డకు జరిగింది. మన బిడ్డకు జరిగినా అంతేగదా. ఈ విషయములో ప్రభుత్వం డైరక్టరును వేస్తారు, ఆయన క్రిందివారికి అప్పజెప్పుతాడు, ఆయన ఏమి చేస్తాడు? There is an imprtial Committee should be appointed, which has to go into the merits of the case and also into the cases of several hospitals and submit a report. On the basis of the report action has to be taken and then only there is security of life or else people will die. అందుకని భద్రత కొరకు హౌస్ కమిటిని వేయాలని తమ దృష్టికి తెస్తున్నాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— సాధారణంగా యిందులో రెండు రకాలుంటాయి రాష్‌అండ్ నెగ్లిజెంట్ యాక్ట్ ఆఫ్ ది ప్రొఫెషనల్; అంటే డాక్టర్సు ఆర్ ఆన్ యాస్ ఎడ్జ్ ఆఫ్ జడ్జిమెంటు. కాని యీ రెండు కేసుల్లోను యితర థేశాలో

అయితే ముఖ్యంగా ఆమెరికాలో మాల్ ప్రాక్టిస్ యిన్సూరెన్సు అనే దాని క్రింద డాక్టరు కవర్ అయిపోతాడు. ఆయన చేసిన చర్య వల్ల నష్టం కలిగిందంటే. The insurance company will pay. The doctor will be paid for this malpractice. మన దేశంలో ప్రజలు ఖర్మ అనుకుంటారు. నెగ్లిజెంటు యాక్టు అఫ్ ది డాక్టరు? ఆయినా ఎరర్ ఆఫ్ జడ్జిమెంటు అఫ్ డాక్టరు అయినా ఖర్మ అనుకుంటారు. Why can't the Government think of a scheme of covering all the doctors by malpractice insurance.

(శ్రీ పి. జనార్థనరెడ్డి:—ఈ కేసును మెడికల్ బోర్డుకు రెఫర్ చేస్తారా? You must refer this case to the Medical Board. Are you prepared or not?

శ్రీ ఎ. మదన్ మోహన్:—అధ్యక్షా, గౌరవ సభ్యులు పూల సుబ్బయ్య గారికి తెలియదు. గుంటూరు విషయం కౌన్సిల్‌లో విన్న కాల్ ఎటెన్షను వచ్చింది నేను స్టేటుమెంటు చేశాను. ఇదివరకే రీజినల్ డైరక్టరును ఎంక్వయిరీ అఫీసరుగా వేయడం జరిగింది. ప్రభుత్వం ఎప్పుడు కూడా యింపార్షియల్‌గా నేరస్తులపైన చర్య తీసుకోడానికి సిద్ధంగా వుంది. ఆయ్యపురెడ్డిగారు చెప్పిన యిన్సూరెన్సు మన దేశములో అంత ఎడ్వాన్స్‌గా లేదేమో. అటువంటి పరిస్థితులను నిజంగా వుంటే ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

(5) re: Delay in Payment of the Compensation for the sites acquired by the Tenali Muncipality

శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా తెనాలి మునిసిపాలిటి చిన్నరావూరులోని భూమి స్థలమును 1956, ఆంధ్ర ప్రదేశ మురికి వాడల అభివృద్ధి భూమి సేకరణ చట్టం క్రింద మునిసిపలు పరిపాలనా శాఖా డైరక్టరు స్వాధీనం చేసుకొన్నారు. మురికి వాడల ఖాగుచేసే పథకము అమలు పరచాడానికి గాను సదరు భూమిని 28 2.1956 తేదీన మునిసిపాలిటికి అప్పగించడం జరిగింది. భూమి యజమానులకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని నిర్ణయిండానికి నిర్ణీత అధికారిగా తెనాలి రెవిన్యూ డివిజినులు అఫీసరు గాటకి 1,6.1966 తేదీగల గృహ వసతి శాఖ మిన్. నెం. 76 జి.ఓ.లో ప్రభుత్వం అధికారం యివ్వబడింది. అ తరువాత సదరు పథకం అమలుపరచబడినప్పుడు ఆ భూమి మురికి వాడగా ప్రకటించడంలో గల చెల్లుబడిని సవాలు చేస్తూ భూమి యజమానులు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు హైకోర్టు స్టే ఉత్తర్వులు మంజురు చేసింది. తరువాత ఆ రిట్ పిటిషన్లు 1969 డిసెంబరులో మునిసిపాలిటికి అనుకూలంగా తీర్మానించ బడ్డాయి. రిట్ పిటిషన్లు తీర్మానించబడ్డ తరువాత రెవిన్యూ డివిజనులు అధికారి ఆ భూమి స్థలం విలువను నిర్ణయించే విషయాన్ని చేపట్టారు. భూమి విలువ నిర్ణయించబడు విధానాన్ని వివరీకరించవలసిందిగా రెవిన్యూ డివిజనులు అధికారి జిల్లా కలెక్టరును కోరడం జరిగింది. తదుపరి చర్యలను తీసుకోడానికి కలెక్టరు నుండి సమాధానం రావలసి వుంది. నష్టపరిహారాన్ని నిర్ణయించడంలోని జాప్యాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతున్నది. ఈ విషయంలో ప్రస్తుత దశను ప్రభుత్వానికి తెలియజేయవలసింది గా

గుంటూరు కలెక్టరును కోరడం జరిగింది. ఈ విషయంలో వీలైనంత త్వరలో నష్టపరిహారం చెల్లించే నిమిత్తం గుంటూరు కలెక్టరు, తెనాలి మునిసిపాలిటీ కమీటి మరియు ప్రత్యేక అధికారుల ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ విషయములో ఆలస్యం అయిన మాట వాస్తవమే ఆలస్యానికి బాధ్యులైనవారి మీద చర్య తీసుకొని తొందరగా నష్టపరిహారం రైతులకు చెల్లించే దానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవనీయ సభ్యులకు చెబుతున్నాను.

(శ్రీమతి డి ఇందిరమ్మ(తెనాలి):-అధ్యక్షా. మినిష్టరుగారి రిప్లయిలోనే 1969 లోనే హైకోర్టు మున్సిపాలిటికి అనుకూలంగా తీర్పుయిప్పించిందని పేర్కొన్నారు. 69కి78 కిమధ్య ఎంత కాలం గడిచిందో గమనించాలి అంతే కాదు పేదలనోద్దరణ అంటూ 20 సూత్రాలు ప్రభవించాయి. అవి రాకపూర్వమే స్లం క్లియరెన్సు యాక్టు క్రింద అప్పుడు వున్న ప్రభుత్వం పేదప్రజల కొరకు గృహ నిర్మాణముకని తీసుకున్నారు. కాని ఒరియండ్లను కూలదోసే పరిస్థితి ఏర్పడింది. వారు చిన్న చిన్న రైతులు. బహుశ: ఆవిషయం అగ్రికల్చర్ మినిష్టరు గారికి కూడా తెలుసు. పైకోనుల్లా మిగిలిన యిద్లు కూడా కూలిపోయాయి తినడానికి తిండిలేక అధోగతి పాలైనారు. అటువంటివారికి కాంపేన్సేషను యివ్వడానికి యింత జాప్యమా? అయ్యగారొచ్చరు మళ్లీ మొదలెట్టండి అన్నగాటు వుంది గ్రామాల్లో హారికథలో బోలబొమ్మలాటలో ఏర్పాటు చేస్తే. గార్మిము మున్సుబుగాని కరణంవస్తూ వుంటే అదేచరణం తెల్లవార్లు వల్లిస్తారు. మినిస్టరుగారి రిప్లయి వల్ల తెలిసేది రెవిన్యూ అధికారులు, మున్సిపాల్ అధికారులు. కలక్టరు పరిమధ్య పైలు నడుస్తున్నది. కాని యింత వరకు కాంపెన్సేషను ముట్ట లేదు. సెక్ష్ట్ బడ్జెటు సెషనులోగా వారికి కాంపెన్సేషను యిచ్చే విషయం ఏర్పాటు చేస్తారా? సభాముఖంగా తెలియజేస్తారా?

(శ్రీ వి. వాగేశ్వర రావు :— తప్పకుండ చేస్తాం.

Mr. Speaker :- The Minister for Revenue wants to go to Legislative Council. As such, with the permission of the House, now we will take up the calling attention matter standing in his name.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

(1) Demolition of 50 houses in Nakkavaripalam section Vishakapatanam Town

(శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :— 25 ఎకరాల 93 సెంట్లు భూమి ఆర్. ఎస్. నెం. 89 లోని పాలెం గ్రామం ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాల పోరంబోకుగా వర్గీకరించబడినది. అందులో టి. బి. ఆసుపత్రి, టి. బి. కంట్రోలు సెంటరు, కుటుంబ నియంత్రణ కేంద్రం మరియు జిల్లా వైద్య అధికారుల వసతి

గృహాలు ఉన్నాయి. ఆ సర్వే నెంబరులో 11.00 ఎకరముల ఖాళీ భూమి ఉంది: అందులో కొంత భాగాన్ని 11.6.1978 తేదిన బలహీన వర్గాలకు చెందిన వారు ఆక్రమించుకొని, దానికి డా. చన్నారెడ్డి నగరు అనే పేరు పెట్టారు. ఆరోగ్య శాఖ. మార్చి పదిపేనవ తేదిన కలెక్టరుకు ఒక కెలిగ్రాం పంపుతూ మెడికల్ కాంప్లెక్స్ నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖకు సర్వే నెం. 89లో గాగల మొత్తం ఖాళీ స్థలం, కావలసి వున్నదని ఆ స్థలాన్ని ఎవరు ఆక్రమించు కోవడానికి అను మతించకూడదని ఆ కెలిగ్రాంలో కోరారు. వైద్య. ఆరోగ్య. శాఖ ఉప కార్య దర్శి 15-4-1978 తేది గల తమ నెం. 850/ ఎఫ్. 3/77-3 డి. ఒ. లేఖలో అనధికృత ఆక్రమణలు జరగకుండ చూడవలసినదని ఇదివరకే ఎవరైన ఆక్రమించు కోని వున్న పక్షంలో వారిని తొలగించవలసిందని కలెక్టరును కోరారు. విశాఖ పట్నం జిల్లా రెవిన్యూ అధికారి 13-6-1978 తేదిన ఆ స్థలాని తనికి చేసి, ఇటివలే 15-20 గుడిసెలు అక్కడ నిర్మించినట్లు కనుకొన్నారు. ఆక్రమణదారుల ఖాళీ చేయించ వలసినదిగా అయన విశాఖపట్నం తహశీల్దారుకు ఆదేశలు జారి చేశారు. విశాఖ పట్నం తహశీల్దారు ఆ ఆక్రమణదారులను ఖాళీచేయించరు. ఆక్రమణ దారులు ప్రతిఘటించడముతో శాంతిభద్రతల దృష్ట్యా అయన జూన్ 14వతేది నుండి 30 రోజుల పాటు క్రిమినలు ప్రొసీజరు కోడులోని 144 (2) విభాగం క్రింద ఒక ఉత్తరువును జారి చేశారు. ప్రత్యామ్నాయ స్థలాలను ఇవ్వడానికి విశాఖపట్నం తహశీల్దారు, చర్యలను తీసుకొంటున్నారు.

11-20 a.m.

*శ్రీ ఎన్.ఎస్.ఎస్.రెడ్డి (విశాఖపట్నం-2):— అధ్యక్షా, ఆభూమిలో 11 ఎకరాలభూమి ఖాళీగా ఉంది. దానిలో చాలమంది చాల రోజులనుండి పాకలు వేసు కొని ఉన్నారు. నెల రోజుల క్రిందట కొంతమంది పాకలు వేసుకొని ఉన్నారు. దానిని అక్కడున్నటువంటి మెడికల్ ఏంప్లాయీస్‌కు సానిటరీ అధికారులకు ఇవ్వ డానికి నిర్ణయం జరిగింది. ఆ భూమిలో వేసుకున్న పాకలను ఎటువంటి నోటిసు ఇవ్వకుండా తీసివేయడం జరిగింది. వారు పాకలు వేసుకొని చన్నారెడ్డి నగర్ అని పెట్టుకున్నారు. ఆ పేరు పెట్టిన బోర్డును పీకివేసి కాళ్ళతోతన్ని తోసివేసారు, మగవారు ఇంటి వద్ద లేని సమయంలో అడవారిని హింసించి సామానులు తన్ని వేశారు. 12వ తేదిన సోషల్ వెల్ఫేరు మినిస్టరైన శ్రీపద్మనాభరాజుగారికి విన్న వించుకున్నారు. అదేవిధంగా అందరికి తెలియజేసుకున్నారు వారు హామీ ఇచ్చి ఉన్నారు వాను వేదవారు. హరిజనులు, 1978 ఏప్రిల్ 19 తేదివ డిల్లీలో టర్క్‌మెన్ గేటు దగ్గర ఏ విధంగా జరిగిందో ఆ రకంగా చేసారు. ఈ విషయం నేను చెప్పడమే కాదు, ఈనాడు పత్రికలలో కూడా వచ్చింది. ఈ వ్యవహారమంతా స్పష్టంగా పత్రికలలో వ్రాయడం జరిగింది. విద్యార్థులు అందోళన చేస్తూ కరపత్రం కూడ వేసారు. వారి పరిస్థితి చాలా అందోళనకరంగా ఉంది. అక్కడే పడిళ్లు వేసుకొని ఉన్నారు. ప్రతిరోజు పోలీసువారు వచ్చి వారిని హింసిస్తున్నారు. నేను 18వ తేదిన వివరంగా 4 పేజీలు ముఖ్యమంత్రిగారికి వ్రాశాను అదే నెంబరులో — 41, 42 నంబరులో వెంగళరావు గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ధనవంతులు, గ్రామాధికారులు పట్టాలు పుచ్చుకొని పెద్ద

పెద్ద భవనాలు కట్టుకున్నారు పేదవారికి పట్టాలు ఇస్తామని ఒక ప్రకటన చెబుతూ వారికి అల్టర్ నేటీవ్ సైట్సు ఇవ్వకుండా, కనికరం లేకుండా దౌర్జన్యం చేయడం బాగుండ లేదు. ప్రభుత్వానికి ఇక్కడ ఎటువంటి పథకమూ లేదు. కనీసం 8 ఎకరాలు అయినా ఈ పేదవారికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. అది గోతి గొప్పలతో ఉన్నటువంటి భూమి, కాబట్టి మంత్రిగారు వెంటనే దానిపైన చర్య తీసుకోండి క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న ఆ 50 మందికి సైట్సు ఇవ్వాలని కోరుతూ వానిపైన మంత్రిగారు స్టేటుమెంటు చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాజకీయ రియాక్షన్ ఎలాగుంటుందో మంత్రిగారికి తెలుసు. వారు అందరూ బలహీన వర్గాలవారే. ఈ సంఘటన జరిగి నెల రోజులు అయింది. అదింతవరకూ వారికి అల్టర్ నేటీవ్ సైట్సు పోర్నివైడ్ చేయ లేదు. ఆడవారు, పిల్లలు బయటే ఉన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నది. అందుచేత మంత్రిగారు ఫలానా డేట్ లోపల ఆల్టర్ నేటీవ్ సైట్సు ఇచ్చి సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు వారికి చెప్పి హట్ గ్రాంటు ఇప్పిస్తానని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, మెడికల్ డిపార్టుమెంటువారు మెడికల్ కాంప్లెక్సు కట్టడానికి ఇది కావాలని క్లియర్ గా అనడంవల్ల దానిలోనుంచి ఈ బీదలకు ఇచ్చే ప్రస్తావన లేదు. (శ్రీ వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లుగా వారికి హట్ గ్రాంటు ఇచ్చేట్లు ఏర్పాటు చేస్తాను. ఈ నాడే కలెక్టరుతో మాట్లాడి వారికి ఆల్టర్ నేటీవ్ సైట్సు చూపించి అక్కడకు షిఫ్టు చేసేట్లు చూస్తాను.

MATTERS UNDER RULE 329 (contd.)

(6) re:Breach to the Banks of Nagavali and Vamsadhara rivers due to floods

(శ్రీ కె. ఓబుల్ రెడ్డి :- అధ్యక్షా, వంశధార మరియు నాగావళి కట్లకు. కరకట్లకు గండ్లుపడ్డాయి. వీటికి రిపేరు జరుగలేదు. అది త్వరగా జరిపించాలని గౌరవసభ్యులు అన్నారు. నాకు వచ్చిన సమాచారం ప్రకారం సైక్లోన్ దెబ్బ తిన్న ఈ నదుల కట్లకు రిపేర్సు పూర్తి అయినాయి. ఇంకా ఉంటే రిపేర్సు పూర్తి చేయిస్తామని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను

(శ్రీ పి. శ్రీరామమూర్తి :- ఈ రెండు రివర్లకు ఫ్లడ్ బ్యాంకును కట్టడానికి 80 లక్షల రూపాయలు ఇచ్చారు. ఇచ్చి వాటిని కనస్ట్రక్టు చేయమని అనారు. ఎస్టిమేట్సు అయినాయి, ఎస్. ఇ శాంక్షను చేశారు. ఇప్పుడు మంత్రిగారు రిపేర్సు చేసామని చెబుతున్నారు దానిలో 5, 10 లక్షలు పెట్టి రిపేర్సుచేసి మిగిలిన డబ్బు శ్రీకాకుళం జిల్లాలో రెమిట్ చేసారు. వేరే ప్రత్యేకంగా గ్రాంటు ఇవ్వ వలసిన పనిలేదు, మళ్లీ సైక్లోన్ ఏదైనా వస్తే గ్రామాలు ముంచుకొనిపోతాయి. కాబట్టి ఉన్నటువంటి డబ్బుతో ప్రాపర్ ఫ్లడ్ బ్యాంకును కట్టించాలని చెబుతున్నాను.

re: Admission problem in colleges and schools:

(శ్రీ కె. ఓబుల్ రెడ్డి:- (శ్రీకాకుళం జిల్లాలో due to floods the Banks of the two rivers, Nagavali and Vamsadhara, were breached at a number of places and the water outflown and innundated and damaged crops causing havoc and terror in the submerged villages.
ఇది రిపేరుకు సంబంధించిన విషయం సైక్లోన్ వల్ల. అది పూర్తి అయిందని అక్కడ ఉన్నటువంటి ఎస్. ఇ ద్వారా తెలిసింది. ఇంకా కొరత ఉంటే చేయిస్తానని హామి ఇస్తున్నాను

(7) Admission problem in Colleges and Schools

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:- ఆధ్యక్షా, ఇదిచాలా ప్రధానమైనవిషయం. ఇప్పుడేకళాశాలలు అన్నీతెరిచారు. పాఠశాలలు అన్నీ తెరిచారు. ప్రతిసంవత్సరంవలె ఈ సంవత్సరం కూడా రాష్ట్రీ వ్యాప్తంగా అన్ని కళాశాలలను, ప్రాథమిక పాఠశాలలలోను కొంచెము పేరు పరిఖ్యాతులు ఉన్న పాఠశాలలో లోయర్ కే.జీ నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు ఉన్నటువంటి కాలేజీల వరకు అన్ని డొనేషన్సు వసూలు చేస్తూన్నాయి ఎక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా కళాశాలలలోను, స్కూళ్లలోను అడ్మిషన్సు దొరకడం లేదు. తక్కువ మార్కులు వచ్చిన వారి దగ్గర డొనేషన్సు తీసుకొని చాలా కళాశాలలోను, స్కూళ్లలోను సీట్సు ఇవ్వడం జరుగుతున్నది. ఇదే పరిస్థితి హైదరాబాద్‌లో కాని మిగిలిన జిల్లాలలో కాని ఉంది. ఈ విషయాలు పత్రికలలో కూడా చూస్తున్నాము. ఈ డొనేషన్సుకు వ్యతిరేకంగా రాష్ట్రీ వ్యాప్తంగా విద్యార్థులు సమ్మె కొనసాగించారు. ఊరేగింపు చేసారు. ఈ డొనేషన్సు అపకపోతే తీవ్రమైన ఆందోళన రాష్ట్రీ వ్యాప్తంగా వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ కళాశాలలలో కూడా డొనేషన్సు వసూలు చేస్తున్నారు. ప్రయివేటు కాలేజీలలో వసూలు చేస్తున్నారంటే కొంతవరకు అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రభుత్వ కాలేజీలలో కూడా వసూలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి పెట్టారు బెజవాడలో. దానిని వసూలు చేస్తున్న విద్యార్థుల లిస్టు ఉన్న ఒక పుస్తకం పంపించారు ఒకరునాకు. విద్యార్థులు వసూలు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. కాని మంత్రిగారు డొనేషన్సు ఎలా చేయమని ప్రకటనలు చేస్తున్నారు. టి.జి.పి.ఎస్. కళాశాల గుంటూరులో ఉన్నది కళాశాలలో షెడ్యూల్ ట్రైబ్స్ షెడ్యూల్డు కేస్టు వారికి రిజర్వేన్సు పాటించకుండా డొనేషన్సు వసూలు చేయడం డొనేషన్సు ఇవ్వమంటే హరిజనులు లేరు, గిరిజనులు లేరు అని దబాయించి హరిజనులకు ఇవ్వవలసిన ప్రొపోర్షన్ కూడా ఇవ్వకుండా డొనేషన్సు వసూలు చేస్తున్నారు. హైదరాబాదులో లిటిల్ ఫ్లవర్ స్కూలులో 85 శాతం మార్కులు వచ్చినవారిని కూడా తీసుకోవడం లేదు. గౌరవ సభ్యులు వెళ్లితే వారు సకర్మమైన సమాధానం కూడా చెప్పడం లేదు. ఈ పరిస్థితులలో మా చేతులలో ఏమీ లేదు అవన్నీ ఎయిడెడ్ స్కూల్సు కావని చెప్పవచ్చు. ఇలాంటి అన్ ఎయిడెడ్ స్కూల్సుకు రికగ్నిషన్ రద్దు చేస్తే తప్ప లాభం లేదు. రికగ్నిషన్ కొనసాగిస్తే ఇది అమలు లోకి రాదు. డబ్బు ఉన్న వారికి ప్రక్రమమైన విద్య దొరికి మీగతా వారికి మంచి విద్య దొరకని పరిస్థితిగా ఉన్నది. ఈ సంవత్సరం రెవ తరగతిలో ఎక్కువగా పాసయి రీవ తరగతిలో సెక్షన్లు తక్కువ ఉన్నందున పై స్కూళ్లలో కూడా రద్దిగా ఉన్నది. అక్కడ

కూడా డొనేషన్సు వసూలు చేస్తున్నారు. అందుకని విశ్వవిద్యాలయం దగ్గర నుంచి ఎలిమెంటరీ స్కూల్సు వరకు మొత్తం వచ్చిన అప్లికేషన్ల సంఖ్య, వారి మార్కులు ఎన్ని, ఇచ్చిన విద్యార్థుల పేర్లు ఏమిటి తప్పనిసరిగా స్కూలు బయట పెట్టాలి. అలా చేయని మేనేజిమెంట్ల పైన, ప్రిన్సిపాల్సు పైన కఠిన చర్య తీసుకోని పక్షంలో న్యాయం చేయలేము. ఏ పేదవారి కోసం మనం ఈ రాజ్యం చేస్తున్నామని చెబుతున్నామో, అనేక పథకాలు అమలు పరుస్తున్నామో, ఆ పేదవారికి న్యాయం చేయలేకపోతాము కాబట్టి యూనివర్సిటి దగ్గిర నుంచి ప్రాథమిక స్కూల్సు వరకు ఎడ్మిషన్స్ లిస్టును బయట పెట్టించేందుకు రాష్ట్రపరిభుత్వం చర్య తీసుకుంటుందా? ఆ విధమైన మార్పులు తీసుకురావడానికి పరిభుత్వం తలపడుతుందా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఆ మార్పులు ఎకడమిక్ యియర్ ప్రారంభం అయింది కాబట్టి ఈ సంవత్సరమే తీసుకురావాలని కోరుతున్నాను

11.30

శ్రీ బి. కృష్ణ : అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో గానీ, కళాశాలలోగాని విరాళాలు వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిర్దిష్టమైన ఫిర్యాదు రాలేదు. ఎట్టి పరిస్థితులలో నిర్బంధంగా కానీ ఐచ్చికంగా గానీ విరాళాలు వసూలు చేయడాన్ని నిషేధిస్తూ ఉన్నత విద్యాశాఖ డైరక్టరు ఆదేశాలు జారీ చేసారు విరాళాలు ఇవ్వవద్దని ప్రజలను కోరుతూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు23-2-78న పత్రికా ప్రకటనచేశారు.విరాళాల వసూలుకు సంబంధించి నిర్దిష్టమైన ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పు చేసిన మేనేజిమెంట్ల పై తగు చర్య తీసుకోబడుతుంది. 1977 జూలై మాసంలో జంటనగరాలలో ప్రవేటు విద్యా సంస్థలు భారీ విరాళాలు వసూలు ఆరోపణల గురించి పరిశీలించడానికి అనధికార సభ్యులతో ఒక కమిటిని ప్రభుత్వం నియమించింది. ఆకమిటి నివేదిక సమర్పించవలసి ఉన్నది.

(8) **Difficulty in securing seats in the High Schools of Chittoor District.**

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, అప్పర్ ప్రయిమరీ స్కూల్సు మన ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేలు ఉన్నాయి. ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో మాత్రం 260 పాఠశాలలు ఉన్నాయి. ఈ 260 పాఠశాలల నుంచి దాదాపు కొన్ని వేలమంది బాలబాలికలు ఈ సంవత్సరం ఉత్తీర్ణులయ్యారు. ఈ 7వ తరగతి బాలబాలికలను హైస్కూల్సులో చేర్చుకోవడం లేదు. ముఖ్యమైన ప్రధాన కారణం ఏమంటే ఆ స్కూల్సులో కొత్త తరగతులు ప్రారంభిస్తే గాని మేము ఈ అప్పర్ ప్రయిమరీ పాసయిన విద్యార్థులకు చేర్చుకునే వీలు లేదంటున్నారు. ఈ కొత్త తరగతులు ప్రారంభించడం కోసం డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి పర్మిషన్ రానిదే చేయడానికి వీలు లేకుండా ఉన్నది. ఇటీవల విద్యాశాఖా మంత్రిగారు చిత్తూరు జిల్లా పర్యటన చేసినప్పుడు ఇంత రద్దీగా ఉన్న విషయం వారి దృష్టికి తీసుకువచ్చాము. కానీ ఇంతవరకు వారు ఎలాంటి చర్య తీసుకున్నారో తెలియదు. 7వ తరగతి పాసయిన విద్యార్థులు

ఉన్న పాఠశాలలో తమకు సీట్లు దొరుకక చాలా ఆందోళన చెందుతున్నారు. తక్షణం ప్రతి ఉన్నత పాఠశాలలో కొత్తగా తరగతులు ప్రారంభించేందుకు ఆదేశాలు ఇచ్చి కొంత ఆలస్యం అయినా అందరు విద్యార్థులను చేర్చుకోవలసిన పరిస్థితి ఉన్నది. సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ బి. కృష్ణ :- అధ్యక్షా, ఈ సంవత్సరం 7వ తరగతిలో చాలా ఎక్కువ మంది పాస్ అయినందువల్ల 8వ తరగతిలో పరీక్షలకు బాగా రద్దీ ఏర్పడింది, 8వ తరగతిలో సీట్లు పరిమితంగా ఉన్నందువల్ల విద్యార్థులు సీట్లు దొరకక వేచి యుండవలసి వస్తున్నది. ప్రవేశం కోరుతున్న అర్హులైన ప్రతి విద్యార్థిని చేర్చుకోవలసిందని 29-6-78వ తేదీన పాఠశాల విద్యాశాఖ డైరక్టరు ఆదేశాలు జారీ చేశారు. ఆదనపు సెక్షన్లు మంజూరు చేసేందుకు అవకాశమైతే అదనపు ఉద్యోగాలు సృష్టించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా కూడా విద్యా శాఖాధికారులను కోరడం జరిగింది.

(9) Shifting of National Seeds Corporation from Vijayawada to Hyderabad.

(శ్రీ పి. వెంకటరావు :- అధ్యక్షా, అనేక సంవత్సరాలనుంచి ఉన్న నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఆఫీసు విజయవాడనుంచి తరలించాలని ప్రయత్నిస్తున్నారు 2,3 రోజులలో తరలించడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ రాష్ట్రంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారు అనేక విత్తనాలు తయారు చేయించి పండించుకొని రైతుల దగ్గర అనేక రకాల లాభం పొందిది ఆ పొందంతంలో అనేక మంది రైతులు ముందుకు వచ్చిన తరువాత ఇవాళ ఆఫీసు అక్కడ లేకుండా మరొక చోటికి తరలించాలని ఎక్కడైతే ఈ విత్తనాలు పండించడానికి కేంద్రం కాదో ఆ పొంతానికి తరలించాలని, ఈ విత్తనాలు పండించినప్పుడు ఈ వచ్చే లాభాన్ని రైతుకు పోకుండా నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు పోకుండా మధ్యలో కొత్త సంస్థలు వచ్చాయి. ఆ సంస్థల వత్తిడికి లొంగి, వారు చేసే దుర్మార్గాలు అక్కడి రైతులు సాగనివ్వరని, అక్కడినుండి పారిపోయి ఎక్కడో ఆఫీసు పెట్టుకొని మామూలుగా విత్తనాలు సరైన పద్ధతిలో పండించినా కూడా వాటికి సరైన ధర రాకుండా చేసే పర్యత్నాలలో వాళ్ళు ఆఫీసు తరలించాలనే కార్యక్రమంలో ఉన్నారు. ఈ ఆఫీసును తరలించడానికి వీలులేదు. రైతాంగం చాలా తీవ్ర ఆందోళనలో ఉంది. దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని మీరు స్వయంగా మాట్లాడుతారో, ఏమైనా చేస్తారో, ఇది మాత్రం అక్కడ నుండి తరలించబడకుండా చూడాలని కోరుతున్నాను. కావాలంటే అక్కడ వేరే ఆఫీసు పెట్టుకోమనండి. ఈ ఆఫీసును మాత్రం అక్కడనుండి తరలించకుండా మంత్రిగారు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(శ్రీ యడ్లపాటి వెంకట్రావు :— అధ్యక్షా, జాతీయ విత్తనాల కార్పొరేషను కేంద్ర ప్రభుత్వ సంస్థ. ఆ కార్యాలయాన్ని విజయవాడ నుండి హైదరాబాదుకుగాని, మరో ఇతర స్థలానికిగాని మార్చే విషయమై రాష్ట్ర ప్రభుత్వాన్ని

సంప్రదించ లేదు. అయినప్పటికి ఈ విషయం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, పరిశీలించ బడుతుంది. ఇది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రైతాంగానికి సహాయ పడడానికి ఈ సంస్థ 1968 లో విజయవాడలో స్థాపించడం జరిగింది. ఇది రైతాంగానికి అనేక విధాలుగా సేవ చేస్తు వచ్చిన సంస్థ. 1976వ సంవత్సరములో ఆంధ్ర ప్రదేశ్ స్టేటు సీడ్సు కార్పొరేషను నొకదానిని అక్కడ స్థాపించడం జరిగింది. దీంట్లో నేషనల్ సీడ్సు కార్పొరేషను ఒకభాగ స్వామిగా ఉన్నది. అయినప్పటికి ఈ విజయవాడ నేషనల్ సీడ్సు కార్పొరేషను కింద కూరగాయల విత్తనాలు తయారుచేస్తూ, జూట్ పర్యవేక్షణ జరుపుతూ ఉన్నది. అలాగే మన స్టేటు సీడ్సు కార్పొరేషన్ తయారుచేసిన సీడ్ ని అదిఇతర రాష్ట్రాలకు అమ్మడం జరుపుతోంది. మరి రైతులు ఇచ్చినప్పుడు, మరల తిరిగి తీసుకోవానికి విజయవాడ కేంద్రం కూడలిగా ఉంటుందని అందరికి తెలుసు. అక్కడ నుంచి మార్చడం చాలా అసౌకర్యము. అందువల్ల రైతాంగము చాలా ఇబ్బంది పడతారు భాధకు గురవుతారని ఢిల్లీలో అన్నా మల్హోత్రా గారితోను, భానూప్రతాప్ సింగుగారితోనూ నూట్లాడితే ఇది పోలసీ డెసిషను మీరు వ్యవసాయ శాఖామంత్రి బర్నాలగారితో మాట్లాడండి అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం నుండి మార్చకుండా ఉండాలనే చర్యలు తీసుకుంటున్నాము. ఇది కేంద్ర ప్రభుత్వమువారు చేయవలసినది. మావైపు నుండి అది అక్కడ ఉంటేనే బాగా ఉపయోగపడుతుందని భావనలోనే ఉన్నాము.

re: (10) Relief to the cultivators of Guntur district who sustained loss due to "Domakatu" crop disease-

*శ్రీ కొరటల సత్యనారాయణ :— గత రెండు సంవత్సరాలుగా వరుసగా వచ్చిన తుఫానువల్ల రేపల్లె తాలూకాలో పంటలు దెబ్బతిన్నాయి. రెండవ వంతైనా వండుతుందనే ఆశతో ఎకరానికి రు. 700 నుండి రు. 900 వరకు పెట్టుబడిపెట్టి రెండవ పంట వేశారు. మార్చి, ఏప్రిల్ మొదటి వారము వరకు పంట బాగా ఉంది రైతాంగము సంతోషించారు. కాని దోమకాటు తెగులు విపరీతంగావచ్చి మొత్తము 80 వేల ఎకరాలలో దాళవా పంట అంతటికి ఈ తెగులు వ్యాపించింది. ఈ తెగులువల్ల మొత్తము పంట అంతా దెబ్బతింది. ఎకరానికి 2,3 బస్తాలకన్నా ఆ ప్రాంతములో పంట రావడం కష్టము. కొద్ది చోట్ల మాత్రమే వ్యవసాయమునకు పెట్టిన ఖర్చు కూడా రాని పరిస్థితి రైతుకు ఈనాడు వచ్చినది. వరుసగా మూడు పంటలు పోయి రైతాంగము అంతా చాలా ఆందోళన పడుతుంటే ప్రభుత్వము వారు ఒకవైపు వసూళ్ళు ప్రారంభించారు రెండవవైపు రైతుకు మరల వ్యవసాయ తరుణము వచ్చింది. వ్యవసాయము చేయడానికి రైతు చేతిలో ఏమాణికూడా లేదు పరిస్థితి ఏర్పడింది. రైతాంగము బాధపడుతున్నారు. వారు తమఆందోళన వ్యక్తము చేయడానికి 2,3 రోజులు తాలూకా ఆఫీసు ఎదుట ధర్నాజరిపి రేపల్లెపట్టణములో హర్తాల్ జరిగిన సంగతి తమకు తెలుసు, ఈనాడు రైతు తిరిగి మరల వ్యవసాయం పాగించాలంటే ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు కావాలి. ఎకరానికి కనీసం రు.800

రు. 400 అయినా అప్పు ఇవ్వాలి. అలాగే శిస్తు రెమిషన్ అవసరం. వారు ఇవ్వవలసిన అప్పులను వాయిదా వేసి కొత్త అప్పులు ఇవ్వడానికి ఏర్పాట్లుచేయాలి. లేకపోతే ఈ ప్రాంతములో రైతు వ్యవసాయము చేసే స్థితిలో లేడు. రైతు తన రోజువారీ ఖర్చుకుకూడా ఈనాడు చాలా బాధపడుతున్నాడని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎడ్లపాటి వెంకటరావు:— 1977-78 రబీకాలంలో రేపల్లె, బాపట్ల 11.40 a.m
తెనాలి, పొన్నూరు తాలూకాలలో 1,31,262 ఎకరాలలోని దాళ్వా వరిపంట దెబ్బతిన్నది. ఈ విస్తీర్ణంలో, సుమారు 1584 ఎకరాల విస్తీర్ణంలోని పంట హోపర్ బర్న్ను తెగులు మచ్చలవల్ల పూర్తిగా నష్టానికి గురి అయింది. ఎకరానికి సుమారు 7½ క్వింటాళ్ల నష్టం కలుగవచ్చునని అంచనా. రేపల్లె తాలూకాలోని చోడాయ పాలెం, కూచనపూడి ఫిర్కాలలో సుమారు 80,000 ఎకరాల విస్తీర్ణంలో పంటనష్టమైంది. భూమిలో ఉప్పు తేలడంవల్ల ప్రధాను ప్లాంటు హోపరు తెగులువల్ల దిగుబడిలో సగటున 25 శాతం నష్టం ఉంటుందని అంచనా. ఎకరాకు 190 కిలోగ్రాముల పంటనష్టం ఉండవచ్చు. మిగిలిన 99,678 ఎకరాల విస్తీర్ణంలోను, ఎకరా ఒక్కంటికి స్వల్పంగా, అంటే సుమారు 80 కిలోగ్రాముల నష్టం ఉండవచ్చు. శాఖ సకాలంలో చర్య తీసుకోవడం మూలంగా అధిక పంట నష్టం నివారించబడింది. ఆ వివరాలు దిగువ తెలియబడ్డాయి.

1. అంగబలం :- అత్యవసర సస్యరక్షణ చర్యలు చేపట్టటానికై 120 సస్యరక్షణ దళాలు పంటనష్టం సంభవించిన ప్రాంతాలకు పంపడం, వాటిని తగు కృషి చేసేటట్లు పనిలో ఉంచటం జరిగింది.

2. చేతి డస్టర్లతోపాటు, చేతితోను, విద్యుచ్ఛక్తితోను పనిచేసే 1885 స్ప్రేయర్లను వినియోగించడం జరిగింది.

3. 950 మెట్రిక్ టన్నుల 10 శాతం, బి. హెచ్. సి. 190 మెట్రిక్ టన్నుల ఇతర సస్యరక్షణ రసాయనాలు ఉపయోగింప బడ్డాయి.

4. నష్టపడిన రైతులకు 50 శాతం సబ్సిడీ ప్రాతిపదికపై సస్యరక్షణ రసాయనాలు సరఫరాచేయటానికై రూ. 6 5 లక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

వ్యవసాయ కార్యకలాపాల కోసం, 1978 ఖరీఫ్ కాలంలో, రేపల్లె తాలూకాతో సహా గుంటూరు జిల్లాలోని రైతులకు సహాయం చేసేందుకు ఈ క్రింద సహాయక చర్యలు తీసుకోబడ్డాయి.

(1) నష్టం చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీ ప్రాతిపదికపై సస్యరక్షణ రసాయనాలు సరఫరాచేయటానికిగాను రూ. 6.5 లక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరుచేసింది.

(2) ఖరీఫ్ కాలానికి మొత్తం రాష్ట్రానికంతా కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన 9 కోట్ల రూపాయిల సహాయంలోను వ్యవసాయ అవసరాల కోసంగాను మొత్తం స్వల్పకాలిక రుణాలను రైతులకు మంజూరు చేయటానికై

గుంటూరు జిల్లాలో రూ. 112.4 లక్షల మొత్తం విడుదలచేయబడింది, ఆదనపు మొత్తాలు అవసరమయినట్లయితే. వాటినికూడ విడుదలచేయటం జరిగింది. దానికి తోడు సహకార బ్యాంకులు కూడ పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చాయి. నేను ఇటీవలే గుంటూరు జిల్లా సందర్శించి, స్థానిక బ్యాంకుల ప్రతినిధులతో సమావేశం జరిపాను. పెద్ద ఎత్తులో రుణాలు ఇస్తామని వారు వాగ్దానం చేశారు.

(3) గుంటూరు జిల్లాలోని రైతులకు స్వల్పకాలిక రుణాలుగా మంజూరు చేయబడిన రూ. 2.10 కోట్ల మొత్తం మధ్యకాలిక రుణాలుగా మార్చబడింది.

(4) ఒకకోటి రూపాయల మూడు సంవత్సరాల మధ్యకాలిక రుణాన్ని సహకార బ్యాంకులు 5 సంవత్సరాల మధ్యకాలిక రుణంగా కూడ మార్చాయి.

(5) అవసరమయిన విత్తనాలు కొనుగోలుచేయబడ్డాయి. వాటిని పంపి చేయటం దాదాపు పూర్తిఅయింది. 276 టన్నుల విత్తనాల వడ్లు రైతులకు సరఫరా చెయబడ్డాయి. రైతులకు స్థానిక మసూరి విత్తనాలు సరఫరా చేయటానికి కూడ ఏర్పాట్లు చేయబడ్డాయి. అవసరమయిన మొత్తాల్లో రసాయనిక ఎరువులు, చీడల మందులు సరఫరాచేయటానికి కూడ ఏర్పాట్లు చేయటం జరిగింది.

(6) అవసరంలో ఉన్న రైతులకు వరినారు సరఫరా చేయటానికి 200 ఎకరాలలో వ్యవసాయ శాఖ సామూహిక నారు మళ్లు పెంచింది.

గౌరవసభ్యులు లాండు రెవెన్యూ గురించి కూడా చెప్పారు. దానిగురించిన నేనిప్పుడే మాట్లాడడం జరిగింది. మరి దీని విషయంలో కూడా పీకైనంతవరకు సహాయము చేయలనే ధోరణిలో ఉన్నాము.

(శ్రీ) సి. హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— 38 ఇ క్రింద ఇచ్చాను. ఈ సమస్య మీద హైకోర్టు జడ్జిమెంటు వచ్చింది, అది మరల తిరిగి రావడానికి అవకాశంలేదని ఇప్పుడే పెట్టించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రెవెన్యూ మంత్రిగారు వచ్చాక మాట్లాడుదురు గాని

(శ్రీ) సి. హెచ్. విఠల్ రెడ్డి :- రెవెన్యూ మంత్రిగారికి సంబంధించినది కాదు. మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకాలో ఒక హరిజన వ్యక్తి పైన భూస్వాములు.....

మిస్టర్ స్పీకర్ :— తరువాత రెయిజ్ చేస్తానని మీరు ఒప్పుకున్నారు కదా.

(11) Suggestion to pay Loans to Agriculturists of Cyclone affected areas. in Cash, instead of Payment in the shape of Fertilizers

(శ్రీ) యమ్. నారాయణ రావు (పరుచూరు) :- అధ్యక్షా. మనది వ్యవసాయ దేశము. మరి రైతు, కూలి లేదనే ప్రబుద్ధులు లేదని మనము చెప్పుకుంటూ ఉన్నాము. కాని ఈ మధ్య వచ్చిన తుఫానుల వల్ల అన్ని పైరులు పోయి

బ్యాంకులు అప్పు ఇస్తేనే కాని మరల వ్యవసాయము చేయడం కష్టం అనుకునే పరిస్థితిలో బ్యాంకుల వారు రైతులకు ఎరువులు ఇస్తాము, డబ్బు ఇవ్వము అంటున్నారు. ఒక్క ఎరువుల ఇచ్చినందు వల్ల వ్యవసాయము జరగదని మనవి చేస్తున్నాను. ఎందువల్లనంటే వ్యవసాయ ఖర్చులో ఒక దుక్కి దున్నడానికి, ప్రతి పంట కానివ్వండి; మిరప కానివ్వండి, లేకపోతే పొగాకు కానివ్వండి, ఏ మెట్ట పంట కయినా సరే, రు. 70 అవుతుంది ఆ లెక్కంగా 4 సార్లు దున్నవలసిన ఆవసరం ఉంది. అయిదు ఎకరాలు ఉన్న రైతుకు నాలుగు సార్లు దుక్కి అంటే ఒక్క ఎకరానికే రు. 280 అవుతుంది. అదే మాదిరిగా పరిత్తి విత్తనాలు మంచివి కొనుకోవలంటే రు. 200 లేక రు. 300 విత్తనాలకు ఖర్చవుతుంది. అలాగే పురుగు మందులకు కనీసం రు. 500, రు. 600 పెట్టుకోవాలి. బ్యాంకు వారు ఎకరానికి 1000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా ఎరువుల రూపంలోనే ఇస్తాము అంటున్నారు. అది అన్యాయము. ఒక వేళ ఎరువులు ఇచ్చినా రైతు మరల వాటిని తక్కువ ఖరీదుకు ఎరువుల దుకాణములోనే ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఈ విధంగా బ్లాక్ మార్కెటింగు కూడా జరగడానికి అవకాశం కలుగుతుంది. అందువల్ల అటువంటి ప్రమాదము జరగకుండా ఉండడానికి రైతుకు డబ్బు ఇప్పించే ఏర్పాటు చేయాలి. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో న్యాయం ఆలోచించి రైతుకు డబ్బు మాత్రమే ఇప్పించాలి. ఇది వరకు కూడా డబ్బు ఇప్పించారు. కాబట్టి రైతులకు బ్యాంకుల ద్వారా డబ్బు మాత్రమే ఇప్పించాలని
11-50 a.m. తమ ద్వారా మనవి చేస్తున్నాను. కమర్షియల్ బ్యాంక్స్ పరిస్థితి ఆ విధంగా వుంది. మన సెంట్రల్ బ్యాంకు వారు ఆయిదెకరాలున్న రైతుకు యింతకు ముందు ఆరు వేల రు.లు యిచ్చారు. ఆరువేలు అంటే ప్రభుత్వం నిర్ణయించిన భూమి మార్కెట్ వాల్యూ 2500 రు.లు అయితే, దానికి బ్యాంకు వారు యిచ్చినది 1250 రు.ల చొప్పున అయిదెకరాలున్న రైతుకు ఆ ప్రకారంగా ఆయిదారువేల వరకు యిచ్చారు. ఇప్పుడు ఆవిధంగా యివ్వవలసిన అవసరం లేదని చెబుతున్నారు బ్యాంకు వారు. ఒక ప్రక్కన చిన్న రైతుకు సహాయం చేస్తామని మనం చెబుతున్నాం, వారొక ప్రక్కన వారికి ఒక్క నయాపైసా కూడా రాని పరిస్థితి ఏర్పడుతున్నది ప్రభుత్వం వారు ఈ మధ్య ఒక జి.ఓ. యిస్యూ చేసి దీని కొరకు రైతులను రెండు వేలు కట్టమన్నారు. రైతులు తలకాకట్టు పెట్టి తెచ్చి రెండు వేలు కట్టారు, ఆరు వేలు వస్తాయనే నమ్మకముతో, అందువలన ఆ విధంగా గనుక యిప్పుడు యివ్వకపోయినట్లయితే అయిదెకరాలున్న రైతేగాదు ఏ రైతు కూడా వ్యవసాయం చేయ లేడని మనవి చేస్తున్నాను.

పోతే యింక పొగాకు విషయం వుంది .ఐ.ఎల్ టి.డి కంపెనీ వారు మాకు బాండ్స్ యిచ్చారు. వారి బాండ్సు అంటే చాలా నమ్మకమైనవని ప్రజలు నమ్మారు, అట్లాగే పొగాకు వేస్తున్నారు. ప్రతి సంవత్సరం పొగాకు కొంటున్నారు. కాని, యీ సంవత్సరం మేము పొగాకు కొనం అని చెప్పారు. ఈ పరిస్థితిలో రైతులు చిలకలూరిపేట, పర్చూరులలో యాజిటేట్ చేపారు ఇది చాలా ముఖ్యమైన

విషయం. తరువాత ఇందులో మన దేశాన్ని మోసం చేసే ప్రయత్నమొకటి జరుగుతున్నది. వారు ఇక్కడ వర్జీనియా పొగాకును కొని వైట్ క్లర్లీగా విదేశాలకు అమ్మేతున్నారు, ఇది దేశాన్ని మోసం చేసే విషయం ఈ పరిస్థితిని దృష్టిలోకి తీసుకుని, అక్కడ రైతులకు న్యాయం చేకూర్చడానికి, యిటువంటి పద్ధతులను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రయోజనం లేదు. ఈ రైతులవద్ద వున్నపొగాకును కోనిపించాలని, యీ పద్ధతులను ఆపాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వై. వెంకటాద్రి:—అధ్యక్షా, గౌరవసభ్యులు అవేదనతో చాలా విషయాలు చెప్పారు, సమయం తక్కువగావున్నది కాబట్టి నేను వారు లెయిజ్ చేసిన విషయాలకు క్లుప్తంగా సమాధానం చెబుతాను.

మొత్తం రుణంలో వస్తు రూపంలో యిచ్చే అప్పు 75 శాతం వుండాలని బ్యాంకులు కోరుతున్నాయి. ఒక్కొక్క ఎకరాలో పంటను సాగు చేసే విషయంలో సాంకేతిక బృందం సూచించిన ప్రతిపాదనల మేరకు, సహకార కేంద్ర బ్యాంకులు, సీజనల్ సేద్యపు పనుల నిమిత్తం సమకూర్చి అప్పులు కొంత నగదు రూపంలోను కొంత వస్తు రూపంలోను వుంటున్నాయి. వస్తురూపేణా సమకూర్చే అప్పులో రసాయనికపు ఎరువులు చీడ మందులు, పురుగు మందులు వున్నాయి. దినిని 'బి' రకం రుణం అని కూడా అంటారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు 31-1-76, 18-4-76 తేదీలలో జారీ చేసిన సర్క్యులర్లలో, వస్తు రుపంగా యిచ్చే అప్పులో, ఎరువులు, పురుగు మందులేగాకుండా, యీ క్రింది పదార్థాల వెల కూడా చేరివుంటాయని వివరించ బడింది. పెరుసెనగపిట్టు, ఎముకల పొడివంటి సేంద్రీయ ఎరువుల వెల, ముడి చమురు, గ్రీజు ఖర్చులు, విద్యుచ్ఛక్తి చార్జీలు, విత్తనాలు, కలుపు నాశనపు మందులు మున్నగువాటి ఖరీదు అందులో చేరి వుంటాయి.

మామూలుగా ఖరీపుకాలంతో యిచ్చే అప్పులో 26 శాతం రబీకాలంలో యిచ్చే అప్పులో 40 శాతం వస్తురూపంలో వుంటుంది. అంతేగాని వాయిదా కిస్తీనాలలో పేర్కొన్నట్లుగా రైతులకు సమకూర్చే అప్పులో 75 శాతం ధన రూపంగా ఎక్కడా యివ్వటంలేదు. వస్తురూపంలో యివ్వదగు శాల్తీలు ఎక్కువగావున్న దృష్ట్యా, 25 శాతం అనేది ఎక్కువగా తలంచనవసరం లేదు.

సభ్యులు భూమి విలువ గురించి చెప్పారు. రిజర్వు బ్యాంకు మూల ధనంగా మార్చదగిన భూముల సాలుసరి రాబడిని దృష్టిలో వుంచుకుని వాటివిలువ కట్టాలని సలహా యిచ్చింది. రిజర్వు బ్యాంకు యొక్క యీ సలహాను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంక్ లిమిటెడ్ సహకార సంఘాల రిజిస్ట్రారును సంప్రదించి ప్రభుత్వం యీలోపుగా భూమిని అభివృద్ధి చేసిన తరువాత దాని నికర ఆదాయానికి 8 నుంచి 10 రెట్లు చొప్పున దాని విలువను నిర్ణయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు రిజర్వు బ్యాంకు సూచించిన కార్యవిధానాన్ని అనుసరించింది

ఇంక, ఐ.ఎల్.టి.డి వారు కొనడం లేదని చెప్పారు, వర్జీనియాను కొని వైట్ బెర్లీగా అమ్ముతున్నారు, రైతులు చాలా డిస్ట్రెస్డ్ సేల్స్ చేసే పరిస్థితి తీసుకు వస్తున్నారని చెప్పారు, దానిపై యీ మధ్యనే ఐ.ఎల్.టి.డి వారిని పిలిపించి నిల్వ సరుకును తర్వగా కొనాలని వారికి ఆదేశాలు యివ్వడం జరిగింది అని మనవిచేస్తున్నాను.

BUSINESS OF THE HOUSE.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు సమయం 12 కావస్తున్నది. ఇంకా కాలెటన్ షన్స్ వున్నాయి, వన్ అవర్ నానఫిషియల్ రిజల్యూషన్ వుంది, భార్గవ కమిషన్ గురించి వుంది, ఈ పన్నెండు కాలెటన్షన్స్ పూర్తి కావాలంటే తక్కిన బిజినెస్ ఏమీ పూర్తి కాదు, కనుక ఏమీ విషయం తీసుకుందామనే నేను సభకు వదలి పెడుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇంకొక అర్ధగంట ఎక్కువసేపు కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్ :- ఒక రోజంతా కూర్చున్నా అవి పూర్తికావు.

శ్రీ పూలసుబ్బయ్య :—సి యంత్రీం కూడా కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్ :—అది బిజినెస్ అడ్వయజరీ కమిటీలో నిర్ణయించాలి.

12.00 noon

శ్రీ పి. సుందరయ్య :—ఇక్కడ సభానాయకులు లేరు, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తేల్చాలి అనుకున్నా—అసలు యిక్కడ అనుకోనివిధంగా కార్యక్రమం వస్తున్నదికాబట్టి అది కూడా లాభం లేదు, రెవిన్యూ మంత్రిగారు కూడా లేరు నానఫిషియల్ రిజల్యూషన్ వెంటనే తీసుకుందామన్నా. అందుచేత నేను ఏమి సూచన చేయగలను.

శ్రీ జి. రాజారాం:—రెవిన్యూ మంత్రిగారు లేకపోయినా, మేముపున్నాం వార్తిసుకుంటాం.

శ్రీ పి. సుందరయ్య :—రెండున్నర వరకు కూర్చోవడానికి, మాకు అభ్యంతరం లేదు, మీరు ఒప్పుకోవాలి, సభానాయకులు ఒప్పుకోవాలి. మీరు నిర్ణయించండి. రెండున్నరవరకు కూర్చువడానికి మాకు అభ్యంతరు లేదు.

మిస్టర్ స్పీకర్ :—అది హౌస్ నిర్ణయించాలి.

శ్రీ జి. లచ్చన్న :—ఆ విధంగా చేద్దామని తాము సలహా యిస్తే అంతా ఒప్పుకుంటారు.

శ్రీ పి. గంగారెడ్డి :—సాయంత్రీం కూర్చువడానికి వీలుండదు. కౌన్సిల్ మీట్ అవుతున్నది.

మిస్టర్ స్పీకర్ :—సాయంత్రీం కాకపోతే ఇప్పుడు రెండున్నరవరకు కూర్చోవడానికి ఎవరికయినా అభ్యంతరం వుందా?

శ్రీ జి. రాజారాం :—మీరు ఆదేశిస్తే మేము కూర్చోవడానికి సిద్ధంగా వున్నాం.

శ్రీ భాట్టం శ్రీరామమార్తి :—తమంతటతాము ఇదివరకు రెండున్నర వరకు పొడిగించిన వుదంతం వుంది.

మిస్టర్ స్పీకర్ :—అవతల హౌస్ కూడా మీట్ అవుతున్నది కాబట్టి నేను ఆర్ బిట్రరీగా చెప్పడానికి వీలుండదు. సరే, రెండున్నవరకు కూర్చుందాము. అప్పుడు కాలెటన్ షన్స్ తీసుకుందాము.

(శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, రూల్ 329 క్రింద నేను మొన్న ఒక నోటీసు యిచ్చాను. మెదక్ జిల్లా నరసపూర్ తాలూకా గోడుపల్లి లో హరిజనులపైన పోపుల మల్లయ్య యింకా యితరులపైన స్థానికభూస్వాములైన మల్లారెడ్డి, దశరధ రెడ్డి అనేవారు దాడి చేశారు. ఆ దాడి ఫలితంగా మల్లయ్య రెక్క విరిగి పోయింది. గాంధి హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ స్థితి వున్నది కాబట్టి దీనికి వ్యతిరేకమైన చర్యలు తీసుకోవాలని హోమ్ మినిస్టర్ గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—నేను వారికి పంపిస్తాను. వారు రిప్లయి యిస్తారు.

CALLING ATTENTIONS TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE (Contd)

re: (2) Construction of road between Kalaepalli and Vogguvaripalli, Chittoor.

(Mr. Deputy Speaker in the Chair.)

పంచాయతిరాజ్ శాఖమంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి) :—కాలేపల్లి మరో 8 గ్రామాలకు గల రోడ్డు 1971లో రు. 12,688 ఖర్చుతో ప్రత్యేక గ్రామీణ ఉపాధి కార్యక్రమం క్రింద వేయబడింది. శ్రీ సాంబయ్య, కాలేపల్లి హరిజన వాడకు చెందిన మరో వ్యక్తి రోడ్డుకు ఇరు వైపుల 5 అడుగుల స్థలం ఆక్రమించ కొని ఒక ప్రహరి గోడ నిర్మించారు. ఇప్పుడు ఆ రోడ్డు వెడల్పు హరిజన వాడ లోని ఆ ప్రదేశం వద్ద 8 అడుగులకు తగ్గిపోయింది. ఆ దురాక్రమణను తొలగించడానికి తహశీల్దారు చర్య తీసుకున్నారు. శ్రీ సాంబయ్య జిల్లా మున్సిబు మేజిస్ట్రేటు కోర్టుకు వెళ్లి, తహశీల్దారు తదుపరి చర్య తీసుకోకుండా ఇంజక్షను ఆర్డరు తెచ్చారు. కోర్టు ఒక కమీషనరును నియమించింది. ఆయన ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని మున్సిఫ్ మేజిస్ట్రేటు తన తొలి ఉత్తరువును ఇంజక్షనును ఉపసంహరించారు. అప్పుడు శ్రీ సాంబయ్య మాన్య శ్రీ సాఘింక సంక్షేమ మంత్రి గారికి ఒక అర్జీ దాఖలు చేసుకొన్నారు. దానిపై ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వారి 18-5-1978 నాటి 2502/సి/78-1, నెంబరు మెమోలో స్టే మంజరు చేసి, రికార్డుతో సహా వివరమైన నివేదికను పంప వలసిందని కలెక్టరును కోరడం జరిగింది. వారి నివేదిక రావలసి ఉన్నది. ప్రత్యేక కార్యక్రమం క్రిందివేసిన రోడ్డును శ్రీ సాంబయ్య దురాక్రమణ గావించినట్లు నివేదించబడింది. ఆ స్థలం ఒక పట్టాదారుకు చెందినట్టి పట్టా భూమి. నోటి మాటద్వారా అతని సమ్మతితీసుకొని ఆ పట్టా భూమిగుండా 1971లో ఆ రోడ్డు వేయబడింది. రెవిన్యూ రికార్డులలో అది బండ్ల బాటగా నమోదు అయి ఉంది. తొలగింపు ప్రహరి గోడకు మాత్రమే సంబంధించినది. ఇల్లు గాని, గుడిసె గాని పడగొట్టి ప్రవక్తి లేదు

(శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు):—ఈ రోడ్డు 1971లో నిర్మించారు అని మంత్రిగారు చెపుతున్నారు. ఆ రోడ్డులో యిదివరకు బస్ పోతున్నది. 8 ఆడుగులు మాత్రం వదలి ఆక్రమించుకోవడం, యిళ్లు కట్టుకోవడం జరిగింది. కోర్టుకుపోయి యింజక్షన్ ఆర్డరు తీసుకొన్నప్పుడు ఆ యిళ్లును పడగొట్టాలని మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆర్డరు చేయడం జరిగింది. ఆ ఆర్డరు మీద తాసిల్దారుగారు ఒక రోజు అక్కడకు వెళ్లడం జరిగింది. ఎందుకో పడగొట్టకుండా తిరిగి రావడం జరిగింది. మంత్రిగారు దగ్గర నుంచి స్టే ఆర్డరు తెచ్చుకోవడం జరిగింది. ఆ రోడ్డుకు సంబంధమైన విషయాలు కోర్టులో ఉన్నప్పుడు ఆ విషయం మీద మంత్రిగారు స్టే యివ్వడం న్యాయమా? అది కోర్టు ధిక్కరణ క్రిందకు రాదా?

(శ్రీ ఎమ్. భాగా రెడ్డి:—ఆఫీసర్స్ కలెక్టరుగారితో మాట్లాడినారు రిపోర్ట్ పంపమన్నారు. రిపోర్ట్ వచ్చిన తరువాత స్టే వెకేట్ చేస్తాము.

(శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:—కోర్టులో ఉన్న విషయం మీద స్టే జారీ చేయడం కోర్టు ధిక్కరణ అవుతుందా కాదా?

(శ్రీ ఎమ్. భాగా రెడ్డి:—ఆ విషయం ఆ మంత్రిగారికి తెలియకపోవచ్చు.

(శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:—కోర్టులో వాయిదాలు వేస్తున్నారు. విచారణ జరుగుతున్నది. దానిమీద మంత్రిగారు స్టే ఇచ్చారంటే అది కోర్టు ధిక్కరణ అవుతుందా కాదా?

(శ్రీ ఎమ్. భాగా రెడ్డి:—కోర్టు నుంచి ఏ ఆర్డరు వేసినది మంత్రిగారికి తెలియక పోవచ్చు.

(శ్రీ కె. రాజారాం:—కోర్టు యొక్క ఆర్డరును ఉల్లంఘిస్తే అది కంటెంప్ట్ ఆఫ్ ది కోర్టు అవుతుంది. కోర్టు నుంచి ఏ ఆర్డరులేకుండానే గవర్నమెంటుకు అధికారం వున్నది.

(శ్రీ ఎన్. పి వెంకటేశ్వర చౌదరి:—కోర్టులో యిళ్లు తొలిగించమని ఆర్డరు వేయడం తాసిల్దారుగారు అక్కడకు వెళ్లడం జరిగింది. అది మీరు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

re: (3) Defective Drainage System in the Old city.

*(శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, 1921లో తలపెట్టబడింది. 1931లో పూర్తి చేయబడింది. మొట్టమొదట 4.68 లక్షల జనాభాకు, 88 చ.మైళ్లకు తలపెట్టబడింది ఇప్పుడు 22 లక్షల జనాభా ఉన్నారు. జంట నగరాలు 72 చ.మైళ్లు దాకా విస్తరించబడి వున్నది 40 పర్సంట్‌కు మాత్రమే మురుగు పారుదల పథకం విస్తరించబడి వున్నది. భూగర్భ మురుగుదల బాగునే తకు హైదరాబాద్ మునిసిపల్ సంస్థ సర్వే పని చేపట్టింది. ఇందుకుగాను రెండు డివిజన్స్ ఏర్పాడ్డాయి. ఇప్పుడు 89 కోట్ల రూపాయలకు ప్రాథమిక అంచనాలు తయారు చేసినారు. పాత నగరంలో చేర్చి మురుగుపారుదల పథకాన్ని నూతన పద్ధతిలో రూపొందించడానికి సమగ్రమైన సర్వే యిదివరకే చేపట్టబడింది. సర్వే

ముగిసిన తరువాత వివరమైన అంచానాలు తయారు చేయబడతాయి. విధులు అందుబాటులో ఉంటే పనులు చేపట్టబడతాయి, అవసరమైన చోట్ల మురుగు నీటి కాలువలు బాగు చేస్తే పని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టింది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో పాత నగరంలో మురుగు పారుదల పనులకు 18 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినాయి అంతే కాకుండా పాత నగరం కోసం ఒక పెద్ద తురహా పథకం చేపట్టింది. ఇందుకుగాను 80 లక్షల రూపాయలు వ్యయం కావలదు. పాత నగరంలో మురుగు పారుదల పనులు మెరుగు పరచే నిమిత్తం కార్పొరేషన్ బడ్జట్‌లో 25 లక్షల రూపాయలు కేటాయించబడినవి. వర్షాకాలంలో వచ్చే ఫిర్యాదులు హాజరుకావడం కురకు. కాలువలలోని అడ్డం తీయడానికి సిబ్బంది నియమించబడ్డారు. మురుగు సమస్యలపై ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని వెంటనే బాగు చేసెందుకు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసినది. అంతే కాకుండా ప్రజలకు తోడ్పడేందుకు కార్పొరేషన్ సెంట్రల్ ఎమర్జన్సీ స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేసినది.

شری باقر آغا (یاقوت پورہ) -- مسٹر اسپیکر - سب سے پہلے بلدیہ کے گزشتہ سال کے موازنہ کے تعلق سے مجھے کچھ کہنا ہے - جہاں تک مجھے علم ہے ایک کروڑ چالیس لاکھ روپیہ کی رقم کا بجٹ تعمیرات کیلئے منظور ہوا ہے - اس رقم میں سے ابھی تک صرف چالیس لاکھ روپیے خرچ کئے ہیں اور ایک کروڑ روپیے کی رقم لاپس ہوچکی ہے - اب جبکہ ایک کروڑ روپیے کی رقم لاپس ہوئی ہے یہ تمام چیزیں عہدیداروں کی کاہلی عدم دلچسپی اور سستی کے بناء پر ہوی ہیں - پھر ان ہی عہدداروں کے تحت ایسی اسکیمات رکھنا عوام کیلئے نقصان اور پریشانی کے سوا اور کچھ نہیں ہوسکتا اس مسئلہ پر غور کریں-

مسلم امپروومنٹ اسکیمات کے تعلق سے مجھے معلوم ہوا ہیکہ حکومت کی طرف سے کافی رقم منظور ہوی ہے - پھر بھی اسکیمات ان ہی عہدیداروں اور اسی سکشن کے تحت رکھی جائیگی - اس سے پہلے یہی عہدیداروں اور اسی سیکشن کی وجہ سے رقم لاپس ہو چکی ہے تجویز ہیکہ ان اسکیمات کو ان عہدیداروں کے تحت سے نکال کر پراجکٹ سرکل کے تحت دیاجائے تو مسلم امپروومنٹ کا مقصد پورا ہو سکتا ہے -

دوسری چیز یہ ہیکہ حال ہی میں سالار جنگ برج کے کام کا افتتاح عمل میں آیا ہے - اور اسکے سلسلہ میں تین ٹینڈرس حکومت کے زیر غور ہیں - میرا خیال ہیکہ ان ٹنڈرس سے جوبھی مناسب سمجھے جلد سے جلد دے دیا جائے تاکہ کام شروع ہوسکے - ان ہی ٹینڈرس کی غلطیوں کی وجہ سے کئی تعمیری کام رک گئے ہیں - جب کبھی ٹنڈرس کال کرتے ہیں تو آرڈرس جلد نہیں دئے جاتے ہیں ان باتوں پر غور کیا جائے - اور حکومت بے روزگار انجینیرس کو تعمیری اسکیمات میں تقرر کیا جائے -

میری گزارش یہ ہیکہ متعلقہ منسٹر صاحب میرے ساتھ پرانے شہر کی طرف چل کر دیکھیں تو معلوم ہوگا کہ پرانے شہر کی موریاں گڑوں کے مانند پھیلی ہوی ہیں جسکی وجہ سے چاروں طرف بیماریاں پھیلتی جارہی ہیں ۔ اور بلدیہ کے عہدیداروں کو ذرا بھی احساس نہیں ہوتا ۔ اگر ان لوگوں کو پرانے شہر کی جھونپڑیوں میں لاکر بسایا جائے تو انکو احساس ہوگا کہ غریبی کیا ہوتی ہے ۔ اور وہاں موریوں سے زندگی کا کیا رنگ ہوتا ہے ان تمام چزوں سے واقف ہو جائینگے ۔ شکریہ ۔

شری امان اللہ خان (چندراین گٹہ) ۔۔ مسٹر اسپیکر صاحب ۔ پرانے شہر میں ڈرینج اور سڑکوں کے یعلق سے منسٹر صاحب نے ابھی بلدی عہدیداروں کی بنائی ہوی رپورٹ کے لحاظ سے بتایا ہیکہ ۳۹ لاکھ روپیے کی رقم صرف کئے ہیں اور دوسرے تعلق سے نہ صرف کی گئی رقم کا ذکر ہی نہیں ہے

محکمہ بلدیہ اور متعلقہ ڈرینج سیکشن سارے کے سارے پرانے شہر میں کام نہیں کررہے ہیں ۔ خصوصاً پراجکٹ ایریا کے تحت، مسلم انسرومنٹ کے تحت اور پرانے شہر کے تعلق سے کسی کا بھی ذکر نہیں کیا گیا ہے ۔ آج کے دو میں متعلقہ منسٹر صاحب ہمارے ساتھ پرانے شہر کا دورہ کریں تو معلوم ہوگا کہ پرانے شہر کے لوگ کسطرح سے بستے ہیں ۔ میں خصوصاً آپ سے التجا کرونگا کہ آپ اور ہم پرانے شہر کے ایک حصہ کی نمائندگی کرتے ہیں ۔اس لحاظ سے منسٹر صاحب شخصی طور پر پرانے شہر کا دورہ کریں تو مناسب ہوگا محکمہ بلدیہ کے سارے کے سارے اعہدیدار نا اہل ہیں ۔ وہ سمجھتے ہیں ۔ کہ منسٹر صاحب کو رپورٹ دینا اور پڑھوانا صرف انکا کام ہے ۔ جیسا کہ مشہور مثال ہیکہ بلدیہ کھایا پیا چل دیا ۔ اس لحاظ سے پرانے شہر میں گھروں کے بازو سے ڈرینج نہ ہونیکی وجہ سے موریوں کا گندہ پانی بہتے رہتا ہے جسکی وجہ سے بچوں کی صحت تباہ و برباد ہورہی ہے اور بچوں کی زندگی خطرہ میں پڑجاتی ہے ۔ بارش کا موسم شروع ہوچکا ہے نالے بہہ رہے ہیں ۔ بلدیہ کے عہدیداروں کو بار بار ٹیلی فون کرتے ہیں کہ ڈرینج اور موریوں کی درستگی کیلئے آپ ہمارے ساتھ آئیے لیکن وہ ملتے ہی نہیں وہ تاناشا ہی کا دور سمجھتے ہیں اگر وہ ٹیلی فون پر ملتے ہیں تو عذر کرتے ہیں کہ ہم فلاں فلاں مقامات پر مصروف ہیں اور بلدیہ عہدیدار جھوٹی رپورٹ پیش کرتے ہیں ۔

ان تمام چیزوں پر توجہ دی جائے اور متعلقہ منسٹر صاحب سے ریکوسٹ کرتے ہوں کہ وہ فوری پرانے شہر کا دورہ کریں اور پرانے شہر کے حالات سے بخوبی واقف ہوجائیں ۔ شکریہ

(శ్రీ వి. నాగేశ్వరరావు :— పాత నగరానికి ఎలాట్ ఐన డబ్బు ఒక్క డైరీనేజి కోసమే కాదు. అన్ని పనులు కోసం ఎలాట్ ఐనది. గౌరవ సభ్యులు సూచించిన ప్రకారం అన్ని విషయాలు సక్రమంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రి గారు స్వయంగా రావాలని చూడాలని వారు అంటున్నారు. నేనూ వెల్‌కం చేస్తున్నాను.

re: (4) Non filling of Vacant posts of Teachers in Nellore District

(శ్రీ వి. నాగేశ్వరరావు: — అట్లాగే.

పార్లమెంటరి సెక్రటరి (శ్రీ బి. కృష్ణ) :— నెల్లూరు జిల్లాలో. జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల నిర్వహణ కిందఁ పాఠశాలలో భర్తీ చేయవలసి వున్న ఖాళీలు 120దాకా ఉన్నాయని, జిల్లాపరిషత్తు పంపిన సమాచారం ద్వారా తెలిసింది. వీటిలో 33 ఖాళీలు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాలల్లోనూ, 87ఖాళీలు పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాలల్లోను ఉన్నాయి. ఈ 120 ఖాళీలలో.48 షెడ్యూల్సు కులాలవారికి, 29 షెడ్యూల్సు తెగలవారికి మిగిలిన 43 ఇతరులకు ప్రత్యేకింప బడ్డాయి.

ఖాళీలు భర్తీ చేయకపోవటానికి ప్రధాన కారణాలు ఏవంటే :

(1) షెడ్యూల్సు కులాలు. షెడ్యూల్సు తెగల వారికి ప్రత్యేకింపబడిన ఖాళీలకు ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలలో అభ్యర్థులు దొరకటం లేదు.

(2) 28-11-77 తేదీగల విద్యాశాఖ మిస్. నెం. 1089 జి. ఓ ప్రకారం, 30 ఏండ్లు కంటే తక్కువ వయస్సుగల ఉన్న అభ్యర్థులు, ఎంప్లాయి. మెంటు ఎక్సేంజీలలో లభ్యం కావడం లేదు. అయితే 31.3.78 తేదీగల విద్యా శాఖ మిస్ నెం. 494 జి.ఓ. లో పై ఉత్తర్వులు రద్దు అయినవి. ఖాళీలను భర్తీ చేయటానికి చర్యలు తీసుకొనబడుతున్నాయి.

ఎక్కువ మంది ఉపాధ్యాయులు వుంటే పాఠశాలల నుండి కొంతమందిని ఒదిలి చేయటం ద్వారా ఉపాధ్యాయులు లేని కారణంగా మూసివేయ బడిన ఒకే ఉపాధ్యాయుడు వుండే తొమ్మిది పాఠశాలలను తొందరలోనే తిరిగి తెరవాలని సంకల్పించ బడింది.

పై పరిస్థితుల దృష్ట్యా, తొందరలో ఖాళీలను భర్తీచేసి, తగినంత బోధనా సిబ్బందితో పాఠశాలలు పనిచేసేటట్లు చూడాలని జిల్లా విద్యాధికార్లకు, జిల్లాపరిషత్తు కార్యదర్శికి ఆదేశాలు జారి అయ్యాయి.

(శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రావూరు) :— వారు చెప్పింది సెకండరీ గ్రేడు టీచర్లకు సంబంధించి కావచ్చును. ఇది నిజానికి రాష్ట్ర వ్యాపి తంగా ఉన్నసమస్య. రిజర్వేషన్లు దృష్టిలో పెట్టుకుంటే గ్రామాలలో విద్యాబోధన జరిగేట్లు లేదు. అనేక సింగిల్ టీచర్ స్కూల్స్ టీచరు లేకుండా ఉన్నాయి అంటే అవి నడవడం లేదన్నమాట. అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లోను హింది పండిట్సు కొరత ఉంది. హిందీలో పాఠ్య గ్రంథాలుంటాయి, పరీక్ష ఉంటుంది

పిల్లలు ఎట్లా వ్రాయగలుగుతారు? ఈ ఖాళీలను భర్తీ చేయకపోతే విద్య విషయంలో పల్లెటూళ్లను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. రిజర్వేషన్సు విషయమై తరువాత సర్దుబాటు చేసుకోవచ్చు. మొదట ఈ వేకెన్సీలను భర్తీ చేయవలసిన అగత్యం ఉంది దీనికి ఏదైనా ప్రత్యామ్నాయమైన ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్ వెంకయ్య నాయుడు :— ఒక్క నెల్లూరు జిల్లాలోనే 104 ఖాళీలున్నాయి గత ఎన్నికలైన తరువాత ముందు స్కూల్స్ తెరిపించండి అని మమ్మల్ని అడిగారు ఒక ఉదయగిరి పంచాయతీ సమితిలో గత సంవత్సరం అక్టోబరు నుంచి 20 మంది టీచర్లు లేరు. 12 సింగిల్ టీచర్ స్కూల్స్‌లో లేరు. అంటే ఆస్కూల్సు నడవవు అన్నమాట. పట్టణంలోనైతే వది మందిలో ఒకరు లేకపోయినా నడుస్తుంది. ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి సమితులలో ముగ్గురు కంటే ఎక్కువ ఉన్న స్కూల్సు తక్కువ. మంత్రిగారు ఫలానా తేదీలోపల భర్తీ చేస్తామని చెప్పాలి. మంత్రి గారు ఇక్కడ ఉంటే బాగుండేది. పార్లమెంటరీ సెక్రటరీగారు చెప్పగలుగుతారో లేదో తెలియదు. జిల్లా పరిషత్తూ సెక్రటరీని కలెక్టరును ఎన్నోసార్లు కలిసాం. ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలలో పేర్లు లేవు. మేము ఏమి చేయలేం అంటున్నారు. జి.వోను సవరించి వేరే జిల్లాల నుంచైనా తీసుకువచ్చి అప్పాయింట్ చేసుకోవాలి. దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. కృష్ణ :— గౌరవ సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో ఉంచుకుని త్వరగా చర్య తీసుకోగలమని మనవి చేస్తున్నాము. అతి త్వరగా చేస్తాము.

re:(5) Non spending of amount sanctioned for education by Visakhapatnam Zilla Parishad.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా పరిషత్తు ప్రభుత్వ నిధులను, ప్రత్యేకించి హరిజన గిరిజన నిధులను, ఖర్చుచేయకపోవడంలో మురగపెట్టడంలో అగ్రస్థానం పొందినది. ఇంతవరకు ఇదివరకే తెలుసు. ఈ సారి మిరొక విషయం బైట పడింది. విద్యకు ఇచ్చిన డబ్బు కూడా ఖర్చు చేయకుండా 12 లక్షల వరకు అనేక సంవత్సరాలుగా మురగ పెట్టిన విషయం బైట పడింది. 1964 వ సంవత్సరం వరకు రు. 6,64,000 లు బిల్డింగ్స్ నిమిత్తం ఖర్చు పెట్టవలసి ఉంది., అది ఖర్చు పెట్టలేదు 1964 వ సంవత్సరం వరకు సెకండరీ స్కూల్సులో పనిచేసే ఉపాధ్యాయులకు దాదాపు లక్ష రూపాయలు జీతాలక్రింద బకాయి పడ్డారు. చెల్లించవలసి ఉంది.

ఇప్పటి వరకు ఆ డబ్బు చెల్లించలేదు, వారు ఏమి అయినారు, ఎందుచేత చెల్లించలేదు. గవర్నమెంటుకు వ్రాశాము, వారినుంచి జవాబు రాలేదని చెబుతున్నారు, ఇది కొత్తగా తెలిసిన విషయము 1970-73 మధ్య 4 లక్షల 65 వేల రూపాయలు విశాఖపట్నం జిల్లా పరిషత్తువారు విద్యకు యిచ్చిన ప్రభుత్వ ధనాన్ని ఖర్చు పెట్టకుండ మూలపెట్టారు. దీనివల్ల అనేకమంది ఉపాధ్యాయులకు

యిబ్బంది కల్గిందనే విషయము మంత్రిగారి దృష్టికి తీసుకువస్తారా సమాధానము చెప్పాలి అని మనవిచేస్తున్నాను.

పార్లమెంటరి సెక్రటరి (శ్రీ బి. కృష్ణ) :— జిల్లా పరిషత్తు, పంచాయితీలు ఏర్పాటుచేసిన సమయంలో పార్లమెంటరీ విద్యానిధి క్రింద రు. 5,27,830–63 మొత్తం ఉన్నట్లు కనుగొనబడిందని విశాఖపట్నం జిల్లా పరిషత్తు చైర్మెను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. దరిమిలా విద్యాశాఖ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపు క్రింద విడుదల చేసిన నిధులలో రు. 4,27,498–84ల, మొత్తం వినియోగించ బడకుండ మిగిలియున్నట్లు కనుగొనబడింది. ఆ మొత్తన్ని ఎలిమెంటరి పాఠశాల భవనాల నిర్మాణాలకోసం ఉపయోగించాలని విశాఖపట్టణం జిల్లా పరిషత్ చైర్మెన్ సంకల్పించారు. ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంకోసం సమకూర్చిన మొత్తన్ని ఇతర కార్యాలకోసం మళ్లించకూడదు. కాబట్టి ఎలిమెంటరీ పాఠశాల భవనాల నిర్మాణాలకోసం రు. 5,27,830–63 మొత్తాన్ని వినియోగించడానికి అనుమతి మంజూరు చేయవలసినదిగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

పైవాటికి తోడు, 1970–71 నుండి 1972–73 వరకు జిల్లాపరిషత్తుకు ఇచ్చిన కంటింజెంటుగాంట్లకు సంబందించిన రు. 4,64,918–04 మొత్తం ఖర్చు కాకుండా మిగిలిపోయిందని విశాఖపట్టణం జిల్లాపరిషత్తు కార్యదర్శి తెలియజేసారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం పై మొత్తాన్నికూడా ఆ కార్యదర్శి వినియోగించ దలచారు. నియమావళి ప్రకారం కంటింజెంటు గాంట్లలో ఖర్చు కాకుండ మిగిలిపోయివున్న మొత్తం పైకాన్ని అదిమంజూరు అయిన తేదినుండి 12 మాసాల తరువాత ప్రభుత్వానికి వాపసు చేయాల్సిఉంటుంది. 2–11–1973 తేదిన ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలప్రకారం, విశాఖపట్టణం జిల్లాపరిషత్తు ఖర్చుకాకుండా మిగిలివున్న రు. 4,64,918–04 మొత్తాన్ని వినియోగించలేదు. తగువసతి సదుపాయాలు కల్పించడంకోసం పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు సదరు మిగులు పైకాన్ని వినియోగించడానికి అనుమతించవల్సిందని ప్రతిపాదనలు సమర్పించారు. 1–4–1976 నాటికి మిగిలివున్న పైకాలను గురించి తేలుపవల్సిందిగా అని జిల్లాపరిషత్తులను, పంచాయతి సమితులను కోరడం జరిగింది. 1–4–1976 తేదినాటికి పంచాయతీ రాజ్ సంస్థలవద్ద ఖర్చుకాకుండా మిగిలివున్న మొత్తాన్ని సద్వినియోగం చేసే విషయాన్ని పరిశీలించడంకోసం అన్ని జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులనుండి సమాచారం సేకరించబడుతున్నది.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— వారు చెప్పినది మాకు స్పష్టముగా అర్థము కావలసి వుంది. 12 లక్షల 20 వేల చిల్లర ఖర్చు కాకుండా వుందని చెప్పాను. ఇది సరియైనదేనా? లేకపోతే ఆ అంకె ఎంత? టీచర్లకు జీతాల నిమిత్తము చెల్లించవలసినది. చెల్లించలేదని, గవర్నమెంటుకు వాపస్తే యింకా జవాబు రావలసివుందని, తెలిసినది నిజమా? ఇప్పటికైనా డిస్పోజ్ ఆఫ్ చేశారా?

ఎందుకు యింత కాలము వుండిపోయింది? దీనికి బాధ్యులు ఎవరు? దానిమీద చర్య తీసుకొనడానికి ఆలోచన చేస్తున్నారు.

(శ్రీ వి. కృష్ణ :— నాకు అందిన సమాచారము బట్టి చెబుతున్నాను. అది రు. 4,64,913-04 పైసలు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను ఋజువు చేయడానికి సిద్ధముగా వున్నాను. ఇక్కడ జవాబు చెప్పేటపుడు సరియైన సమాచారము చెప్పకపోతే ప్రివిలేజ్ కిందకు వస్తుంది. వారి దగ్గర వున్న సమాచారము సరియైనది కాక పోతే సరియైన సమాచారము తెప్పించుకొని రివైజ్ చేసుకోవాలి. నాదగ్గర అథారిటేటివ్ అంకెలు వున్నాయి. నేను జిల్లా పరిషత్తు సెక్రటరిగారి నుంచి తెప్పించుకున్న సమాచారము ప్రకారం 12 లక్షల 20 వేల చిల్లర ఖర్చు చేయ లేదని వుంది. అదికాకుండా ఇంకొకటి చెబితే సరియైనది కాదు. ఆలోచన చేసుకుని, రివైజ్ చేసుకుని సరియైన అంకె యివ్వాలి. లేకపోతే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది. అది బాగుండదు.

(శ్రీ వి. కృష్ణ :—గౌరవ సభ్యులు చెప్పినది సూచనగా తీసుకొంటాము.

re: (6) Decision of Tobacco Board to allow to raise Vargeenia Tobacco only in certain areas.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు) :— భారత ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా, పొగాకు పరిశ్రమ నియంత్రణ బాధ్యతను చేపట్టి నందు వల 1—1—1976 నుండి పొగాకు బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది పొగాకు బోర్డు ప్రధానంగా ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

(ఎ) వర్జీనియాపొగాకుకు దేశంలోను, విదేశాలలోనువున్న డిమాండును దృష్టిలో వుంచుకొని దాని ఉత్పత్తిని క్యూరింగును క్రమబద్ధం చేయడం.

(బి) దేశంలోను, విదేశాలలోను వర్జీనియా పొగాకు వ్యవహారాల పై గట్టినిఘా ఉంచడం. రైతులు సరసమైన గిట్టుబాటైన ధర పొందేటట్లు చూడడం.

పై ఉద్దేశాలను దృష్టిలో ఉంచుకొని, 1977 - 78 లోని అధిక నిల్వలను ప్రపంచ వ్యాప్తంగావున్న డిమాండును సరఫరాను లెక్కలోనికి తీసుకొని పొగాకు పండే పాంతాన్ని పరిమిత పరచే అవసరాన్ని గురించి పొగాకు బోర్డు 17—5—78 నాటి 18వ సమావేశంలో చర్చించింది. దేశంలో 1977-78లో 160 మిలియను కిలోగ్రాముల పొగాకు పండింది. అందువల్ల 35.6 మిలియను కిలో గ్రాములు మిగులు బాటు అవుతుంది. అంచనా వేయబడిన వినియోగం 114.4 మిలియను కిలోగ్రాములు (విదేశాలలో 67.7 మిలియను కిలోగ్రాముల డిమాండు దేశంలో వున్న 47.4 మిలియను కిలోగ్రాముల డిమాండు ఉన్నది.

ఈరాష్ట్రానికి సంబంధించి, ఇంతవరకు 1977-78లో 1,63,000 హెక్టార్లలో పూ క్యూరుడు వర్జీనియా పొగాకు సాగవుతున్నది. ఈ సమావేశంలో సాగుబడి 1.90 లక్షల హెక్టార్లకు పరిమితం చేసేందుకు నిర్ణయించ బడింది. కాని, ఈ

e: Decision of Tobacco Board to allow to raise vergeenia tobacco only in certain lands.

తగ్గింపు తీవ్రంగా వున్నదని, అందువల్ల రైతులుబాగా ఇబ్బంది పడతరని తలంచిన మీదట, సాగుబడి 1.40 లక్షల హెక్టార్లకు పరిమితం చేయాలని నిర్ణయించబడింది. ఇది గడచిన ఐదేండ్లలోను రాష్ట్రంలో సరాసరి సాగుబడి అయిన 1.55 లక్షల హెక్టార్లకు ఈ విస్తీర్ణం దాపులో వున్నది.

రాబోయే కాలంలో ఈ పొగాకు కింది సాగుబడి విస్తీర్ణాన్ని క్రమబద్ధం చేయడం ఈకింది ప్రధానమార్గదర్శకాలు నిర్ణయించ బడ్డాయి

(1) మార్కెట్లో (ఎర్ర) నేలలో పెరిగిన పొగాకుకు వున్న గిరాకిని 12-30 p. m. దృష్టిలో ఉంచుకొని, నల్ల నేలలో జరిగే సాగును పరిమితం చేస్తూ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

(2) రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ నిర్వహించిన భూసార పరీక్షల ఆధారంగా నిర్ణయించబడిన ఉప్పునీటి, యోగ్యంకాని భూములలో పొగాకు సాగుబడిని పరిమితం చేయాలి. (సావధాన తీర్మానపు నోటీసులో పేర్కొన్న ప్రయివేటు ఫర్మ్‌లు నిర్వహించిన భూసార పరీక్షల ఆధారంగా మాత్రం కాదు.

(3) నాగార్జున సాగరు ప్రాజెక్టుకు చెందిన ప్రత్తి పండించే ప్రాంతాలలో ప్రత్తి పంటపై చీడ మందులు, పురుగు మందులు అధికంగా వాడుతున్న దృష్ట్యా, ఆక్కడ పెంచే పొగాకు మీద ఆ మందులు పడి అది మార్కెట్లో చెల్లుబడి కాదు కాబట్టి పొగాకు సాగుబడిని పరిమితం చేయాలి.

1977-78లో అంతకు ముందు నుంచి పేరుకొన్న నిల్వలు దృష్ట్యాను దేశీయ విదేశ మార్కెట్లు రెండింటిలోను వున్న డిమాండు దృష్ట్యాను ప్లూ క్యూరుడు వర్జినియా పొగాకు సాగుబడి అయ్యే ప్రాంతాన్ని పొగాకు బోర్డు పరిమితం చేయ వలసి వచ్చింది.

(శ్రీ) యం. నారాయణరావు:—వర్జినియా పొగాకు మన రాష్ట్రానికి వచ్చి దాదాపు 40 సంవత్సరాలకు పైగా అయింది. దాదాపు 40 సంత్సరాల నుంచి చీరాల తాలూకాలోని ఏరియాలలో రైతులు పొగాకు పండిస్తున్నారు. బ్యారెన్ పొయ్యి కాని రేకులతో గాని వేసుకొంటే 10 వేలు ఖర్చు అవుతుంది. అంతఖర్చు అవుతున్న ఆ పంటను ఈ రోజు పొగాకు బోర్డువారు కొనకూడదని అంటున్నారు. ఐ.ఎల్.టి.డి. వారు మా ఏరియాలో పొగాకు కొన్నారు. కొన్ని నాగార్జున ఏరియాకు తీసుకువెళ్లడం జరిగింది. కాని నాగార్జున ఏరియాను ఇంక్లూడ్ చేయ లేదు. రైతులు వేలకొలది రూపాయలు పెట్టుబడి పెట్టివున్నారు. పొగాకు పండేచోట్ల ఇంకో పంట వేయటానికి వీలులేదు. ఏరియా తగ్గిస్తే రైతులు నష్ట పడతారు కనుక ప్రభుత్వం దీనిగురించి ఆలోచించాలని కోరుతున్నాను.

(శ్రీ) వై. వెంకట్రావ్:—రెడ్ సాయిల్ లో పండినదానికి బ్లాక్ సాయిల్ లో దానికి గిరాకి బాగా వుంటుంది. రైతులు ఎంతో కష్టపడి బ్యారెక్ట్ కట్టు కున్నారు. వీటి నన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రపోర్షనల్‌గా రైతులు తగ్గించు కొనేట్లుగా వారికి సలహా ఇవ్వగలమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్, రూల్ 27లో చివరి రెండు గంటలు నాన్ ఆఫిషియల్ బిజినెస్ అనివుంది. భార్గవ కమిషన్ రిపోర్టుపై చర్చ ఒకటి వుంది. చూస్తుంటే కాల్ ఎటెన్షన్స్ ఇంకా చాలా వున్నాయి. వీటిని పూర్తి చేయటానికి కనీసం ఇంకో గంట పడుతుంది, అటువంటప్పుడు ఇవన్ని తీసుకోవాలంటే నాన్ ఆఫిషియల్ కార్యక్రమం నిరర్థకం అవుతుంది రూల్ 27,30లను వైలేట్ చేసినట్లుఅవుతుందేమో తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిసెాచ్ జంగారెడ్డి:—ఎజెండాలో వున్నవి డిఫ్ఆర్డర్ లో నడుస్తున్నాయి, ఏది సమయానికి కావడంలేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:—సభ్యులు సహకరిస్తే అన్ని సరిగా అవుతాయి. 12.45కు నాన్అఫిషియల్వి తీసుకుందాము. మంత్రులు క్లుప్తంగా స్టేటుమెంటు ఇస్తే టైమ్ సరిపోతుంది.

re. (7) Non spending of amounts granted by the social welfare Department by the Visakhapatnam, Zilla Parishad.

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు:—వివిధ పథకముల క్రింద, షెడ్యూల్సు కులాల సంక్షేమం కోసం విశాఖపట్నం జిల్లా పరిషత్తుకు హరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు 1960-61 నుండి 1977-78 వరకు రూ. 1,22,76,745ల సహాయక గ్రాంటు విడుదల చేశారు. ఈ మొత్తంలో, విశాఖపట్నం జిల్లా పరిషత్తు సాంఘిక సంక్షేమ పద్దుకు రూ. 1,07,48,839/— మొత్తాన్ని బదిలీ చేసింది. షెడ్యూల్సు కులాల వారి సంక్షేమ కార్యక్రమాలకుగాను జిల్లా సంక్షేమ అధికారి ఈ మొత్తాన్ని పూర్తిగా వినియోగించడం జరిగింది. ఈ కాలంలో విశాఖపట్నం జిల్లా పరిషత్తులో రూ. 13,99,725/— మొత్తం ఖర్చు కాకుండా మిగిలి ఉంది. ఈ కాలంలో, అనగా 1960-61 నుండి 1977-78 వరకు, జిల్లాలోని పంచాయతీ సమితుల వద్ద రూ. 2.54 లక్షల మొత్తం వ్యయంకాకుండా మిగిలి ఉన్నది. ఇందులో, జిల్లా సంక్షేమ అధికారి రూ. 90,000/—ల మొత్తాన్ని తీసుకొని, షెడ్యూల్సు కులాల వారి శిక్షణ కార్యక్రమాలకు వినియోగించారు.

1960-61 నుండి 1975-76 కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు, విడుదల చేసిన సహాయక గ్రాంటులో వ్యయం కాకుండా తమవద్ద మిగిలి ఉన్న మొత్తాలను, షెడ్యూల్సు కులాల వారి సంక్షేమం కోసం చేపట్టే వివిధ పథకాలకు వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్సు కులాల దృష్ట్యా సహాయ సంస్థకు 1976-77 తో ప్రారంభించి 5 వాయిదాలలో బదిలీ చేయమని ప్రభుత్వం ఆ పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఆదేశాలిచ్చింది. ఆవిధంగానే, వ్యయం కాకుండా మిగిలివున్న అన్ని మొత్తాలను షెడ్యూల్సు కులాల వారి కార్యక్రమాల కోరకు వినియోగించడం జరుగుతుంది.

షెడ్యూల్సు కులాల వారి సంక్షేమ కార్యక్రమాలను, జిల్లాలోను, అన్ని ఇతర జిల్లాలలో కట్టుదిట్టంగా అమలు పరచడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకొంటున్నది.

శ్రీ భాట్టం శ్రీరామ్మూర్తి :—ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. 1960 నుండి 1978 వరకూ అంటే ఈ పదమూడు సంవత్సరాలు విశాఖపట్టణం జిల్లా పరిషత్తులో ఈ పద్దు క్రింద ఖర్చు పెట్టకుండా వున్న మొత్తం ఎంత?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:—నాకు ఈ కాలెటన్షన్ నిన్న సాయంకాలమే వచ్చింది. నేను టెలిఫోన్ చేసి సాధ్యమైనంతవరకు వివరాలు తెప్పించాను. దీనిపై గత ఎసంబ్లీలో వారు హరిజనశాఖా మంత్రిగా వున్నపుడు చర్చ జరిగింది. గౌరవసభ్యులకు ఈనాడు తృప్తికరమైన సమాధానం ఇవ్వటానికే ప్రయత్నించాను నచ్చే సమవేశానికి పూర్తి డిటైల్స్ ఇవ్వగలనని హామి ఇస్తున్నాను ఒక్క పైస కూడా మిగలకుండాఖర్చు పెడతామని కూడా హామీ ఇస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామ్మూర్తి :—24 లక్షల 77 వేలు జిల్లా పరిషత్తు ఖర్చు పెట్టలేదు. సమితులను కూడా లెక్కలోకి తీసుకుంటే 27 లక్షల 32 వేలు సాంఘిక సంక్షేమం తాలూకా ఇచ్చిన డబ్బు విశాఖ జిల్లా పరిషత్తు ఖర్చు పెట్టలేదు అది మిగిలిపోయింది. అది నిజమా. కాదా? దీనికి సమాధానం చెప్పాలి.

శ్రీ కె వి ఆర్ ఎస్. పద్మనాభ రాజు :—అధ్యక్షా, ముందుగానే 12. 40 p. m
సమాధానంలో చెప్పాను. ఇంతవరకు వారు కూడా హరిజన శాఖామాత్యులుగా వున్నపుడు పెద్ద డిస్కషను జరిగింది. డి.యస్ డబ్ల్యు.ఓ. మరి జడ్.పి సెక్రటరీ మధ్య ఎకౌంట్సులో తేడాలు వున్నవి. అవి ఎగ్జామిన్ చేయిస్తున్నాను, ఇది నిన్న సాయంత్రం అందింది వారివద్ద వున్న లెక్కలు ఏమిటో నాకు తెలియవు నాకువచ్చిన యిన్ఫర్మేషను ప్రకారము చెప్పాను దీని మీద థరోగా ఎగ్జామిన్ చేయించి వచ్చే శాసనసభ సమావేశం లో రిపోర్టు పెడుతాము. నయా పైస డైవర్టు కాకుండా చూస్తాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వారి ప్రకారం అంకె చెప్పమనండి. వారి అంకె ఏమిటో తెలియాలి. వేరిఫై చేయుమనండి. వారి అంకె ఎంతో చెప్పమనండి.

శ్రీ కె వి.అర్.ఎస్. పద్మనాభరాజు:-ఎన్నిసార్లు చదవాలి?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— వారి ప్రకారం అంకె ఎంత?

Mr. Deputy Speaker:—He said it is under further verification.

శ్రీ కె. వి.అర్. ఎస్. పద్మనాభరాజు:— 18,99,765 రూపాయలు మొత్తం ఖర్చు అయింది 90 వేలు సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు తీసుకొని ఖర్చు పెట్టారు.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—దానిలో అది మైనస్ చేయండి, తెలుస్తుంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను అడిగేది ఖర్చు కానిది. నిలవ వున్నటువంటి మొత్తం ఎంత? నేను అడిగింది ఒకటి. వారు చెప్పేది ఒకటి.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—చెప్పాను, ఏ మెంటిమేషనుతో అడిగాడో చెప్పలేను గాని నేను చెప్పాను.

Sri Bhattam Sriram Murthy:—I take very serious objec ion The Minister says you'. Let him behave.

శ్రీ కె. వి. ఆర్. ఎస్, పద్మనాభరాజు:—నిన్న సాయంత్రం కాల్ ఎటెన్షను తెప్పించుకున్నాను. 13 లక్షల అంకె చదివాను. ఉన్నటువంటి పరిస్థితి వచ్చే ఎసెంబ్లి నాటికి కావాలంటే మొత్తం రిపోర్టు పెడుతాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి: మోటివేషను అంటారా? u must pull up the Ministers. He must come prepared with the answers. He cannot come like this. యీడబ్బు ఖర్చు గాకుండా మిగిలినటువంటిదానిని సమర్థించినవారు మంత్రులుగా వచ్చి అంకె కూడా చెప్పుమంటే చెప్పలేకుండా వుంటే ఎట్లా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—ఒకటి మనవి చేస్తున్నాను. ఇది వరకు శాసనసభలో యిది వచ్చింది. వారు హరిజన మంత్రిగా వున్నప్పుడు. ఏదైనా వుంటే వారు భాధ్యత తీసుకోవాలి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— మోటివేషన్ అంటున్నారు. జిల్లా పరిషత్తులో యీ డబ్బు ఖర్చు కాలేదని 25 లక్షలు మురిగిపోయిందని చెబుతున్నాను. దానికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. వారిదే ,కరక్టు అని చెప్పుమనండి. యిక్కడకు వచ్చిన తరువాత సమాధానం చెప్పటానికి లేచిన మనిషి ఏమీ తెలియకుండానే యిక్కడకు వచ్చారా? సమాధానము చెప్పడానికి వీలు లేనటువంటిపరిస్థితి వుంటే మీ పర్మిషన్ తీసుకొని నా వద్ద యిన్ఫర్మేషను లేదని చెప్పవలసి వుండెను. ఏమి లేకుండా ఎందుకు వచ్చినట్లు? అసెంబ్లీకి వచ్చినటువంటి మంత్రిగారు తెలియకుండా ఎలా వస్తారు. ముఖ్యమంత్రిగారు జోక్యం కలగజేసుకొని He must come prepared with the answers.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—ఉన్నటువంటి అంకెలు మీ ముందు పెట్టాను. రాంగ్ స్టాటిస్టిక్స్ హౌస్ ముందు చెప్పాలని లేదు. నెక్స్ట్ ఎసెంబ్లీ నాటికి కంప్లీటు రిపోర్టు హౌస్ ముందు పెడుతాను.

Mr. Deputy Speaker:—He has assured the House that he would place it on the Table of the House in the next Session.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—74 క్రింద మోషను యిచ్చిన తరువాత జవాబు చెప్పడానికి మంత్రిగారు వచ్చిన తరువాత డబ్బు ఖర్చు కాలేదని చెప్పి నపుడు ఎంత ఖర్చు కాలేదో చెప్పాలి. అదీ చెప్పడానికి రాకపోతే ఆయన జవాబు చెప్పడానికి వచ్చినట్లా? జవాబు లేకపోతే నావద్ద లేదని చెప్పాలి.

Mr Deputy Speaker:—That is not a specific question. It is only a Call Attention given as to how much amount has not been spent.

Sri Bhattam Srirama Murthy:—He has read out the Statement It is not the way to defend a situation unilaterally Sir. Let him come fully prepared. That is not the way in which the Minister should face the Assembly.

.మిస్టరు డిప్యూటి స్పీకరు: స్పెసిఫిక్‌గా లేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అందులో క్లియరుగా వుంది. విశాఖపట్నము జిల్లా పరిషత్తులో డబ్బు ఖర్చు కాలేదు. సంవత్సరాల తరబడిగా మురిగిపోతుందని, అది బాగాలేదని వ్రాసివుంది. ఇన్ఫర్మేషను లేకపోతే సైము తీసుకో మనండి.

Mr. Deputy Speaker :— That is exactly what he wants.

(8) Glut in the Jaggery and Paddy market.

Sri K.B. Siddaiah :— I call the attention of the Minister for Civil Supplies.

Sri Y. Venkata Rao :— Sir, with your permission, on behalf the Minister for Civil Supplies :

ఈ సంవత్సరము ధాన్యంఅధికోత్పత్తి చేసినందువల్ల మార్కెటు ధరలు తగ్గినమాట నిజమే. సపోర్టు ప్రైస్‌కన్నా కూడా తగ్గిన కారణంగా ఎఫ్.సి.ఐ. ద్వారా 106 సెంటర్సు యీస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, గుంటూరు. కర్నూలు, నల్లగొండ జిల్లాలలో తెరవడం జరిగింది. వారు 2,21,318 టన్నుల ధాన్యం - ఎక్కువగా ఆర్ పి ఫోర్ వెరైటీ ధాన్యం కొనడం జరిగింది. అంతే గాకుండా మిల్లర్సు 1,12,104టన్నులు మిల్‌లెవి క్రింద కొన్నారు. ఈసెంటర్సు ప్రారంభించిన తరువాత ప్రైస్ స్టబిలైజేషను కావడం జరిగింది. జాగ్రీకి కూడ మార్కెట్‌లో గ్లట్ వున్నమాట నిజమే. జాగ్రీ, కేస్ గ్రోయింగ్ ఏరియాస్ అయిన శ్రీకాకుళం, విశాఖపట్నం, మెదక్, నిజామాబాదు జిల్లాలలో పండించడం జరుగుతున్నది. స్టేటు ట్రేడింగ్ కార్పొరేషనువారు జాగ్రీని యితర దేశాలకు ఎక్స్‌పోర్టు చేసే నిమిత్తం యితర దేశాలలోని యిండియన్ ఎంబాసీస్ ద్వారా యితర దేశాలలో ఎక్స్‌పోర్టు మార్కెటు ఎట్లా వుందనే వివరాలు తెప్పించడం జరుగుతున్నది. ఎక్స్‌పోర్టుమీద వున్న నిబంధనలను సడలించడం జరిగింది. అంతే గాకుండా నేషెడ్ ద్వారా నేపాల్ దేశానికి ఎగుమతి చేయించి సరుకు విడుదల చేయడానికి ప్రొవైట్సు కనుకొనడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. బి. సిద్దయ్య :— అధ్యక్షా, మోషనులో రెండుభాగాలున్నాయి ఒకటి ధాన్యం, బెల్లం కొనడం గురించి. రెండు రైతుల లోన్సు గురించి వున్న యిబ్బందుల గురించి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి. మొదటి భాగానికి సంబంధించి మంత్రిగారు చదివారు ఆ సమాధానములో ఎఫ్ సి ఐ కొంటున్న జిల్లాలలో చిత్తూరు జిల్లా పేరు లేదు. దయచేసి చిత్తూరు, రాయలసీమ వరి ధాన్యం ఎక్కువగా కొనేదానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను రెండవది, పీట ప్రోగ్రాంలో బెల్లం చేర్చి వున్నారు. ధర పడిపోయింది అంటే - పోయిన సంవత్సరం 12 రూపాయల నుండి 16 రూపాయలు పది కేజీలు వుండింది - యీ సంవత్సరం 6,7 రూపాయలు వుంది. చెరుకును బెల్లంగా వుత్పత్తి చేసే దానికి సరిపోయే ఖర్చులు కూడ యీ సంవత్సరం రావడం లేదు. రైతు పరిస్థితి చాలా దారుణంగా వుంది దయచేసి ప్రభుత్వం రైతుల నుండి బెల్లం కొనడానికి ప్రయత్నం చేయాలి. రైతాంగానికి ధర పడిపోయింది. ఎవరు కొనే వారు లేరు.

ప్రభుత్వం కొనడం లేదు. అలాంటి పరిస్థితులలో కనీసము వారికి రుణాలుయిచ్చి ఆదుకోవలసిన పరిస్థితి వుంటే రుణాలు యివ్వకుండా కొనకుండా పోతే కష్టం అవుతుంది. పంచాయతీరాజ్ మంత్రిగారు చిత్తూరుజిల్లా పర్యటనకు వచ్చినప్పుడు స్వయంగా గ్రామాల్లో వున్న దుర్ఘటనలను విన్న వించుకున్నారు. పోలీసుల సహాయముతో గ్రామాలకు విచ్చేసి....

మిస్టరు డిప్యూటిస్పీకరు :— జాగ్రీకి దీనికి సంబంధంలేదు. ఇట్ యీజ్ నాట్ ప్రాపర్.

శ్రీ వై. వెంకటరావు :— ఎఫ్ సి ఐ దాదాపు 106 సెంటర్సును ప్రారంభించింది. తక్కినచోట్ల వారు చెప్పినట్లుగా ఎక్క డెక్కడైతే ప్యాడీ పొగ్రొడ్యూసింగు ఏరియాస్ వున్నవో అక్కడ పెట్టాలని సలహా యిస్తాము. బెల్లం నేఫెడెద్వారా నేపాల్ యితర దేశాలకు పోతుంది. చెరుకు ధర పడిపోయినందు వల్ల బెల్లం ప్రొడక్షన్ ఎక్కువ వచ్చినందువల్ల నేపాల్ యితర దేశాలకు ఎగుమతి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ కె.వి. సిద్దయ్య :— లోన్సు వసూలు చేయడం యీ సంవత్సరం ఎగ్జంప్షన్ యివ్వాలని కోరుతున్నాను. లోన్సు యివ్వడములో కూడా యిబ్బంది వుంది. దానిని సహకార శాఖామంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను.

(9) Large Scale arrests at Tribals in Chintapalli Taluk, Visakhapatnam Dt.

శ్రీ నిజాంవలీ :— అధ్యక్షా, ఫార్జి స్కేలులో అరెస్టులు జరిగినట్లు నోటీసులో ఇచ్చారు. అదివాస్తవం కాదు. మొత్తం 96 మందిని మాత్రమే అరెస్టు చేసారు. వారిని పట్టుకొని తీసుకొని వెళితే కోర్టులో 5, 10 రు.లు జురుమానా వేయడం జరిగింది. పెద్ద హంగామా స్కేంటు ఏమీ జరుగలేదని నాకు సమాచారం అందినది. ఈ పోడు వ్యవసాయం అనేది చాలామందికి తెలియదు. ఇది సెటిల్ మెంటు వ్యవసాయం కాదు. ఆ ఏజన్సీ ప్రాంతాలలో ఒక ప్రాంతంలో 2సంవత్సరాలు వ్యవసాయం చేయడం - తరువాత దానిని వదలడం - ఇంకొక ప్రాంతానికి పోవడం - ఈ విధంగా షిఫ్టింగ్ కల్టివేషనుమాత్రం ఫంటిన్యువస్‌గా జరుగుతున్నది. దానిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలుతీసుకున్నది. ఇక్కడ దానికి సంబంధించిన కొన్ని వివరాలు చెబుతాను. విశాఖపట్టణం జిల్లా చింతపల్లి తాలూకాలోని గిరిజనులు పోడు అనే సనాతన వ్యవసాయ పద్ధతికి అలవాటు పడి ఉన్నారు. ఈ విషయం గౌరవ సభ్యులకు కూడా తెలుసు. ఏజన్సీ ప్రాంతాలలో కొనసాగేటటువంటి సనాతన పద్ధతిని ఆటవిశాఖ అధికారులు తిప్పివి అడవులలో అరికట్టుచువ్వారు. ఈ ప్రాంతంలో 1976వ సంవత్సరం మంచి ఆటవీశాఖ వారు సమాజ శ్రేయస్సుతో, అడవులను పెంచే ఉద్దేశంతో చేకు మొక్కలను నాటుచువ్వారు. ఈ పథకం కిందట ప్రతి సంవత్సరం చేకు తోటలు పెంచడం జరుగుతున్నది. 1977వ సంవత్సరంలో ఈ ప్రాంతంలో గిరిజనులు చెట్లునాటే సమయంలో ఆటవీశాఖవారిని అడ్డగించడమే కాకుండా ఇదివరకు నాటబడి వృద్ధిదశలో

ఉన్నచెట్లను కూడా నరకుటకు ఉపక్రమించడం వల్ల తప్పనిసరిగా ఈ చర్యను ఎదుర్కొనడంలో కొన్నిఅరెస్టులు చేయవలసి వచ్చింది. అయినా అరెస్టు చేయుటకు అటవీశాఖ అధికారులకు చట్టరీత్యా అధికారాలు కలవు. ఈ విధంగా అరెస్టు చేయబడిన నేరస్థులను మేజిస్ట్రేటుముందు హాజరుపరచి వారికి తగుశిక్షలు విధించేట్లు చేయడంకూడా జరిగింది. మొత్తం 14 నేరాలలో 61మంది నేరస్థులను నిర్ణయం చేసి కోర్టువారు 10,15 రూపాయలు జరుమానా వేశారు. దీని తరువాత జూన్ మాసంలో 85 మందిని అరెస్టు చేశారు. వారికికూడా జరుమానా విధించబడింది.

(శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్ మెంటు పూర్తిగా రాంగ్ ట్రాక్‌లో ఉంది. ఎందుకంటే ఈ పోడు వ్యవసాయం గురించి మేము అడగలేదు. అల్లూరి సీతారామరాజు పోరాటం జరిగినటువంటి కాలంలో కొన్ని గ్రామాలు విడిచిపెట్టి గిరిజనులు అంతా వెళ్ళిపోయారు. కొంత కాలం అయిన తరువాత వారు మళ్లీ తిరిగి గ్రామాలను ఆక్యుపై చేసుకున్నారు. ఈ లోపల ఆ ఏరియా అంతా రిజర్వుచేశారు. కాబట్టి అవి వారిగ్రామాలే. ఇప్పుడు వారు కుటుంబాలతో వచ్చి అక్కడ ఉన్నారు. అక్కడ సెటిల్డ్ కల్టివేషను ఉంది. ఇది సెటిల్డ్ కల్టివేషను గురించి వచ్చినటువంటి ప్రాబ్లమ్.

ఈ పోడుకల్టివేషన్ జరుగుతున్నదని అనుకొని వారు ఇచ్చినటువంటి సమాధానంలో ఏ మాత్రమూ వాస్తవం లేదని నేను మనవిచేస్తున్నాను. చాలా మందిని అరెస్టు చేస్తున్నారు. ఈ గ్రామాలు విడిచిపెట్టి, వ్యవసాయలు వదలిపెట్టి వెళ్లిపొమ్మని గొడవ చేసారు 2, 3 సంవత్సరాల క్రితం. దానితో పెద్ద ఆందోళన జరిగింది. అప్పుడు ఒక అగ్రిమెంటుకు వచ్చాము. ఎంత వరకు మొక్కలు వేయాలి ఎంతవరకు వేయ కూడదనే పద్ధతిగా సబ్ కలెక్టరు సమక్షాన అగ్రిమెంటు జరిగింది. అది జరిగిన తరువాత దానిని వయొలెట్ చేసి ఈ రోజున మొక్కలు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రైతులందని అరెస్టు చేస్తున్నారు. వారు ఇచ్చినటువంటి ఫిగర్సు సరైనవి కాదు. వాటిని చెకప్ చేయించండి. దయచేసి వారు ఆ ప్రాంతానికి వచ్చినట్టయితే అది సెటిల్డు కల్టివేషను అవునో కాదో నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను. డిపార్టుమెంటు వారిని అడిగే వచ్చే శాసనసభలో అయినా సరైన స్టేటుమెంటు ఇమ్మని కోరుతున్నాను.

(శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, దానిని గురించి ఒక సబ్ కలెక్టరు ఎదుట ఎగ్రిమెంటు కూడా జరిగింది. దానిలో నేను కూడా పార్టీనే. చింత పల్లి ఫారెస్టు ఏరియాలో జరిగింది. ఎంతవరకు అంటే సెటిల్‌మెంటు ఏరియా ఉందో అంతవరకు సర్వే సెటిల్‌మెంటు చేయించి వారికి పట్టాలు ఇస్తామని అంగీకరించారు. కాబట్టి మంత్రిగారు దానిని దృష్టిలో పెట్టుకొని ఆ రకంగా సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలి. గిరిజనులు, ఫారెస్టు ఆఫీసర్సు, సబ్ కలెక్టరు, ఇతర ఆఫీసర్ల మధ్య అగ్రిమెంటు జరిగింది. అప్పుడు అక్కడ పోలీసు ఆఫీసర్సు కూడా ఉన్నారు.

(శ్రీ నిజాం వలి :—అక్కడ ఉన్నది పోడు వ్యవసాయం కాదని గౌరవ సభ్యులు అంటున్నారు. సెటిల్డు కల్టివేషను మాత్రమే అయితే, అలాంటి

సబ్‌కమిటీతో అలాంటి అగ్రిమెంటు జరిగి వుంటే నేను తప్పకుండా అక్కడకు వెళ్లి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

(10) Reduction of Agency allowance to the employees working in Agency areas.

(శ్రీ జి. రాజారాం:—అధ్యక్షా, ఏజన్సీ భత్యం అనేది ఈనాడు ప్రతికూల వాతావరణ భత్యం అనబడుతుంది. ఇది 1969 కంటె మొదలు పెంచుతున్న స్కేల్సు ప్రకారంగా నిర్ణయించబడింది. ఉదాహరణకు రూ. 750 నుంచి 1300 వరకు జీతం పొందేవారికి 90 రు, లు. చిన్నవారికి 9 రు,లు. 5 రు. లు, ఇలాగ ఉన్నాయి. దీనిని రివైజ్ చేసినప్పుడు క్రిందివారికి 10 రు,లు. ఇవ్వడం జరిగింది. అనేక విధాలుగా ఈరివిజనువల్ల ఈ మధ్య పెద్ద ఉద్యోగులలో కొంత మందికి రివిజన్సు జరుగుతూ ఉంటే కొన్ని మార్పులు వస్తున్నాయి. ఈ మధ్య ఎక్కువ పేమెంటు చేసింది వారి దగ్గర వసూలు చేయడం లేదు. మేము వెయిట్ చేస్తున్నాము. చిన్నవారికి ఈనాడు ఎంత దొరుకుతుందో అంత మాత్రం తప్పకుండా కంటిన్యూ అవుతుంది. అంతకన్నా తక్కువ కాపెడానికి వీలులేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ నిహెచ్. కాళయ్య:—అధ్యక్షా, మంత్రిగారు పెద్దవారు ఎవరో, చిన్నవారెవరో స్పష్టం చేయలేదు. 750 రు. లకు పైన ఉన్నటువంటివారికి వెయిట్ చేయబోతున్నారు కాబట్టి 750 రు.ల కన్నా తక్కువ ఉన్నటువంటి టీచర్సుకాని ఉపాధ్యాయులకు కాని మలేరియా డిపార్టుమెంటులో పనిచేస్తున్నటువంటివారికి కాని 54 రు.లు. ఇంతవరకు పొందుతున్నటువంటి వారికి 20 రు.ల వరకు తగ్గించారు. అంటే 84 రు.లు ప్రతినెలా వేతనంలో ఏజన్సీలో పనిచేసేటటువంటి వేలాదిమంది ఉద్యోగస్తులకు తగ్గించారు. అందుచేత ఇదివరకు ఉన్నటువంటి సౌకర్యాన్ని 54 రు.లు ఇచ్చేటటువంటి సౌకర్యాన్ని కంటిన్యూ చేస్తున్నారా? 1974 నుంచి రికవరీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి వారికి నోటీసులు ఇచ్చారు. ఆ ఉద్యోగస్తుల నుంచి బలవంతగా రికవరీ చేయాలనేటువంటి ఉత్తర్వులు ఏవైతే ఇచ్చారో ఆ ఉత్తర్వులను రద్దు చేస్తారా?

(శ్రీ జి. రాజారాం:—అదనంగా ఏదైతే పేమెంటు జరిగిందో దానిని రికవరీ చేయడం లేదు చిన్న తరహా ఉద్యోగులు 65 రూ.ల క్రిందట 250 రు.ల క్రిందట ఉన్నారో వారికి ఏదైతే రేటు తగ్గిపోయిందో అది తగ్గకుండా ఈనాడు ఏ పేమెంటు అయితే వారికి జరుగుతుందెనో అంతే జరుగుతుంది, తక్కువ కాదని మనవిచేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

1. Notifications under the Co—operative Societies Act, 1964.

Sri N. Amarnatha Reddy:—Sir, I beg to lay on the Table a copy in each of the following notifications as required under sub-section (2) of Section 130 of the Andhra Pradesh Cooperative Socities Act,)1964:—

(1) G.O. Ms. No. 154, Food and Agriculture (Coop.IV) Department, dated 11.3.1977.

(2) G.O. Ms. No. 697, Food and Agriculture (Coop.IV) Department, dated 28.9.1977.

(3) G.O.Ms. No. 192, Food and Agriculture (Coop.IV Department, dated 24.3.1978.

(4) G.O. Ms.No. 382, Food and Agriculture (Coop.IV) Department dated 16.6.1978.

2. Notifications issued under the Gram Panchayats Act, 1964.

Sri M. Baga Reddy:—Sir, I beg to lay on the Table a copy in each of the following Notifications with which certain amendments have been made under section 217 (1) of the Andhra Pradesh Gram Panchayats Act,1964 and which have been published in the Andhra Pradesh Gazette as required under sub-section (5) of section 217 of the said Act:

S. No.	Reference to the G.O. and date with which the notification has been published in the Andhra Pradesh Gazette.	Reference to the Gazette and date
1.	G.O. Ms.No.541, Panchayati Raj (Sam.I) Dept., dt. 15.5.1978.	Published at pages I-5 of Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette, dated 22.6.1978.
2.	G.O. Ms.No.643, Panchayati Raj (Sam.I) Dept., dt. 6.6.1978.	Published at pages 5-7 of Rules Supplement to part VII of Andhra Pradesh Gazette dt. 22.6.1978

3. G.O. issued under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri M. Baga Reddy:—Sir, I beg to lay on the Table a copy of G.O. Ms. No. 406, Panchayat Raj (Samithi-I) Department, dated 18.4.1978 and published in Part I of the Andhra Pradesh Gazette (Issue No. 21) dated 1st June, 1978 at pages 420-21 as required under sub-section (2) of section 69, of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

4. Administration Report of the Gram Panchayats for the year 1975-76.

Sri M. Baga Reddy:— Sir, I beg to lay on Table a copy of the Administration Report of the Gram Panchayats for the year 1975-76 as required under Section 43(4) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

(5) A. P. Assigned Lands (Prohibition of Transfers) Rules, 1977.

Sri C.Das:—Sir, with your permission, on behalf of the Minister for Revenue, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Rules, 1977 published at pages 355-56 of the Rules supplement to Part II of the Andhra Pradesh Gazette dated 16.3.1978 as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977.

6. A.P. Watans (Abolition) Rules, 1978.

Sri C. Das:—Sir, with your permisson, on behalf of the Minister for Revenue, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Watans (Abolition) Rules, 1978 issued in G.O. Ms. No.877, Revenue (H) Department, dated 25.5.1978 as required under Section 8 of the Andhra Pradesh Watans (Abolition) act, 1978.

7. Notification issued under the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Sri B. Ramdev:—Sir, with your permission, on behalf of the Minister for Major Irrigation, I beg to lay on the Table a copy of the Notification issued with G.O. Ms. No. 796, Revenue, dated 11.5.1978 amending the Andhra Pradesh General Sales Tax Rules as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

8.G.Os, issued under the Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966.

Sri B. Ramdev:—Sir, with your permission, on behalf of the Minister for Endowments, I beg to lay on the Table a copy in each of the (i) G.O Ms. No. 1576, Revenue (Endowments-1) Department dated 29.11.1977; (ii) G.O, Ms. No' 368, Revenue (Endowments-III Deparnment dated 16.2.1978, as required under sub-section (2) of Section 107 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institution and Endowments Act, 1966.

9. Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 1975-76.

Sri Y. Venkata Rao:—Sir, with your permission, on behalf of the Minister for Civil Supplies, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 1975-76 together with the Audit Report and the comments of the Comptroller and Audit General of India thereon, in compliance with section 619A(3) of the Indian Companies Act, 1956.

10. Amendment to the Andhra Pradesh Settlement Rules, 1969 under the Andhra Pradesh Forest Act, 1967.

Sri Nizam Vali:—Sir, I beg to lay on the Table, a copy of the amendment to the Andhra Pradesh Settlement Rules, 1969

issued in G.O. Ms.No. 123, Forest and Rural Development Department dated 8.2.1978 as required under clause (b) of sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

11. Annual Accounts of the A.P.S.R.T.C. for the year 1975-76.

Sri M. Baga Reddy :— Sir with your permission, on behalf of the Transport Minister, I beg to lay on the Table a copy the Annual Acconnts of the A.P.S.R.T.C. for the year 1975-76 as certified by the Acconntant General Andhra Pradesh together with the Audit Report thereon, along with the Annual Administration Report for the year 1975-76, as required under sub-section (4) of section 33 of the R.T.Cs., Act, 1950.

12. Notifications issued under the A. P. Motor Vehicles Act, 1939.

Sri M. Baga Reddy: — Sir, with your permission, on behalf of the Transport Minister, I beg to lay on the Table a copy in each of the following Notifications containing amendments to the A.P. Motor Vehicles Rules as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939.

(1) G.O. Ms. No. 55, T.R. and B. (Tr.I) Department, dated 4.2.1978.

(2) G.O.Ms. No. 196, T.R. and B (Tr.I) Department, dated 9.3.1978

(3) G,O.Ms. No. 199, T.R. and B (Tr.I) Department, dated 14.3.1978.

(4) G. O.Ms. No. 231, T.R. and B., (Tr.I) Department, dated 7.4.1978.

Mr. Speaker:—Papers laid.

SHORT DISCUSSION ON MATTERS OF URGENT PUBLIC IMPORTANCE :

SHORT DISCUSSION ON BHARGAVA COMMISSION AFFAIRS

(శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, భార్గవ కమీషన్ విచారణ బహిరంగంగా కాకుండా రహస్యంగా జరపాలని ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ గురించి రూల్ 82ని క్రింద ఇక్కడ చర్చ జరిగింది. అది చాలదని ఒక గంట యినా దీని మీద చర్చించాలని అందరం కోరడం, దానికి అంగీకరించడం జరిగింది. ప్రతిపక్షాల వారుకూడా దీనిపై మాట్లాడవచ్చునని కోరడం కూడా జరిగింది. దీనిపై పరిపక్వంగా చర్చ కొనసాగించ వలసిందిగా మేము కోరుతున్నాము.

Sri S. Jaipal Reddy:—Mr. Deputy Speaker, Sir, before we try to understand the implications of the decision of the Government to have the proceedings of the Bhargava Commission conducted in camera

we should remind ourselves of the historic background against which, the Commission has been appointed. You know Mr. Deputy Speaker Sir, that the force of democray and rule of law were strengthened in the wake of historic victory of the Janatha Party in the Lok Sabha Polls. In that great moment, Lok Nayak, Sri Jaya Prakash Narayana appointed the Tarkunde Committee to enquire into the report that the Extremists in Andhra Pradesh numbering 300 were bumped off As we all know Mr. Tarkunde apart from being a great justice is also a great Humanist. The Committee took pains and care to collect the evidence and produce an authentic report and that report created sensation not only in India but also abroad. The Members in this House and the Members in the Parliament demanded a judicial enquiry into this report.

The State Government, then offered to have an enquiry into the matter. Therefore, the Government of India allowed the State Government to appoint a Commission of Erquiry. The Terms of Bhargava Commission were not really relevant all the same of Tarkunda Committee with a view to enable the Commission to arrive at Truth. The Commission began to enquire into the incidents referred in the Tarkunde Committee Report. The proceedings of Bhargava Commission have been sensational. The depositions summoned before the Commission were not merely revealing but also shocking, The procedure adopted was different. Therefore, it took lot of time and the process was, however complicated because of the non-cooperative attitude adopted by Police Department and Government. Inspite of the non-cooperative attitude of the Government and Police Department, sufficient, clinching and conclusive evidence in regard to crimes committed by Police Department against humanity could be produced before the Commission. Because of the fear in the Police administration, they came forward with a clever advise to subvert and scuttle the procedure of Bhargava Commission. Mr. Deputy Speaker, Sir, it is very bad to conduct the proceedings of Bhargave Commission in camera It appears to be innocuous and it would under the Tarkunde Committee report. By this, the very purpose of the appointment of the Commission would be defeated. It will undo the authentic Report submitted by the Tarkunde Commission. It will destroy the confidence of the people in the rule of law in this country. By doing this, we will be appreciating the Naxlites as right. The Naxlites always maintained that justice is not possible in the Society under the present set up. We have no sympathy whatever phylosophy the Naxalites have. We are determined to prove that in the democratic set up obtained in the country justice is possible, rule of law is possible and guilty or high

handed can be brought to book. This noble objective of Bhargavea Commission is sought to be defeated. I would therefore appeal to the State Government not to rush through with these crimes with which the previous Government was associated. There is no need what so ever for this Government to defend those crimes, and this Government is taking on the odium of the past mis-deeds. Therefore, I ask this Government to review its stand and I would request the Chief Minister not to stand on prestige. It is not a matter like this. It involves noble principle. The Chief Minister while speaking on the other day said that no harm would be caused, through in camera proceedings. I am not arguing. I am pointing out that we are in free India. During the last 30 years, the proceedings of any Commissions was conducted in camera at all, I would like to ask? Why should the proceedings of this Commission alone be conducted in camera? The argument advanced is that the morale of Police Department is destroyed I will put a counter question. Can morale of the Police Department be boosted up at the cost of morality, at the cost of rule of law, justice and humanity? This was the argument advanced during the recent happening in Hyderabad. This do not click any more. Therefore, there is need for the Government to review this stand in the matter. however, the Chief Minister said that the in camera proceedings would help on arriving at truth. Does a public enquiry prevent the truth being found out?

Therefore, the arguments of the Government in this regard have no force, no weight, no relevance. I would not take more time of the House. I wouid request the Government to review the stand of the Government.

Sri Ch. Rajeshwar Rao:—Sir.....

Sri N. Srinivasul Reddy :— Point of order, Sir,

రూలు 70 ప్రకారం మూవర్ మాట్లాడి వదలివేసిన తరువాత కన్సర్న్డ్ మంత్రి గారు రిప్లయి ఇస్తారు. తరువాత ఐ.డి ప్రయర్ పర్మిషన్ ఆఫ్ ది చెయిర్ ఎవరయినా నలుగురు వరకు సప్లిమెంటరీలు వేయవచ్చును, ఇది రూలు 70 క్రిందనే ఎడ్మిట్ అయింది కాబట్టి.....

Sri S. Jaipal Reddy:—It is admitted under Rule 60. You are referring to a wrong Rule. 1-10 p.m.

Mr. Deputy Speaker:—It is under Rule 60.

(శ్రీ) ఎన్. శ్రీనివాసుల రెడ్డి:—పబ్లిక్ ఇంపార్టెన్స్ మేటర్సు రూలు 70 క్రిందికే వస్తాయి.

Mr. Deputy Speaker:—It is also equally a matter of urgent public importance.

(శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు:—అధ్యక్షా, చాలా తక్కువ వ్యవధిలో చాలా గంభీరమైనటువంటి ప్రజాస్వామ్యానికి శాంతి భద్రతలను రక్షించే బాధ్యత కు సంబంధించిన ఒక సమస్యను మనము ఇంతవరకు చర్చించినప్పటికి సక్రమంగా ఫలితాలను సాధిస్తామా అనేది నాకు అనుమానంగా ఉంది. కాని భార్గవ కమిషను సందర్భంలో ఒక విషయము మీ దృష్టికి తేక తప్పదు. మనము మన దేశము, మన ప్రజాస్వామ్య వ్యవస్థతో చాలా సంక్లిష్టమైన పరిస్థితిలో నడుస్తు న్నామని మరచిపోకూడదు ఈనాడు ప్రజాస్వామ్యాన్ని సార్ధం చేయాలంటే అధికార పక్షమూ, ప్రతిపక్షాల – మితవాద పక్షాలు అనండి. అతివాద పక్షాలు అనండి దేశములో ప్రజలదైనందిన సమస్యలను పరిష్కరించడం మనముఎంతవరకు రూలింగ్ లను. చట్టాలను సంప్రదాయాలను రాజ్యాంగపద్ధతులను సద్వినియోగం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించుకోగలుగుతాము అనే సమస్యపైన బాధ్యతతో ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉన్నదనే దానితో నాకు ఏమాత్రం భేదాభిప్రాయం లేదు అందులో ఏమయినా తప్పులు తొందరపాటుగా కలిగి, ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, రాజ్యాంగ ఒద్దమైన అవకాశాలను తొందరపడి తొలగించుకొని, వైదొలగించుకొని అడ్డ కట్టలు తీసుకొనితోందరగానే,అత్యంత వేగముగా నేతమ సమస్యలను ఇ కొక పద్ధతి ద్వారా పరిష్కరించుకోందమనే అభిప్రాయానికి వస్తే అందులో మనమంతా కలసి ప్రజాస్వామ్య వ్యవస్థను ఉపయోగించుకోందా మని విమర్శవచ్చినా అర్థము చేసుకొని తిరిగి ప్రజాస్వామ్యములో పరిష్కరించు కోడానికి అభ్యంతరము లేదు, కాని ఈ పద్ధతులను అనుసరించే సందర్భంలో చాల ధీర్ఘకాలముగా ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల భారత దేశంలో దారిద్ర్యం వలన, ముఖ్యంగా యువజనులలో వచ్చిన ఆ దోళన వలన వారి సమస్యలు పరిష్కరించుకోడానికి తొందరబాటు చర్యలకు పూనుకుంటే అతివాద, ధుందుడుకు కార్యక్రమాలకు పూనుకున్నారని, వారివలన కొన్ని చట్ట వ్యతిరేక మైన సాంప్రదాయాలు గాని, అలవాటుకు వ్యతిరేకమైన చర్యలు గాని సాగితే దానిని ప్రభుత్వము ఉన్నటువంటి చట్టాలను ఉపయోగించి, ఉన్న సాంప్రదాయ లను ఉపయోగించి వారిని చట్టం ద్వారా బంధించి వారిపైన చర్యలు తీసుకోడానికి అవకాశం ఉండగా మన దేశములో ఒక దుర్మార్గమైనటువంటి, ప్రమాదకర మైనటువంటి సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అది ప్రపంచములో ఏ దేశంలోనో ఊణించి పోతున్న సామ్రాజ్యవాదులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోడనికి తమను వ్యతిరేకించకుండా కమ్యూనిస్టులను సంపూర్ణంగా హత్యచేసి, తలలు నరికి పారేసి, ఎక్కడ వారిని అక్కడ అణచిపారేస్తామని

(Mr Speaker in the Chair)

చెప్పే పద్ధతిలో ఏ సాంప్రదాయాన్ని వియత్నామ్‌లో ప్రవేశపెట్టారో, ఏ సాంప్రదాయాన్ని చైనాలో ప్రవేశపెట్టారో, ఏ సాంప్రదాయాన్ని మధ్య ఆసియాలో ప్రవేశపెట్టారో ఆ సాంప్రదాయాన్ని మన భారతదేశములో, మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి ఈ బెడదను వదిలించుకోడానికి తొందరగా కత్తు లతో కోసిపారేసి, దొరికిన వారిని చంపి పారేసి, రక్తపాతముతో సమస్యను పరిష్కరించుకుందామనే ధోరణిలో....

Sri N. Srinivasulu Reddy:—The Hon. Member is going into the merits of the case. ఇప్పుడు ఎంక్వయిరీ పబ్లిక్‌గా జరగాలనా, లోపల జరగాలనా అనే అంశమునుగురించే మాట్లాడాలి. అందులో కోయడం: ఇవి అన్ని మెరిట్స్‌కి లోకి పోతున్నారు. కమిషను ఎక్వయిరీలో ఉన్నప్పుడు హౌవుస్ మెరిట్సులోకి పోవడం న్యాయం కాదు. మరము మెరిట్సులోకి పోవడానికి వీలులేదు.

మిస్టర్ స్పీకరు: —పబ్లిక్‌గా జరగడం వల్ల ఇబ్బందులు, ఇన్ కెమారా వల్ల కలిగే ఇబ్బందుల గురించే చెప్పాలి.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—నా బాధ్యతను గమనించి. దృష్టిలో పెట్టుకొని నేను మనవి చేస్తున్నాను. ఇటువంటి పద్ధతుల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోగలుగుతామ అనే నిర్ణయానికి వచ్చినటు వంటి అధికారి, అధినేత చేసిన వ్యవహారం వల్ల దేశమ్‌లో పెద్ద సందడి, సంచలనము వచ్చింది. అందు కొరకే కేంద్రప్రభుత్వము రాష్ట్రి వ్యాప్తంగా. దేశ వ్యాప్తంగా ఈ సమస్యపై విచారణ జరిపేదానికి ఒక మార్గము చూపాలనే నిర్ణయానికి వచ్చారు. ఇక్కడ మన రాష్ట్రిములో నక్సలైట్లపైన, నక్సలైట్లు అనబడే యువకులపైన జరిగిన అత్యాచారాలను ఏ విధంగా పరిశీలన చేయాలి అన్నప్పుడు ఒక కమిషను వేశారు భార్గవ కమిషనును వేశారు. అధ్యక్షా, మీకు తెలును, న్యాయంగా కమిషను ఆఫ్ ఎంక్వయిరీ ఏక్టు క్రింద ఈ కమిషను వారికి అధికారాలు ఉన్నాయి కాని స్థాయి లేదు. కొన్ని రైట్సు ఉన్నాయి కాని కొర్టుకు ఉండే స్టేటస్ లేదు వారు ఇచ్చేది కేవలం ఫాక్టు ఫైడింగు మాత్రమే. వాస్తవ విషయాలను రికార్డు చేసి, సాక్షులను పిలచుకొని, వాస్తవాలమ తెలుసుకొని, ముద్దాయిలను పిలచుకొని, వారు చెప్పే విషయాలు రికార్డు చేసి.అవసరమైన మేజిస్ట్రేటుకు పంపించాలే తప్ప ఇది కేవలం ఒక ఛార్జిషీటు తయారు చేసి, ప్రాసిక్యూట్ చేసి, నేరారోపణ వేసి, శిక్ష వేసే అధికారం కమిషనుకు ఏమాత్రం లేదు. ఇటువంటి పరిమితమైన కమిషన్ ఎంక్వయిరీ చేస్తున్నప్పుడు, దానితో సాగుతున్న విచారణ సందర్భంలో వచ్చిన వివరములు పత్రికలకు రావడంజరిగింది. ఎప్పుడైతే ఇది ఒకసివిల్ పాలసీజరుకు సంబంధించి విచారణ జరిపితే అప్పుడుదానికి సివిల్ అధికారాలు ఉంటాయి. క్రిమినల్ పాలసీజరు కోర్టు క్రిందవిచారణ జరిపితే అప్పుడు క్రిమినల్ అధికారాలు ఉంటాయి. అవి అధికారాలు మాత్రమే కాని హోదా మాత్రము కాదు. అది చేసిన నిర్ణయం ఒక జుడిషియల్ డాక్యుమెంటు కాదు. కనుక దీనిపైన వేటనే పోలీసులు కాని కోర్టుకానీ శిక్షను విసుకోడానికి వీలులేదు. అట్లాంటి పరిమితమైన ఎంక్వయిరి చేసి పరిమతమైన ఫాక్టు ఫైండిగు చేసి, దాని తరువాత మరల కోర్టుఆఫ్ లా లో రెగ్యులర్ ఎంక్వయిరిలో రెగ్యులర్ ట్రయిల్ ఉపయోగించు కోడానికి అవసరమైన సమాచరం ఉద్దేశించ బడిన భార్గవ కమిషనును ఈ విచారణకు వేశారు. ఇది ఏర్పాటు జరిగి 1, 2 కేసులు తీసుకోడానికి ఎన్ని మాసాలు జరిగిందో మీ అందరికి తెలుసు. ఆ సందర్భం లో అది ఇలాగే సాగినట్లుయితే ఇంకా పరిమాదం అని దానిని ప్రజాస్వామ్య పద్ధతులలో జరిపించకుండా ఈ ప్రభుత్వం దీనినే ఇన్ కెమెరాలో విచారించాలనే

అంశ విధించింది. నేను కమిషను ఆఫ్ ఎంక్వయిరి ఏక్ట్‌ను చదివాను. దానిపై వచ్చిన రూలింగ్సును. కామెంట్సును, సాధ్యమైనంతవరకు చదివాను ఎక్కడా కూడా ఈ ఎంక్వయిరి ఇన్ కెమెరాలో జరిపించడానికి ఆదేశించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి గాని. కేంద్ర ప్రభుత్వానికి గాని ఉన్నట్లుగా లేదు. చట్టములో లేనేలేదు. ఎలాంటి ప్రిసిడెంటు కూడా లేదు. ఒకసారి మీరు ఒక కమిషన్‌ను వేసినప్పుడు, ఆ కమిషనుకు పరిమితమైన అధికారాలు ఉన్నప్పుడు, పరిమిత మైన అధికారాలతో పరిమితమైన సమాచారంతో పరిమితమైన చర్యలు మాత్రమే తీసుకోడానికి ఉద్దేశించినటువంటి కమిషన్ కూడా ఇన్ కెమెరా అని చెప్పినారు అంటే అది ఏ చట్టములో, ఏ సెక్షను ప్రకారం మీకు ఆ అధికారం సంక్రమించిందని నేను ముఖ్యమంత్రిగారిని అడగదలచాను. ఇన్ కెమెరా ఎంక్వయిరికి ఉపయోగించ కుండా ఈ కమిషన్‌ను విత్‌డ్రా చేసుకోవడమె. ఈ కమిషను మాకు అక్కర లేదు అనడం అర్థం ఉంటుంది కాని ఇన్ కెమెరా అని చెపితే దాని వలన ఈ పరిమితమైన ఉద్దేశాన్ని సాధించుకోడానికి కూడా వీలులేదు. కాబట్టి నేను ప్రభుత్వాన్ని స్పష్టంగాకోరేదీ ఏమంటే ఈ భార్గవ కమిషను సాగించుతున్నది. పరిమితమైన ఎంక్వయిరీ అయినప్పటికి ప్రజాస్వామ్యం లో దానికి ఒక పాత్ర వచ్చింది, ఒక స్థానము వచ్చింది ఇప్పుడు ఉన్న ఈ ప్రజాస్వామ్య పరిణామా లలో అది ఒక స్థాయి సంపాదించుకుంటొంది. దానిని కొనసాగ నివ్వండి, దాని కార్యక్రమాలు నిర్వహించ నివ్వండి. ఏ పరిమితములో అయినా తన రిపోర్టు ఇవ్వ నివ్వండి. ఆ తరువాత మీరు దాని యొక్క మోతాదు ఏమిటి, బలా బలాలు ఏమిటి, ఎవరి మీద ఎంత ఆరోపణ చేస్తారు, ఎవరిని ఎక్యూజ్డ్ కిందకి పెడతారు. ఆవి అన్ని దృష్టిలో పెట్టుకొని మీరు ఎంటువంటి పరిష్కారం చేయ దలచుకున్నారో, ఐ. పి. సి. కిందకి ఎవరిపైన కేసులు పెట్టి ఏ విధంగా శిక్షలు వేయదలచుకున్నారో అవి చేయండే తప్ప అసలు కమిషన్ గొంతు పిసికి వేసే పద్ధతిని పెట్టినట్లయితే ఈ ప్రభుత్వం ఒక ప్రజాస్వామ్య సాంప్రదాయం అనుసరించే సందర్భంలో సాగుతున్న, నడుస్తున్న ప్రజాతంత్ర కార్యక్రమాన్ని నిర్వహించ పీయడానికి వీలులేకుండా గొంతు పిసికివేసి, గొంతు నులిమి నట్టయితే ఆ అపకీర్తి ఈ ప్రభుత్వానికి వస్తే ఆ అపకీర్తిని ఈ ప్రభుత్వము సంపాదించుకోకుండా ఈ ప్రచారం ఇంకా సాగిపోతే ఈ ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా నులిమి వేసిన సందర్భంలో ప్రతిపక్షాలు చూస్తూ కూర్చోడం సాధ్యం కానేకాదు. కాబట్టి మేము మళ్లీ ప్రభుత్వాన్ని ఖచ్చితముగా అడగదలచు కున్నాము. ఈ భార్గవా కమిషన్‌ను కొనసాగనివ్వండి. తుదకు మరి ఈ పద్ధతిలో కాని సమయం పడుతుం దని చెప్పి భయము ఉన్నట్లయితే కనీసం 2, 3 కేసులు సంపూర్ణంగా విచారణ జరిగి సత్యమంతా బైటికి వచ్చి అది అంతా ఒక చోటికి వచ్చి ఒక రికార్డు అయితే ఆ మచ్చుతునక దాని యొక్క ఉద్దేశాన్ని, గతములో జరిగిన, చరిత్రలో సాగిన కర్మకాండను స్పష్టంగా ప్రపంచానికి చాటిచెప్పగలుగుతుంది. ఆ మాత్రం విచారణకయినా ప్రభుత్వం సహకరించాలి. ఇదివరకటి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మీ అంతట మీరు ఇన్ కెమెరా అని నిషేధించే పద్ధతి కూడదని దానిని ఇదివరకటి వలెనే కొనసాగనివ్వమని మనవి చేస్తున్నాను. ఇలాగ సాగితే ఇది ప్రజాస్వామ్య పరిణామాలను అరికట్టడానికి ప్రభుత్వం చేసిన చర్యగానే దానిని విమర్శించవలసి వస్తుందని మీకు మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చిపురుపల్లి): —అధ్యక్షా, ఈ భార్గవ కమీషన్ విచారణ బహిరంగంగా జరగాలాలేక ఇన్ కామెరా జరగాలా అనే చర్చలోకి పోయేముందు కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావలసి వుంది. అసలు యీ కమీషన్స్ యీ రోజున ఒకతతంగా, ఒక ఫార్సుగా తయారైన విషయం మనమే కాదు, దేశంలోని మేధావులు యీనాడు అనుకుంటున్నారు. ఎందుకంటే ఈ కమీషన్స్ కేవలం ఏదో ఒక పక్షం తాలూకు, లేక యింకొక వ్యక్తిపై దుమారం రేపడానికో లేక ఒక డిపార్టుమెంటు పై కక్ష సాధింపుకో వేదికలుగా తయారైనవనేది సర్వత్రా ప్రజలలో వ్యాపించిపోయింది. ఈ కమీషన్స్ పట్ల ప్రజలు విసుగెత్తిపోయి, నాడు విశ్వాసంకూడా పోయింది. ఇందులో నిజాయితీ వున్నదనిగాని, న్యాయబద్ధంగా యివి చేస్తాయనిగాని విశ్వాసం ప్రజలలో లేదనేది, అసలు యీ కమీషన్స్ గురించి....

Sri S. Jaipal Reddy:— On a point of order, Sir. Nobody can cast aspersions upon the impartiality or truthfulness of the Commission.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:-నిజాయితిపై శంక కలిగింది అంటున్నారు వారు.

Mr. Speaker :— There is no point of order.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—వారు జనరలైజ్ చేస్తూ, బ్రాడ్‌గా, స్వీపింగ్‌గా కమిషన్స్ యూస్‌లెస్ అని, ఎంక్వయిరీ ఆఫ్ కమిషన్స్ యాక్టు పనికిమాలినదనే చెబుతున్నారు. ఆ స్వీప్‌లోనే యింకొంచెం ముందుకుపోయి అసెంబ్లిస్ యూస్‌లెస్ అని అంటే బాగుంటుందేమో.

శ్రీ సిహెచ్. శ్యామలరావు:-అధ్యక్షా, దయచేసి నా ఉపన్యాసం మొత్తం విన్న తరువాత ప్రతిపక్షం వారు వారి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. ఈ రోజున యీ కమిషన్స్ విచారణకు సంబంధించి ప్రజాభిప్రాయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చే హక్కు నాకువుంది. పైగా, యీ విచారణకు సంబంధించే మొన్న ముఖ్యమంత్రిగారు సమాధానంలో స్పష్టంగా చెప్పారు, దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగినప్పుడు, లేదా ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడినప్పుడు, అది హింసా చర్యలు కానివ్వండి లేక దొంగతనాలు కానివ్వండి డెకాయిటీ కానివ్వండి, మరొకటి కానివ్వండి, ఏదయినప్పటికి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి బాధ్యత వహించవలసి వుంటుంది. ఒకవేపు అటువంటి పరిస్థితి మీకు వస్తే మీరు ఏమి చేస్తారని ప్రశ్నకు జవాబు చెబుతూ మా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు —పరిజాస్వామ్యాన్ని రక్షించడంలోగాని, శాంతిభద్రతలునెలకొల్పడంలోగాని, ఒకవేళ ఆహుతిఅయ్యే పరిస్థితివస్తే అందుకు నేను సిద్ధంగా వున్నాను అని మా నాయకుడు చెప్పారు. అయితే, అటువంటి పరిస్థితే వచ్చి నప్పుడు ఆయనేకాదు, ఇందిరా కాంగ్రెసులో వున్న శాసనసభ్యులం అందరం ఆహుతి కావడానికి సిద్ధంగా వున్నామని మాముఖ్యమంత్రితో శాంతిభద్రతల పరిరక్షణలో, సర్వవిధాలా సహకరించడానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను.

పోతే, ఈరోజున నక్సలైట్స్‌పైన అమితమైన అభిమానాన్ని ప్రదర్శిస్తున్న ప్రతిపక్షంవారు గతంలో నక్సలైట్ల యెడల ఎటువంటి వైఖరి ప్రదర్శించాలనే విషయం వుంది నేను శ్రీకాకుళం జిల్లానుండి వచ్చిన వాడిని. ఇప్పుడు ప్రతిపక్షస్థానంలో నాయకులుగా కూర్చున్నవారు ఆ నాడు నక్సలైట్స్ గురించి వివిధమైన స్టేట్ మెంట్స్ యిచ్చారో మీదృష్టికి తీసుకువస్తాను. 1969లో సోంపేటలో అప్పుడు రాజకీయమైన.....

Sri S. Jaipal Reedy :— He is going into the merits of the issue. None of us are defending the philosophy or the activities or the proclivities of the Naxalites. Secondly, he is going into the merits of the issue. He must say whether the proceedings should be in-camera or public. Mr. Srinivasul Reddy has already raised a Point of Order and you have upheld it.

Mr. Speaker :— He is not going into the merits of the Bhargava Commission Report.

ఆయన జనరల్‌గా, యిదివరకు ప్రతిపక్ష నాయకులు నక్సలైట్స్ గురించి చేసిన స్టేటుమెంట్స్ చదువుతున్నారు,

That statement is already before the public. Therefore, I rule there is no Point of Order in what he raised. You can continue.

Sri Ch. Shyamal Rao :— Sir, Former Swatantra Party top leader and now Janata top leader in the State, Sardar Gouthu Latchanna while participating in the debate in 1970-71 annual budget in the Council said " the Government is colluding with the naxalite movement in Srikakulam district. Otherwise why should it not take effective measures to control it? "

అదేవిధంగా యీరోజున మనప్రతిపక్షంలోవున్న జైపాల్ రెడ్డిగారు యిచ్చిన స్టేట్ మెంట్ కూడా చదువుతాను.

Sri S. Jaipal Reddy presently very busy condemning the brutal attack on naxalite by police, forgets what he said just two years ago on 5th February 1975. Then he was a Congress member, putting a supplementary in the Legislative Assembly, he asked the Chief Minister: " It is said that this (naxalite) menace is extended to Kurnool district also. Has the Government taken note of it?

ఈరోజున నక్సలైట్ గురించి ఎవరయితే వల్లమాలిన అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారో వారు ఆరోజుల్లో నక్సలైట్స్‌ను పురితియ్యాలని చెప్పారు. అచ్చన్నగారు యీరోజున నక్సలైట్స్ గురించి అభిమానాన్ని వ్యక్తంచేస్తున్నారు.

Sri S. Jaipal Reddy :— On a Point of Order, Sir. I want to submit my personal explanation. He is referring to me. I am entitled to speak. I am not denying the statement, I am still standing by the statement. How do you tackle the menace? Are you going to

tackle it by tying the people to the trees and killing? That is the question I am putting.

*Sri S. Alwar Das:- Point of Order, Sir.

Mr. Speaker:— What is your Point of Order?

*Sri S. Alwar Das :— The point of order should relate to the interpretation of the Rules of this House or the Articles of the Constitution relating to this House.

దానికి ఏమీ సంబంధం లేకుండా, అనవసరమైనమాటలు తీసుకొచ్చి అక్కడ మా సైము అంతా వారు వృధా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చెయ్యడం లేదు కూర్చోండి

(శ్రీ) సి. హెచ్. శ్యామలరావు :—ఈ విధంగా సోంపేటలో అప్పటికి ఉన్న నక్సలైట్స్ హింసావిధానాన్ని పాల్పడకపూర్వమే దానిని కల్లోలిత 1-30 p.m.
పాంతంగా పరికటించాలని .....

మిస్టర్ స్పీకర్ :—దయచేసి భార్గవా కమిషన్‌కు సంబంధించి మాట్లాడండి.

(శ్రీ) సి. హెచ్. శ్యామలరావు : (శ్రీ)కాకుళం జిల్లా వాడిని. కమీషన్‌ను గురించి చెప్పేముందు కొంచెం చరిత్ర చెప్పనివ్వండి.

Mr. Speaker : The issue before the House is whether the whole Bhargava Commission should be in-camera or not. You should confine to that only.

(శ్రీ) సి. హెచ్. శ్యామలరావు :—:పతిపక్షాల వారు వారి తాలూకు అభిపాయాలు చెప్పడానికి మీరు అవకాశం యిచ్చారు. స్థూలంగా కేవలం అవునా కాదా అనే పాయింట్ కాదు. పతిపక్షాల వారు విషయాన్ని చర్చకు తీసుకువచ్చారు. మాకు అవకాశం యివ్వకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : భార్గవా కమిషన్ విషయంలో మాట్లాడండి. దానిని ఎక్స్‌టెండ్ చేయాలంటే చేయవచ్చు. భార్గవా కమి మీద కవ్‌షైన్ అయి యిన్ కెమెరా పెడుతున్నాము. అది అవసరమా లేదా, బహిరంగ విచారణ పెట్టడం మేలా అనే విషయం మీద మాట్లాడండి.

(శ్రీ) సి. హెచ్. శ్యామలరావు :—ఆ విధంగా ఆరోజున నక్సలైట్స్‌ను ఉరితీయమని చెప్పి ఈ రోజున భార్గవా కమిషన్ యిన్ కెమెరా విచారణ జరపాలనే వాదన సహేతుకం కాదని నేను అంటున్నాము. ఈ కమిషన్‌ను రద్దు చేయడం అవసరమని అంటున్నాను. (Shame, Shame, Shame.) ఎందుకంటే ఈ కమిషన్ జుడిషియల్‌గా కాస్ట్ చేసి శిక్షింపబడిన వారిని కూడ తిరిగి విచారణ చేస్తున్నది. పజలలో విశ్వాసం లేని కమిషన్. ఇన్ కెమెరా చేయాలా, ఆపెన్ కెమెరా చేయాలా అనే వాదన అవసరం అని నా ఉద్దేశ్యం దేశం మారింది. పజలు మారినారు. ఈ రోజున కమిషన్స్ తతంగంలో పడి అక్కడ జరుగుతున్నటువంటి వ్యవహారం ఏమిటి ? మూల కారణం ఏమిటి అనేది వదిలిపెట్టి, పోలీసులు చేసినాము,

యింకెవరో చేసినారు అనే వాదన సహేతుకమైనది కాదు. ఈ రోజున పరిపాలనావారికి గాని, పరిపుత్వ పక్షంలో ఉన్న మాకు గాని గత పరిపుత్వం ఏమి అమలుపరించినదో అనవసరం. ఈ రోజున చెన్నారెడ్డిగారి పరిపుత్వం నూతన వైఖరిని నక్సలైట్స్ విషయంలో అనుసరించడానికి సిద్ధంగా వున్నది. ఈ నక్సలిజం ఎందుకు వచ్చినది? రావడానికి కారణం ఏమిటి? దారిద్ర్యం. అక్కడ పోలీసులు చంపినారా, ఎవరు చంపినారు. అనేది కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అక్కడ నివసిస్తున్న గిరిజనులకు స్వాతంత్ర్యం వచ్చినట్లు తెలియదు. మహాత్మా గాంధి ఉన్నట్లు తెలియదు. ఈ పరిపంచానికి దూరంగా, స్వేచ్ఛకు దూరంగా ఈ ఐశ్వర్యానికి దూరంగా అక్కడ నివసిస్తున్న వారు ఆకులు అలములు తినే అడవి మానవులు, ఆధ్వాన్న పరిస్థితిలో ఉన్న వాడు ఎందుకు ఈ అన్యాయానికి పాటుపడినాడు అంటే కేవలం దారిద్ర్యం. దారిద్ర్యంతో అలమటిస్తున్న కొంతమంది ఉగ్రవాదులు నక్సలైట్స్ అనబడేవారు అనుకోండి, రెచ్చగొట్టడం వల్ల తెలియని తీవ్రశక్తులతో నడిపిస్తూ వచ్చారు. కొన్ని దౌర్జన్యాలు చేసినారు. కాని ఈ రోజున పరిస్థితులు మారినాయి. నక్సలైట్స్ దృక్పధంలో మార్పు వచ్చినది. చాల మంది జైళ్ళ నుంచి బైటకు వచ్చిన తరువాత కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నారు. మనమందరము ఏకమై ప్రజాస్వామ్యబద్ధంగా తీర్చిదిద్ది పౌరులుగా తయారు చేయడానికి ప్రయత్నం చేద్దాము. ఈ దోపిడితనాన్ని అంతం చేసి నక్సలిజం లేకుండా చేద్దాము. మౌలికమైన ఈ విషయాన్ని పిడిచిపెట్టి యిన్ కెమెరా, అవుట్ కెమెరా అనే దానిని గురించి వాదోపవాదాలు అనవసరం. ఈ రోజున వెనుకబడిన జాతుల కోసం, హరిజనులు, గిరిజనులు కోసం అన్ని విధాల కృషిచేసి ముందుకు వెడుతున్నాము. ఈ తరుణంలో నక్సలిజం అనేది దారిద్ర్యం మీద వచ్చిన పోరాటంగా అర్థం చేసుకొని, మూల కారణం అయిన భూస్వాముల దోపిడి తనాన్ని పోగొట్టి, వడ్డీ వ్యాపారులను కట్టుదిట్టం చేసి దారిద్ర్యమును నిర్మూలించిన వాడు నక్సలిజం రావడానికి అవకాశం లేదు. ఆ రోజున ఈ కమిషన్ అక్కర లేదు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న ఈ కమిషన్‌ను రద్దు చేయమనే నా అభిప్రాయమును ముఖ్యమంత్రిగారికి, సభకు మనవి చేస్తూ యికముందు నక్సలైట్స్ విషయంలో మా పరిపుత్వం తీసుకొనే దృఢవైఖరి గురించి ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని హృదయపూర్వకంగా బలపరుస్తూ, తమరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా, జూన్ 25, 1975 రాత్రి లోక్‌నాయక్ జైప్రకాశ్ నారాయణ్‌ను, యిప్పటి పరిధానమంత్రిగా ఉన్న మొరార్జిదేశాయ్‌గారిని, యిప్పటి జనతా పార్టి అధ్యక్షులు చంద్రశేఖర్ గారిని, యింకా వేలాది మందిని కారణం చూపించకుండా జైలులో పెట్టినటువంటి ఇందిరాగాంధి అనుయాయులకు కమీషన్‌ల యొక్క విలువ ఏమి అర్థం అవుతుంది? అర్థం కాదనే విషయంలో ఏమి ఆశ్చర్యం లేదు. కనీసం రెచ్చగొట్టి యిప్పుడు వీరి నాయకులను మీసాక్రింద అరెస్ట్ చేయమని చెప్పినప్పటికి.... (యింటరప్షన్

కమిషన్‌ల విషయం చెప్పారు. కమిషన్‌లను రద్దు చేయాల్సిన అవసరం లేదు. కమిషన్‌లలోనే విశ్వాసం వున్నది. మీసాలో విశ్వాసం లేదు. ఇంతమందిని అరెస్ట్ చేసినవారిని శిక్షించడానికి వేరే మార్గాలలో పోవడంలేదు. న్యాయవిచారణజరిపి సక్రమమైన మార్గాలద్వారానేవారిని శిక్షించడానికి ఉన్నామనే విషయం ప్రభుత్వ దృష్టికి తేవడానికి ఈ విషయం మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం విషయం మొట్టమొదట నుంచి చూస్తున్నాము, మూడు మాసాలు అయింది. మొన్నటి సంఘటనలు జరిగినాయి. కేవలం పోలీసుల చేతులలో కీలుబొమ్మలుగా మాత్రమే ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదా అనే అనుమానం కలుగుతున్నది. ఆ అనుమానం పోగొట్టే బాధ్యత ఈ ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రిపైన వున్నది. పోలీసులను ఈ విధంగా భుజాన వేసుకోని సమర్థించాల్సిన అవసరం ఏమి వున్నదో తెలియడం లేదు. పోలీస్ మొరేల్ మొరేల్ అని 24 గంటలు చెవిలో యిల్లు కట్టుకొని ముఖ్యమంత్రిగారి దగ్గర చెపుతూ ఉంటే ఆ మాటలనే అయన చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకు ఒక బాధ్యత, ధర్మం, న్యాయం వున్నది. ఈ న్యాయాన్ని, ధర్మాన్ని తప్పి ప్రజలకు ధర్మాన్ని చేకూర్చలేని ఈ పోలీసులు గాని, ఈ సంఖ్య గాని తనను కాపాడలేవు అనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాను. భార్గవ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వమే వేసి ఉండాల్సింది. మేమందరము కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చినాము, చెప్పాము. అమాయకులైన పిల్లలను అడవులలోకి తీసుకువచ్చి కాల్చి చంపేశారు చదువుకొనే వారిని. అందలో మెడికల్ కాలేజి స్టూడెంట్స్ ఉన్నారు. ఇంజనీరింగ్ కాలేజి స్టూడెంట్స్ ఉన్నారు. అనేక వేల మందిని కాల్చి చంపేశారు. వీరు ఎవరినైనా చంపారా ? అటువంటిది ఏదైనా ఉంటే వారి మీద చర్య తీసుకొని వారిని ఉరి వేయమనండి. అమాయకులైన వారిని ఎన్‌కౌంటర్స్ అనే పేరుమీద విచారణ లేకుండా చేయడం అక్రమం అన్యాయం కేంద్రం దానిమీద విచారణ జరిపించాలి అన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని ఆశపడ్డాము. ఈ లోపల అప్పటి ముఖ్యమంత్రి సెంటర్‌తో ఏమి చెప్పారో ఏమి ప్రార్థించారో గాని కేంద్ర ఆదేశం ప్రకారం ఈ కమిషన్ వేయడం జరిగింది. అనాలోచితంగా, తొందరపాటుగా రహస్యంగా విచారణ జరగాలి అని చెప్పినట్లుయితే అది చాల పొరపాటు అవుతుంది. ప్రజలలో చాల వ్యతిరేకమైన ప్రభావం దీనిపైన పడుతుంది. ఎక్స్‌జస్టిస్ తార్కుండేగారి అధ్వర్యాన లోకనాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఈ కమిషను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్నటువంటి కన్నాలిరామన్, ప్రతాపరెడ్డి, సుప్రీంకోర్ట్ అడ్వకేట్ అయిన అడల్ పౌరే వీరందరు యిన్‌వెస్టిగేట్ చేశారు. ఆ రోజులలో ఎట్లా యిన్‌వెస్టిగేట్ చేయడం జరిగింది ? అప్పుడు పౌర హక్కులు భంగపరుప బడ్డాయి. అమాయకులైన వారు ఈ విధంగా చంపబడుతున్నారని హరియొక్క ప్రాణాలను రిస్క్ చేసి కొన్ని ఫోట్ల యిన్‌ఫర్మేషన్, సాక్ష్యాలు గాదర్ చేయడం జరిగింది. ఆ సాక్ష్యాలు తీసుకొని వచ్చిన తరువాత పరిస్థితులు మారినాయి. మారిన తరువాత కొంత ధైర్యంగా ముందుకు రాగలిగారు. వచ్చిన తరువాత ఈ కమిషన్ విచారణ జరుపుతున్నది. కమిషన్‌చే బహిరంగ విచారణ జరిపించడానికి

వెంగళరావుగారు సిద్ధ పడ్డప్పుడు ఆయనను భుజాన వేసుకొని రావలసిన బాధ్యత చెన్నారెడ్డిగారికి ఎందుకు వచ్చిందో, ఈ కీటుకు నాకు అర్థం కావడం లేదు. ఆ నాడు వెంగళరావుగారు రహస్యంగా ఈ విచారణ జరగాలని అడగ లేదు. ఇప్పుడు భయం పోలీసులకు. ఎవరి బాధ్యత అనేది కమిషన్ నిర్ణ యిస్తుంది. ఏ కమిషన్ అయినా రహస్యంగా జరుపమనే అధికారం మనకు ఉన్నదా లేదా అనే విషయంలో కూడ కొందరు సోదరులు చెప్పారు. ఈ అధి కారం మనకు లేదు. ప్రజలకు తెలుసుకొనే హక్కు ఉన్నది.

1-40 p.m.

ప్రజలను ఈ విధంగా మభ్యపెట్టడం పనికిరాదు. జంపాల చంద్రశేఖర ప్రసాదు వాని తల్లిదండ్రులకు ఒకే కొడుకు. అతడు ఎవరినైనా చంపాడా? అటువంటి వారిని అడవులలోనికి తీసుకువెళ్లి చంపితే నిజం తెలుసుకొనే హక్కు ప్రజలకు లేదా అని నేను అడుగుతున్నాను ఈ విధంగా భయభ్రాంతం చేస్తుంటే పోలీసులకు రక్షించడానికి ఉన్నారా అంటున్నాను. ఇంతకుముందున్న ముఖ్య మంత్రిగారు ఏమైనా ప్రభావం చూపుతున్నారేమో మనకు తెలియదు. పోలీసు అధికారులకు భయం ఎందుకు? ఎవరి ఆదేశం ప్రకారమైనా చేసిఉంటే వారు ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలి. ఎవరినైనా హత్యలు చేయడానికి పోలీసు అధికారులకైనా ధైర్యం ఉంటుందని నేను అనుకోను, బంప్ ఆఫ్ అంటే కాల్చి వేయమని—అది కోడ్ వర్డ్ అట. అటువంటి వారిని రక్షించవలసిన అవస రం ఏమి వచ్చింది ముఖ్యమంత్రి గారికి? వారికి ప్రజలను కాపాడవలసిన అవసరం లేదా? ఇటీవల జరిగిన దానిపై చెన్నారెడ్డిగారు పోలీసులకు సంబంధించి జుడీ షియల్ ఇంక్వైరీ వేసారంటే అదిహర్షించదగినది. హర్షించాము. దానివల్ల వారి మొరేల్ గురించి భయపడవలసిన అవసరం ఏమి వచ్చింది? భార్గవా కమీషను వారు రహస్యంగా చేయవలసిన ఆలోచన గురించి మరచిపోలవసిందిగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. మన సోదరుడు చెప్పాడు. నక్సలైట్ల గురించి ఎంత చేసినప్పటికి ఏమి చేయగలిగారు? ఎమెర్జెన్సి పెట్టారు. ఆకాలంలో వారందరిని జైళ్లలోవేసే ఏమైనా ఆగిందా? ఈ విధంగా ఉద్యమాలను ఆణచివేస్తాం. రూపు మాపుతామనే విషయమై నాకు విశ్వాసం లేదు. సోషలిజం ద్రూ బాలెట్ బాక్స్ అని మనం చెబుతు వచ్చాం. ఆ బాలెట్స్ బాక్స్ ఏమైనదో మనకు తెలియదు. ఇంతకాలంగా చెబుతున్న సోషలిజం ఎంతవరకు తెచ్చారని ప్రజలు యువకులు, విద్యార్థులు అనుమానపడి ఉద్యమాలు జరిపి అందులో కొన్ని ఉద్రిక్త మైన సంఘటనలు జరిగి ఉంటే తప్పు మనది కాని వారిది కాదు, వారిలో ఏ విధంగా మార్పు తెస్తామనేది చూడాలి. దానిని ఏ విధంగా అమలు చేసి సమా జాన్ని మార్చగలమని చూడాలి. వేద ప్రజలను మోసగించబడటమనేది ఉండ కూడదు. వేదప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గౌరవించవలసిందే. మేముఎదో ఉద్యమాన్ని నడిపించి మిమ్మల్ని పడగొడతామని సందేహాలు అక్కరలేదు. ఎప్పు డైతే ప్రజలను కంట్రోల్ చేసుకోలేకపోతారో, ప్రజల అభీష్టాలను నెరవేర్చలేక పోతారో అనాడు వచ్చే ఉద్యమాలకు ఎవరు బాధ్యులు కారు. భూసంస్కరణల్ని విషయమై కూడ సందేహాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు ఎక్కడో

స్టేటుమెంట్లు ఇచ్చారట. నక్సలైట్లు కానిమరొకటి కాని ప్రజలనుంచి వచ్చే ఉద్యమాలను లాఅండ్ ఆర్డర్ ఉద్యమాలుగా భావిస్తే ప్రజలుఆహుతి అవుతారు. ఇటీవల పోలీసులపై వచ్చిన దానిలో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆహుతి అయేది మనం కాదు, వారు. వారికిఅటువంటి పరిస్థితి కల్పించకుండా మనం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుంది. ఇన్ కెమారా విచారణ అంటే రెచ్చగొట్టడం తప్ప మరేమి కాదు. దీనికి బాధ్యులు మీరే అవుతారని చెబుతున్నాను. ఇటువంటి ఆలోచన విరమించుకోవాలని ఇటువంటి నిర్ణయం చేసేటప్పుడు కేంద్రాన్ని సంప్రదించాలని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ. పి. వెంకట్రావు :— అధ్యక్షా, చాలా సున్నితమైన సమస్య. నక్సలైట్లకు పోలీసులకు మధ్య ఉన్న సమస్య కాదు. నక్సలైట్లకు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న సమస్య. మొదటి నుంచి దీనిని సాంఘిక సమస్యగానే గుర్తించాము. నక్సలైట్లను కాల్చాలని కాని నక్సలైట్ల పేరుతో ఎవరినైనా చంపితే వారిని రక్షించాలని కాని ప్రభుత్వ లక్ష్యం కాదు, నక్సలైట్ల విధానాన్ని ఒక సిద్ధాంతంగా దేశంలోని ఏ రాజకీయ పక్షమూ హర్షించ లేదు అదే విధమైన పార్టీలు కూడా ఈ సిద్ధాంతాని హర్షించలేదు. వారికి అండగా ఏదో ఒక రూపంలో ఉండవచ్చును. కొంతమంది యువకులు దేశంలో జరుగుతున్న కార్యక్రమాలు చూసి ఆ రకమైన నిర్ణయాలకు వస్తున్నారు, వారిని ఏ రకంగా మార్చుకోవాలి అనే మాట 1967 లో నక్సలబరి ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి ఉంది. నక్సలబరి ఉద్యమంద్వారా తాము అనుకున్న ఆశయాలు సాధించుకోవాలని కొంతమంది పెద్దలు అనుకుంటే వారిని కూడా మనం పెద్దలుగానే గౌరవిస్తున్నాము. నక్సలైట్ వాదాన్ని ముసుగుగా చేసుకుని ఈ దేశంలో ఎన్ని వేలమందిని హతమార్చారో ఆ విషయమై ఎవరైనా మాట్లాడారా అంటే ఇంతవరకు మాట్లాడలేదు. తార్కుండీ కమిటీ ఈ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ పెద్ద మనిషి ముందు నక్సలైట్ల చేతులలో చనిపోయిన కుటుంబాల గురించి ఎవరైనా ఒక రిపోర్టు ఇచ్చారా అంటే లేదు. విచారణలో సరైన పద్ధతి తార్కుండీ గారు అవలంబించారా అని అడుగుతున్నాను. లక్ష్మీకాంతమ్మ గారు మనవిచేశారు — మేము ఢిల్లీ వెళ్లి వారి ముందు నిలబడ్డాం. వెంగళరావు గారు వ్యక్తిగతమైన కక్షలతో మర్డర్లు చేయించారని అందుకు వెంగళరావు గారిపై కమిటీ వేయాలని చెప్పాం, అని మీరే కమిటీ వేసుకోవాలని కేంద్రం వారు వెంగళరావు గారికి అప్పగించారని చెప్పారు. తర్వాత వారు కమిటీ వేసుకుంటే మీరు వేసుకోడానికి లేదని చెప్పారు. వెంగళరావు గారిని మీరు వేసుకోవచ్చునని అన్నారు. తార్కుండీ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం వారే కమిషనును వేస్తే వీలైనా ఉండేదేమో అనుకునే - వారం. వారి చేత ఒక రిపోర్టు తయారు చేయించారు, అక్కడనుంచి మీరు వెళ్లి చెప్పాలంటే. వెంగళరావు గారి పాత్ర ఉందని ప్రతిపక్షాల వారు చెబుతుంటే కేంద్ర ప్రభుత్వం మీరు మరల వెంగళరావు గారికే పర్మిషను ఇచ్చినంతవల్ల ఈ ఫా కమీషను వేసారు. ముఖ్యమంత్రిగారు మూడు పాయింట్లు చెప్పారు. నక్సలైట్లు జరిపిన అన్యాయాలను దురాగతాలను వారు కోరుకునే సమాజం గురించి బజారులలో

చర్చలలో పెడితే సామాన్య మానవుడు గుండెలపై చెయ్యి వేసుకుని నిదరి పోగలడా అని అడుగుతున్నాను. 1967 నుంచి 1974 వరకు శ్రీ కాకుళం అడవులలో జరిగినవేమిటో అందరికి తెలుసునాఅని అడుగుతున్నాను. సుందరయ్య గారికి తెలిసి ఉండవచ్చును. నేను స్వయంగా చూచాను. బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గానికి ఒక రిపోర్టు సబ్‌మిట్ చేసాం. దీనిని ఒక సాంఘిక సమస్యగానే తీసుకున్నాం. పోలీసు బలగం వల్ల లాభం ఉందని అనుకోలేదు. మన కుర్ర వాళ్ళను వెనుకకు తేవాలనే అనుకున్నాం. కౌన్సిలులో బ్రహ్మానందరెడ్డి గారిని అడిగారు వరంగల్లులో కుర్రవాళ్ళు రైల్వే లైన్సు మొత్తం తీసివేసి రైళ్ళను పడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు యాక్టివ్‌గా చర్య తీసుకోవడం లేదని అడిగారు. ప్రొసీడింగ్స్ తీస్తే కనిపిస్తుంది. నేను ఆ రోజున అడిగాను — వారితో సంప్రదింపులు జరుపుతారా అంటే అటువంటి వారితో సంప్రదింపులు జరపడానికి లేదన్నారు. ఆరోజున ఎమ్. ఎల్. నారాయణ గారికి ఉరి శిక్ష పడితే దానిని తగ్గించడానికి అప్లికేషన్లు పెట్టిననాడు కాంగ్రెసు హై కమాండు భారత ప్రసిడెంటుకు తగ్గించాలని చెప్పడం జరిగింది.

1-50 p.m. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము ఏమి చెబుతున్నది. పేపర్స్‌లో పబ్లిష్ చేయడానికి వీలులేదు. ప్రజలు ఊరేగింపుగా వచ్చి వినడానికి వీలు లేదు. కోర్టులో మాదిరి విచారణ జరుగుతుంది. బహిరంగంగానే జరుగుతుంది. సంబంధించిన వారిముందు జరుగుతుంది. ప్రొసీడింగ్స్ ఎక్కడికక్కడ నోట్ చేయబడుతాయి. అని ప్రభుత్వం చెబితే దీనిలో జరిగే అన్యాయమేమిటో నాకర్థము కావడములేదు. ముఖ్యమంత్రిగారు తప్పుదారి పట్టించే అవకాశము ఎక్కడ వుందో అర్థము కావడం లేదు. పబ్లిష్ చేయకూడదనేది తప్ప ఇంకేమీ లేదు. దీనికి ఇన్ కెమెరా మీటింగు. భార్గవ కమీషన్ మూసివేసి వెళ్ళిపోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చినదో అర్థము కాకుండా వుంది. పోలీసు వారిది ఎక్కడైనా తప్పు వుంటే వారిని శిక్షించాలని ముఖ్య మంత్రిగారు కూడ ఒప్పు కుంటున్నారు. ఎంక్వయిరీ ఓపెన్ రికార్డ్స్‌ద్వారా జరుగుతున్న సమావేశము బహిరంగ విచారణ కాక ఏమి అవుతుంది? అందువల్ల నేను ముఖ్యమంత్రిగారితో వికీభవిస్తున్నాను. పోలీసు మొరేల్ విషయము కాదు. ప్రజల మొరేల్‌కి సంబంధించిన విషయం కాని, నక్సల్ బరీ ఉద్యమముతో సంబంధమునికాదు. న్యాయమైన సమాజాన్ని సృష్టించడానికి కృషి చేయడం జరుగుతున్నది. వారిని ఏదో కాల్చాలని, ఉద్యమాలద్వారా సమాజములో మార్పు సాధించాలని కోరుకునేవారము కాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అధ్యక్షా, ఇక్కడున్న ప్రశ్న చాల లిమిటెడ్ స్కోప్. భార్గవ కమీషన్ అనేది యిప్పటివరకు ఓపెన్ ఎంక్వయిరీ జరుగుతూ వచ్చింది. యించుమించు 10 నెలలు జరిగింది. రెండు ఇన్సిడెంట్సు తీసుకుని దానిలో ఎవిడెన్స్ రికార్డు చేసారు. మొదటి ఇన్సిడెంట్ గారియావల్లి, రెండవది రామచంద్ర హత్యకు సంబంధించినది. ఈరెండు ఇన్సిడెంట్స్‌పైన తీర్పుచేసే కమిటి పరిధిలో సాక్ష్యము సేకరించడం జరిగింది. పోలీసువారి సాక్ష్యము కూడ కొంత వరకు రికార్డు చేశారు. ఇంత వరకు ఓపెన్ ఎంక్వయిరీ జరుగుతూ వచ్చింది.

ఈ రెండు ఇన్సిడెంట్సు పూర్తి కాకముందే ఈ క్షణములో మాత్తుగా ఇన్ కెమెరా మీటింగు జరగాలని అప్లికేషను పెట్టారు గవర్నమెంటు. ఇది ఎందుకు పెట్టారో? ఇంతవరకు ఓపెన్‌గా జరుగుతున్న ఎంక్వయిరీ ఈరోజున ఇన్ కెమెరా జరగవలసిన ఆగత్యము ఏమి వచ్చింది? దీనికి మోటివ్ ఏమిటి? ప్రిన్సిపుల్ ఏమిటి? ఎందుకు ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్ జరపాలని పట్టుదలతో వస్తున్నారో మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడ వాకు అర్థము కాలేదు. ఇట్లా ఇన్ కెమెరా జరపడంవల్ల ఏమి సాధించాలనుకొంటున్నారు? పోలీసు మొరేల్ పోతుందని అనుకొంటున్నారా? కాదు కొన్ని పిక్చర్స్ వస్తాయి. పెద్ద వారికి మాత్రమే అంటారు. వాటిని అందరూ చూస్తారూ ఏమి వుందో అని. ఈపుస్తకము ప్రొస్క్రైబ్ చేస్తున్నామంటారు. ఆ పుస్తకాన్ని అందరూ చదువుతున్నారు. ఆ పద్ధతిలో దీనికి కూడ ఇంకా ఎక్కువ పబ్లిసిటీ యివ్వాలనీ ఉద్దేశ్యమేమో. భార్గవ కమిషన్ విచారణలో ఏమిజరుగుతున్నదో తెలుసుకోవాలనే కుతూహలాన్ని ప్రజలలో విద్యార్థులలో కల్పించాలనే ఉద్దేశ్యమా? అయితే దానికి పర్దా వేయండి. లోపల దాచిపెట్టడానికి ప్రయత్నము చేయండి. దాని వల్ల ఎలాంటి ప్రయోజనము పోలీసు డిపార్టుమెంటుకు, ప్రభుత్వానికి చేకూరుతుంది రెచ్చగొట్టినట్లు అవుతుంది. అది ఏమైనా సక్రమముగా వుంటుందా? వుండదు అక్కడ జరుగుతున్నది రహస్యముగా వుండుటవల్ల రిపోర్టులయొక్క సెన్సేషనల్ వాల్యూ పెరుగుతుంది కమిషన్ చాలకాలము జరిగే అవకాశము లేదు. తార్కుండే కమిటీ సివిల్ లిబర్టీస్ ప్రూవ్ చేయవలసిన అవసరము వుండి చేస్తారని అన్నాము. దీనిలో బేసిక్ ప్రిన్సిపుల్స్ ఇన్‌వాల్వ్ అయినవి. పబ్లిక్ ఎంక్వయిరీ పబ్లిక్‌గా వుండాలి. సీక్రెట్‌గా వుండకూడదు. ఎక్స్‌ట్రాడివరి సర్‌కమ్‌స్టాన్సెస్ వుంటే సీక్రెట్‌గా పెడుతుంది. ముక్తదార్ కమిషన్ జరిగింది రేప్ కేస్. ఆ స్త్రీవచ్చి మానభంగము చేశారని పబ్లిక్ కోర్టులో చెప్పివది. ఆ కమిషన్ పబ్లిక్ ఎంక్వయిరీ చేస్తున్నది. ఆ కమిషన్ ఇన్ కెమెరా జరగాలని ఎందుకు అనుకోలేదు. భార్గవా కమిషన్ ఎంక్వయిరీ పబ్లిక్‌గా పెట్టడము వల్ల ప్రభుత్వ రెప్యుటేషన్‌కి, పోలీసు డిపార్టుమెంటు రెప్యుటేషన్‌కి ఏవిధంగా అయితే డేమేజ్ చేయగలదు? ఇట్లా చేయడమువల్ల ఉత్తరోత్తరా వచ్చే ప్రయోజనము ఏమివుంది? రాంగ్ వ్యూ తీసుకున్నారు. ఎర్రర్ ఆఫ్ జడ్జిమెంట్. రేపేకాని. కేసు విషయము వచ్చినపుడు ప్రభుత్వ దోరణి ముందు జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టవలసిన అవసరం వచ్చిందని. ప్రభుత్వము ఒప్పుకున్నది. చాలవరకు తోషం. దానిలో ఏమి జరిగిందీ విషయాలు తెలియడంవల్ల కొంతవరకు ఎమోషన్స్ తగ్గుతాయి. ప్రజలకు తృప్తి కలుగుతుంది. ఇదేపద్ధతిలో పబ్లిక్ ఎంక్వయిరీ భార్గవ కమిషన్ విషయములో కూడా జరిగితే రెండు నెలలలోపలనో, 3 నెలల లోపలనో పూర్తి చేయవచ్చు. తార్కుండే కమిటీ తరపున ఈ రెండు ఇన్సిడెంట్స్ పూర్తి చేయడానికి అవకాశము వుంటుంది ఆ పద్ధతిలో ఆలోచించండి. ఇందులో బేసిక్ ప్రిన్సిల్స్ ఇన్‌వాల్వ్ అయివవి. అని చెప్పాను.

Justice must not only be done but appear to be done....

Caesar's wife must be above suspicion..

శ్రీరాముడు సీతను అడవికి ఎందుకు పంపాడు? ఆమె నేరము చేసినదని కాదు. ఆమెపైనవున్న అపవాదును పోగొట్టాలనే ఉద్దేశ్యముతో అడవికిపంపాడు. ఇది మన రాష్ట్రానికి సంబంధించినదే కాదు. ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. The Bhargava Commission has attracted the attention of all the Civil liberties of the entire world..... ఆంధ్రప్రదేశ్ కి సంబంధించినదే కాదు. ఇంతవరకు పబ్లిక్‌గా జరిగినది ఇప్పుడు ఇన్ కెమెరా చేసి సెన్సేషనల్ సీక్ ఎందుకు తయారు చేస్తున్నారు? వారికి ఎవరు సలహా యిస్తున్నారో తెలియదు. మొరేల్ దెబ్బతింటుంది అంటున్నారు. అది పొరపాటు. వాటర్ గేటు ఉదంతం తీసుకోండి. The President of America is the most powerful man in the world "Watergate, is a small issue. After all it is a small thing. Public and free enquiry was made into it". టి.వి.లో చూపించారు. పబ్లిక్ ఎంక్వయిరీ జరిగింది. బుక్స్ వ్రాశారు ఫిల్ములు తీశారు. చానితో అమెరికా ప్రెసిడెంటు రెప్యుటేషన్ దెబ్బతిన్నదా? Everybody has now got admiration for the way in which America was able to make, even the President, the most powerful man resigned. These are all matters which are essentiality of public domoeratic civil rights We are not living in 19th Century or 16th Century. We are living in 20th century and every man is now fully conscious of his rights and liberties.... అవసరమైతే ముఖ్యదర్శిగారు ఒక రోజు ఇన్ కెమేరా విచారణ చేశారు. సోమోటో ఒక రోజు విచారణ చేశారు, Where the witness felt, it was delicate for her to depose in public.. అలానే భార్గవా కమిషన్ ముందు ఏ పోలీసు అఫీసరైనా సాక్షికి పిలిచి ఉంటుందంటే he can be examined in camera.. ఇక పోలీసు మొరేల్ అంటే నేను చాలా మంది పోలీసు అఫీసర్లను విచారించాను. ఎస్. ఐ. లను విచారించాను. కానిస్టేబిల్సును విచారించాను. ఈ భార్గవా కమిషన్ వల్ల మీ మొరేల్ ఏమన్నా దెబ్బతింటుందా అని విచారించాను. మా మొరేల్ ఎందుకు దెబ్బతింటుంది. ఎవరు ఇన్ వాల్వ్ అయివుంటారో, ఇన్ వెస్టిగేషన్‌లో పొరపాట్లు జరుగుతాయో వాళ్లకు ఏదో లిమిటెడ్ షాక్ ఉంటుంది గానీ మా మొరేల్ ఎందుకు దెబ్బతింటుంది అన్నారు. ఎంత మంది పోలీసు అఫీసర్లు ఇన్ వాల్వ్ అవుతారు ఈ భార్గవా కమిషన్ తీంక్వయిరీలో I think it is not more than 40 persons.. మనకు ఉన్న ఆఫీసర్లలోనుంచి ఎస్. ఐ. లను సి.ఐ.లకు లెక్కలోకి తీసుకుంటే కూడా ఇన్ వాల్వ్ అయిన వాళ్లు డైరెక్ట్‌గానో ఇన్ డైరెక్టుగానో 30, 40 మందికన్నా ఎక్కువఉండరు. వాళ్లకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చి ఎక్స్‌ప్లనేషన్ను తీసుకోని జస్టిఫైడా, మోవ్‌ఫైడా

కాదా అనేది కూడా చెపుతారు. ఎక్కడైనా కానీ he has acted suo-moto even without colour of duty.. అన్నప్పుడు మాత్రమే వారి పైన స్పీకరును పాస్ చేయడం జరుగుతుంది కానీ దానిని బట్టి ఇంతమందిని చేయడం అనేది సబబు కాదు. ఎదో పెద్ద మొరేల్ అనేది ఒక ఇల్యూషన్ క్రియేట్ చేస్తున్నారు. 2-00 p.m.
....the sooner this Government and the Chief Minister get over illusion, the better and let them not takeupon themselves unfortunetly to defead the undefendable. కేసు మొట్ట మొదట తీసుకున్నప్పుడు ఎడ్వకేట్సు బేడ్ కేసెస్‌తో స్టార్టు అయితే దెబ్బతింటారు. ఇప్పుడే ఒక బేడ్ కేస్‌తో ప్రారంభం అయింది. ఇది రెండవ బేడ్ కేస్.—కాకూడదని నా ఆకాంక్ష. ప్రతిపక్షాల తరపున, కార్యకర్తల కమిటీ తరపున భార్గవా, కమిషన్ పని ఎంత త్వరగా పూర్తి చేయాలంటే అంత త్వరగా పూర్తిచేయడానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది. We are not interested in prolonging it. Let them not try to divert the proceedure which is now going on and let there be an open enquiry.

*డాఎమ్. చెన్నారెడ్డి :— అధ్యక్షా, మొన్న జరిగిన చర్చలో వచ్చిన వివరాలకు ఈ రోజు చర్చలలో కొత్తవిషయాలు ఏమీ రాలేదని చెబితే నన్ను ఎవ్వరూ పొరబాటు అర్థం చేసుకోకూడదు. నేను చాలా ప్రయత్నం చేస్తూవచ్చాను, కొత్త విషయాలు వస్తే వాటికి సమాధానం తప్పకుండా చెప్పాలని. చివరగా మాట్లాడిన గౌరవసభ్యులు నా మీద వ్యక్తిగత అభ్యాయత చాలా చూపించి చక్కని సలహాలు ఇచ్చారు. నువ్వు నష్టపడతావు అని హెచ్చరిక చేసినారు. మంచి పని చేస్తూ నష్టపడితే పెద్దమనిషి సంతోషపడతాడు అని వాకు ఉంది. నేను నష్టపడడం అన్న ప్రశ్న కాదు. ఇప్పుడు ఇక్కడ అడ్డు వచ్చింది ఏమిట్లో నాకు అర్థంకావడం లేదు. ఒక విషయం, ఘనం మరచిపోతున్నామా అనిపిస్తున్నది. ఒకవేళ అది పొరపాటు జరిగిందేమో. ఇది ట్రయల్ కాదు అమెరికా ప్రెసిడెంట్ గురించి చూస్తున్నాం ఇక్కడ ఎవరి గురించి మాట్లాడినా అవి ట్రయల్‌కు సంబంధించిన విషయాలు. ఇది కేవలం ఎంక్వయిరీ కమిషనుకు ట్రయల్ బాడీకి కేడా ఉంటుంది. ఆ విషయాలు నాకు బాగా తెలియవు. కమిషన్ తన పని చేసుకోవడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒక మార్గం బహిరంగంగా చేసుకోవడం మరొక మార్గం రూల్సులోనే ఉంది. ఇన్ కెమేరా చేసుకోవచ్చు. ఈ రెండు మార్గాలలో ఏది చేసినా ఆ మార్గాల మీద మనకు అంత పట్టుదల ఉండడం నాకు అర్థం కావడం లేదు. ఇది పబ్లిక్‌కు బాగా అర్థం కావాలి అన్నారు. ఇంకొకరు సీక్రెట్‌గా పెడితే పబ్లిక్‌కు ఉత్సాహం పుట్టుంది అర్థం చేసుకుంటారు అన్నారు. వారి ధోరణిలో వారి వారి భాషలో ఫీమేమి కోవ్వారో, వారు అనుకున్న దానికన్నా మెరుగ్గా ఉందని అనిపిస్తున్నది. బహిరంగంగా చేస్తే తక్కువగా మన పేపర్లలో మూసి పెడితే ఎక్కువ మంది చదువు తారు. ఎక్కువ మంది చదివితే ఉన్న కేసు అంతా పోతుంటుంది, మళ్ళీ చెడు రాదనేటువంటి విశ్వాసం వాకు లేదు. అటువంటిది ఏమన్నా ఉంటే మనం చేసింది తప్పు కాదు.

దురుద్దేశ్యంకాదు. పోలీసులను గాని మరొకరికి గాని రక్షించాలనికాదు. I and my Government are absolutely since, we want the real culpret to be brought to book and we have no differences of opinion on that point.

నిజంగా తప్పులు చేస్తే అవి పరిశీలించినప్పుడే ప్రజలకు తెలుస్తుందని కాదు. తరువాత ట్రయల్ ఏమన్నా ఉంటే దానికి వస్తుందని మనవి చేస్తున్నాను. భార్గవా గారు చాలా పెద్దమనుషులు. సుప్రీం కోర్టు జడ్జిగా రిటైర్ అయ్యారు. వారు వ్రాసిన లెటర్‌లోనే చెప్పినారు."I have no objection, if these parties come" అని. నేను అపీలు చేసాను. అపీలు ఏమన్నా పని చేసి ఇప్పటికైనా గౌరవసభ్యులు కోరితే బాగుంటుందే కానిదానికి ఏమన్నా మార్పు వస్తుందేమో దీనినితీ రెండు రోజులు చూచాను. నాకు అటువంటిది ఏమన్నా దొరుకుతుందే మోనన్న విశ్వాసం ఏదైతే ఉండెనో అది పూర్తి కానందుకు బాధగా ఉన్నది. దీనిని ఎవరూ కూడ మిస్ అండర్‌స్టాండ్ చేసుకోకూడదు. జైపాల్ రెడ్డిగారు చెప్పారు. దుఆయనకు అవేవ్యూస్ ఉండే. ఈనాడుకూడ ఇవేవ్యూస్, ఇప్పటి హౌస్‌లో నక్సలైట్సు మంచిదని వారు చెప్పడంలేదు. ఇంకా ఎవరైనాఅంటు, న్నారేమో నాకుతెలియదు. మేముకూడ నక్సలిజమ్ గురించి ఏమిఅంటునే లేము

శ్రీపూల సుబ్బయ్య :— వారు ఏమీ చెప్పారంటే — చాలా జాగ్రత్తగా అల్లోచించాలి. మీరు కనుక మొట్టమొదట ఇన్ కెమేరా ఎంక్వయిరి పెట్టమంటే, వారికి ఈ అనుమానం వచ్చివుండేది కాదు ఓపెన్ ఎంక్వయిరి పెట్టి అది కొనసాగిస్తున్న తరుణంలో ఇన్ కెమెరా స్టార్ట్ చేయడంవల్ల అనుమానం వస్తుందా కాదా? ప్రజలు మిమ్మల్ని ఎట్లా భావిస్తారు? దానికి సమాధానం లేదు.

*డా. ఎమ్. చెన్నా రెడ్డి :— ప్రజలకు అనుమానం ఏమివస్తుంది? సంవత్సరంలో ఎంత పని జరిగిందో, ఆ పనియొక్క ప్రభావం ఎట్లా జరిగిందో ఇప్పుడే నేను కాలబద్ధ పెట్టి తూచి, జోకి చెప్పడం నాకు సాధ్యం కాదు. నా ఉద్దేశ్యం కాదు కూడా. గౌరవ సభ్యులకు అట్లావుంటే అదివేరేమాట. నేను ఎమైనా నక్సలైట్ల గురించి చర్చించటంలేదు. విసుగు వచ్చినప్పుడు యువకులు ఎటాచ్ అవ్వాలన్న బాధ మనందరికీ కలగాలి అని శ్యామలరావుగారు చెప్పారు. మనం మంచిపనులు చేయడానికి వారు విసుగు వచ్చి తప్పుడు పనులకు పోకుండా మన ఆర్థిక కార్యక్రమాలు జాగు చేసుకొని వారిని సరైన ధోరణిలో మంచి నాగరికులుగా ఉండే అవకాశాలు కలిగించే బాధ్యత మనకు వారు వుందని చెప్పిన మాట సబబైనదే. ఏమైనా కార్యక్రమాలు, మనం తీసుకోవాలి, అది మన లోపం అయినది అంటే నేను వప్పుకోడానికి తయారుగా ఉన్నాను. ఇంకా ముందుకు యి వేద్ద ఎత్తున ఎలా చేయాలి అని చెప్పాలి. ఈ విధంగా ఈ విచారణపై ఇంతగా ఆలోచన పెట్టడం అవసరం లేదు. భార్గవాగారు స్వయంగా అన్నారు "I am prepared for it" అని. ఆయన ఒకటి వ్రాసారు"If I leave it .. I would not have come in .. But I now.. know I have done that and I am now prepared for it, provided the parties also come in." అన్నారు ఆయన. పార్టీలు మళ్ళా రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— ఈ బహిరంగ విచారణ రహస్య విచారణ అనేది అసలు విచారించాలి అనేది అందరి పౌరుల పౌర హక్కుల ఉధ్యమానికి ప్రధానమైన నినాదం, వెంగళరావుగారు చేసిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల పోరాటం లోంచే ఇది వచ్చింది. వార్టీ లోంచి బయటికి వచ్చినవారు ఈరోజున ఆ విచారణను రహస్యంగా జరిపించడం చాలా దుర్మార్గమని, పౌరహక్కుల ఉద్యమాన్ని అగౌరవ పరచడమని, ప్రతిపక్షాలను అగౌరవ పరచడమని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అందుకని ఆ విచారణను బహిరంగంగానే కొనసాగించాలని సమాధానం చెప్పిన తరువాత కూడా తిరిగి ముఖ్యమంత్రిగారికి మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, అన్ని పార్టీల తరపున— నాన్ అఫిషియల్ రెజల్యూషను ప్రతిపాదించిన శ్రీనివాసులు రెడ్డి గారు అంగీకరించిన తరువాత భార్గవా కమీషనుకు సంబంధించిన డిస్కషను ఆయిపోయిన తరువాత రూలు ప్రకారం గవర్నరు, యిది ప్రిసిడెంట్ కాకపోయినా, జనతా పార్టీ తరపున యిద్దరు మాట్లాడి అ తరువాత మంత్రిగారు యీ రోజే సమాధానము చెప్పాలని ఆ సమాధానముతో సంతృప్తి చెందితే యీ బిజినెస్ పూర్తి చేద్దాము అని ఆంగీకరించడం జరిగింది ఇప్పుడు సైము 2-10 అవుతున్నది, వెంకయ్యనాయుడు గారిని కళ్యాణ్ గారిని రిక్వెస్ట్ చేశాను, మీరు మాట్లాడకండి మంత్రిగారికి సమాధానము యిచ్చే అవకాశం యివ్వండి అని. అందుకని మిగిలిన వారు ఎవరు మాట్లాడకుండా మంత్రిగారు సమాధానము చెబితే బాగుంటుంది. 2-10 p. m.

NON—OFFICIAL RESOLUTION

Re: Assignment of Banjar lands and surplus lands (Under land Ceiling Act.) to poor people

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, గతశుక్రవారము గౌరవసభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు ఒక అనధికార తీర్మానాన్ని పరిషేపెట్టినందుకు, తద్వారా యీ సభలో చాలామంది పాల్గొని వారి వుద్దేశాలను తెలిపారు. బంజరు భూములను భూసంస్కరణల చట్టము క్రింద వచ్చిన భూములను పంచే నిమిత్తం మూడునెలల్లో మాక్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే భావం గురించి వారు మాట్లాడిన తీరుతెన్నులు వారి ప్రకటించిన వుద్దేశాలకు కృతజ్ఞతలు తెలుపాలి. చాలా విషయాలు యీ సభ ముందు యీ ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కొన్ని కొన్ని వ్యక్తిగతమైనటువంటి సమస్యలే బహిరంగంగా అందరు కలిసి యోచన చేసి పరిష్కారమార్గాలు కనుగొని ప్రభుత్వంద్వారా వాటిని సాధించాలనే మనస్తత్వం వ్యక్తీకరించబడింది. వారు యీ బృహత్తర కార్యక్రమాన్ని మూడునెల్లలో పూర్తి చేయాలనే మాటగా తీర్మానములో పరిషేపెట్టారు. ఈ ప్రభుత్వ పార్టీ సభ్యుడు శ్రీనివాసులురెడ్డి గారు మూడు నెలల్లోగా యిది పూర్తి కావాలని చెప్పడములో ప్రజలకు యీపార్టీమీదవున్న ఆశ ఎంత త్వరంగా చేస్తుందనే నమ్మకానికి ప్రతిబింబమని మనవి చేస్తున్నాను. ఇదిమూడు నెలల్లోఅవుతుందా కాదా అనేది సభ్యులందరికి తెలుసు. అయినా ప్రజలలో వున్నటువంటి ఆకాంక్ష

ప్రభుత్వానికి వున్నటువంటి సంకల్పానికి ఒకరూపుగా మూడునెలలుగా సూచించా చారేమో. కాలవ్యవధి చెప్పలేను గాని ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమము కొనసాగుతుంది, తద్వారా పోరంబోకు భూములు, ఎసైన్డ్ భూములు అర్హులైన పేదరైతులకు, కూలీ చేసుకునే రైతులకు, వ్యవసాయ కూలీలకు పంచిపెట్టడానికి మాత్రము యీ ప్రభుత్వము దృఢసంకల్పముతో వుందని అది కొనసాగుతుందని మనవి చేస్తున్నాను. వారు చాలా విషయాలు చెప్పారు. పోరంబోకులనుండి అనాధీనాలుగా చేసి పట్టాలు యివ్వనిదే యీ సమస్య పరిష్కారంకాదని చెప్పారు. ఈ కార్యక్రమం పెద్దఎత్తున సాగుతుంది. ఈ కార్యక్రమాలలో వ్యక్తిగతంగా శ్రద్ధతీసుకున్న వ్యక్తి శ్రీనివాసులురెడ్డిగారు. ప్రత్యేకించి గూడూరు ప్రాంతములో ఆయన చేసిన కార్యకలాపాలు తెలుసు. ఈ ప్రభుత్వం యీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందని చెబుతున్నాను. మీకు తెలుసు ఇటీవల భూస్వాధీన వారోత్సవం పక్షోత్సవం జరిపాము. బహు మంది మాట్లాడారు. దానిని సమర్థిస్తూ చాలా బాగా జరిగిందని, అది మహా యజ్ఞం అని చెప్పిన శాసనసభ్యులు వున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ప్రతినిధులకు మధ్యన అధికారులు ఒక సంధానంగా వుండి యీ కార్యక్రమాన్ని సాగించారని చెప్పినటువంటివారు వున్నారు. ఆ కార్యక్రమములో ఏమీ జరుగ లేదు, పబ్లిసిటీకి వుపయోగపడింది, ప్రత్యేకంగా ఏమి జరుగ లేదని పూల సుబ్బయ్య గారు అన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య :—తప్పు. ఇల్యూజన్—భ్రమలు కల్పిస్తున్నారు, వాస్తవంగా అమలు జరిపే మనస్తత్వములోలేరు కొద్దిగా జరిగినా ఎక్కువగా కల్పిస్తున్నారని చెప్పాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— అదే నేను స్వయంగా ప్రతి శాసనసభ్యుడికి జాబులు వ్రాశాను. యీ కార్యక్రమం తలపెట్టినట్లు. ఏక్కడవెళ్లినా ప్రభుత్వానికి లక్షలకొలది దరఖాస్తులు వస్తున్నాయి భూములు కాగితాల మీదనే వున్నాయి స్వాధీనపరచ లేదంటున్నారు. అధికారులు కాగితాల రూపేణ యిచ్చారు, భూములు స్వాధీన పరచలేదనే కడువు మంట దరఖాస్తులలోని కన్నీటి గాధలను యోచనచేసి యీకార్యక్రమను చేపట్టడం జరిగింది. స్వయంగా ముఖ్యమంత్రిగారు అధికారులకు ఆదేశాలు యిచ్చారు. నెలలోపల తేల్చాలని. ప్రతి గ్రామములో ఎంత భూమి ఎవరెవరికి ఏ ఏ సర్వే నెంబర్లులో యిచ్చారు. ఎంత స్వాధీనం చేశారు. స్వాధీన పరచకపోతేఎందుకు స్వాధీనపరచలేదు, తొందరగా చేయండి, నెల రోజుల్లో ఎంత మంది సర్వేయర్లు కావాలంటే అంత మందిని తీసుకోండి, నాలుగైదు వందల మందిసర్వేయర్లు వున్నారు. సర్వే చేయించండి సబ్ డివిజన్లు చేయండి అని ఆదేశాలుయివ్వడం జరిగింది. ప్రతిగ్రామములో ఎసైన్‌మెంటు రిజిష్టరు మేయింటెన్ చేయమని చెప్పాము వాటిని తాలూకా లెవలులో వుంచాలని, జిల్లా లెవలులో వుంచాలనిచెప్పాము. పబ్లిక్ రికార్డుగా చేయాలని అన్నాము. ఏ శాసనసభ్యుడైనా, ఎసైన్‌మెంటు మెంబరుఅయినా వెళ్లి తహసిల్దారును పిలిచిరండి ఫలానాగ్రామానికి వెడుదాము, ఆ గ్రామములో భూములు యిచ్చారా లేదా అని తెలుసుకోవచ్చును.

(శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దానిని నేను అంగీకరిస్తున్నాను. మా నియోజక వర్గంలో నేను స్వయంగా తహశీల్దారును తీసుకొని పోయి 2,3 గ్రామాలలో పట్టాలు పంచివచ్చాను. వారోత్సవంలో ఒక్కరుకూడా లేరని చెప్పడం చాలా పొరపాటు.

(శ్రీ యన్. జనార్ధన రెడ్డి:—అది చేసివచ్చి ఇక్కడ ఏమీ జరుగలేదని చెబుతున్నారేమిటి ?

(శ్రీ పూల సుబ్బయ్య:—నామకార్థకంగా జరిగిందని అంటున్నాను. 2-20 pm

(శ్రీ యన్. జనార్ధన రెడ్డి:—ఈ బంజరు భూములు పంచడం అనేటటువంటి చరిత్రలో ఇది అత్యంత ముఖ్యమైన ఘట్టమని మనవిచేస్తున్నాను. దాదాపుగా 1,78,560 ఎకరాలు ప్రభుత్వానికి వచ్చేనాటికి ఇంకా స్వాధీన పెట్టలేదనే మాటగా తెలిసింది. అందులో 1,86,440 ఎకరాలు 15 రోజులలో దానికున్నటువంటి సమస్యలన్నీ పరిష్కారంచేసి స్వాధీనం చేయడంజరిగింది. ఇంకాస్వాధీనం చేయవలసినవి ఉన్నాయి. అవి కోర్టులలో ఉండవచ్చు. నేను మాఅధికారులందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. క్రింద అధికారి ఎవరైనా పట్టాలు ఇస్తే పై అధికారి దానికి పై అధికారి ఇస్తే 15 రోజులలో దానిని పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అటువంటివి ఎక్కడైనా చేయనప్పుడు ఆ పై అధికారులమీద చర్యలు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. వారోత్సవాలలో జరిగినటువంటి ఈ కార్యక్రమం అంతటితో ఆగిపోయిందని నేను మనవిచేయడంలేదు. ఎసైన్‌మెంటు రిజిస్టర్లు ఉద్గ్రంథములుగా ప్రతి గ్రామంలోను, ప్రతి కలెక్టరేట్‌లోను, ప్రతి తాలూకా ఆఫీసులోను ఉంటాయి. వీటిని మనం ఎవరైనా చూసుకోవచ్చు. అంతేకాదు ఈ అధికారులందరూ వెళ్లి వాటిని తనిఖీ చేసి తిరిగి ఎప్పుడైనా భూమి ఇస్తే దానిలో నమోదుచేసి ఇంకా ఆ గ్రామంలో భూమి ఉందని నిర్ధారణ చేయడానికి అవకాశం ఉంది. శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ఒకమాట అన్నారు. వారం రోజులలోపల ఇంకా ఎంత భూమి పంచడానికి ఈ దేశంలో ఉందో కనుక్కొని చెప్పండని అన్నారు. ఆ కార్యక్రమంలో 8,01,186 ఎకరాలు ఇంకా దేశంలో పంచవలసిన బంజర్ల భూమి ఉంది. దానిలో సుమారు 50 శాతం అంటే సుమారు 4 లక్షల ఎకరాలవరకు భూమి దున్నుకోవడానికి పనికి రానిదని నిర్ణయించడం కూడా జరిగింది. ఇంకా సుమారుగా 4 లక్షల ఎకరాలు మాత్రం పంచడానికి లాయకి అయిన భూమి ఉందని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమం ఇట్లాగే జరిగితే అనతికాలంలోనే ఆది పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను ఇంకొక ముఖ్యమైన సమస్య ఉంది.

(శ్రీ పి. వేంకట్రావు:—మీరు వారోత్సవం క్రింద చేశారు, సంతోషం. అది బాగానే జరిగింది. దానిని గురించి అభ్యంతరం లేదు. కొన్ని వేల, లక్షల ఎకరాలు డిస్ పూ్యటెడ్‌గా ఉన్నాయి. అటువంటివాటిని 3 మాసాలలో పరిష్కారం చేస్తారా?

మేనర్ స్పీకరు:-మంత్రి చెప్పేది అంతా ముందు విని తరువాత ఏమైనా పాయింట్స్ ఉంటే అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:-అర్హత లేనటువంటివారు చాలామంది ఈ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు. అది భూమి కలిగినటువంటి రైతులు అనండి, మరొక వృత్తి చేసుకుంటూ ఎక్కడో ఉంటూ ప్రభుత్వ భూములు లాండ్ లెస్ క్రింద తీసుకున్నటువంటి సంఘటనలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ తొలగించడానికి ఒక కార్యక్రమం రూపొందిస్తాము. అయితే ఈవిధంగా క్రాష్ ప్రోగ్రాం క్రింద వెంటనే చేబట్టలేమేమో. కాని యదార్థానికి చెప్పాలంటే ఈ 15 రోజులలో మా ఆఫీసర్స్, టీమ్స్ చేసినటువంటి తీరు చాలా ప్రశంసనీయంగా ఉంది దానివల్ల లాండు రెవిన్యూ కలెక్షను కూడా కుంటుపడింది వెంటనే ఈ కార్యక్రమం చేబట్టలేము కాని ఆదేశాలు మాత్రం కలెక్టర్లకు వెళ్ళుతున్నాయి. అర్హత లేనటువంటి వ్యక్తులు ఎవరైనా భూమిని స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటూ ఉంటే వారిని తొలగించి ఎవరైతే అర్హులో వారికి వెంటనే దానిని ఇచ్చేటట్లు చూడాలని ఆదేశాలు వెళుతున్నాయి. పెద్ద ఎత్తున ఈ భూమి ఉన్నట్లు ఇదమిద్దంగా చెప్పలేను కాని చాలా ఎకరాలు ఈవిధంగా ఉన్నాయని నా దృష్టికి వస్తున్నాయి. ఒక జిల్లాలోనే సుమారు 10 నుంచి 15 వేల ఎకరాలవరకు ఉన్నట్లు ఒక జిల్లా అధికారి చెప్పడం జరిగింది. ఈ భూమిని కూడా బయటపెట్టి దానిని పేదలకు పంచే కార్యక్రమం కూడా చేబట్టదలచుకున్నామని మనవిచేస్తున్నాను. శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు హోంస్టెడ్ లాండ్సు గురించి చెప్పారు. ఈ కార్యక్రమం 11-8-1975న ప్రారంభించబడింది. అప్పటినుంచి ఇప్పటివరకు 71,840 మందికి-వారు నివసిస్తున్న ఇళ్ళను వారికి కన్ఫరంచేసి, ప్రభుత్వం ఆదేశాలుఇచ్చింది. దీనివల్ల 8,106 ఎకరాలువారికి పంచిపెట్టడం జరిగింది. ఇంకాఉన్నాయి. సుమారుగా 21 వేలమంది హోంస్టెడ్ లాండ్సు స్వాధీనం చేసుకోవలసినటువంటివారు ఉన్నారు. వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఈ యాక్టువల్ల చాలా మంచి జరిగింది. చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు దొరికాయని మనవిచేస్తున్నాను. అయన ఫారెస్టు డిరిజర్వేషను గురించి చెప్పారు. ఇది మనమందరం ఆలోచించవలసిన సమస్య. మనకున్నటువంటి భూమిలో మూడవ వంతు అంటే 33 1/3% వరకు అయినా కనీసం ఫారెస్టు లాండ్సు ఉంచకపోతే మనకు వర్షాధారం తగ్గిపోతున్నదని మనకందరికి తెలుసు. ఫారెస్టునుబట్టి వర్షాధారం ఉంటుందని మనకందరికి తెలుసు. కాని దురదృష్టవశాత్తు కర్రిమేపి డిరిజర్వేషను చేసుకుంటూ ఫారెస్టు భూములను పట్టాలు ఇచ్చుకుంటూ వస్తున్నాము కాని దానికి తగినంతగా తిరిగి ఫారెస్టు లాండుగా చేయడం లేదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో 20% కంటే తక్కువ భూమి ఉంది. చాలామంది ఏమి చెబుతున్నారు అంటే చెట్లు రావడం లేదు కనుక అనవసరంగా ఎందుకు ఫారెస్టు లాండ్సు వ్యవసాయం చేసుకుంటే బాగుంటుంది కదా అన్నారు. ఈ నాడు కేంద్ర ప్రభుత్వం ఫారెస్టేషన్‌కు ఒక కార్యక్రమం మొదలుపెట్టి అంచెలవారిగా చెట్లు నాటడం సాగించుకొంటూ పోతున్నది. దీనికి నిధులు వస్తున్నాయి ఎక్కడెక్కడైతే పెద్దపెద్దభూములున్నాయో అవి ప్రభుత్వంవారు తీసుకొని కలెక్టరుగారు, అక్కడున్నటువంటి కన్సర్వేటరు అందరూ కూర్చొని దానిని పరిశీలనచేసి దానిని ఫారెస్టుకు ఇవ్వడం జరుగుతున్నది. వారికి కావలసినటువంటి నోటీసులు ఇచ్చి అక్కడ

చెట్లు నాటడం కార్యక్రమం జరుగుతున్నది. ఇది చాలా అవసరమని మనవి చేస్తున్నాను. వర్షం లేకపోతే భూమి ఇచ్చిన ప్రయోజనం లేదనే మాటగా మనం ఆలోచించాలి. 42వ అమెండ్ మెంటు తరువాత ఈ ఫారెస్టు అంతా కన్‌కరెన్స్ సబ్జెక్టు క్రింద వచ్చింది. ఏనాడైనా ఒక భూమిని ఫారెస్టు లాండును డిఫారెస్టు చేయాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్‌కరెన్సు కావలసి ఉంటుంది. వీటన్నింటి దృష్ట్యా మనం జాగ్రత్తగా పోవలసి ఉంటుంది. చాలా చెరువులకు, ఎఫ్.టి.ఎల్. కంటె పైన ఉన్నటువంటి భూములకు పట్టాలు ఇవ్వవలసి ఉందని చెప్పారు. వారు పురిగొండ అనే గ్రామం గురించి చెప్పారు. ఆ గ్రామంలో ఎంతోకాలంనుంచి ఈ సమస్య వుంది, నేను కూడా కొంతవరకు ఆలోచిస్తున్నాను. వారు ఎంతోకాలంనుంచి ఆ సమస్యను చేబట్టినటువంటివారు నేను ప్రత్యేకంగా ఈ గ్రామం గురించి కలెక్టరుగారికి వ్రాయడం జరిగింది. అది చాలాకాలంగా బాధలు పెట్టినటువంటి సమస్య. ఈ సమస్యను కోర్టులలో వేరే రకంగా స్టేలు తెచ్చి. తెచ్చివాడుకొంటున్నటువంటి ఆ పేద ప్రజలకు ఇవ్వకుండా చేసినటువంటి సంఘటనలు ఉన్నాయి. దీనిని ప్రత్యేకంగా పరిష్కారం చేయమని కలెక్టరును నేను కోరడం కూడా జరిగింది

మిస్టర్ స్పీకరు:—ఫారెస్టు మధ్యలో కాని ఫారెస్టునుఆనుకొని కానికొన్ని గ్రామాలు ఉంటున్నాయి. వారు ఎటూ జరగడానికి అవకాశం లేదు. వారికి హౌస్-సైట్సు కావాలని అన్నా ఫారెస్టువాళ్లు పర్మిషను ఇవ్వడం లేదు. కాబట్టి అటువంటిచోట్ల హౌస్ సైట్సుకు మీరు ఎగ్జంప్షను ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— అటువంటివాటికి స్పెషల్‌గా కన్‌సిడర్ చేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, ఫారెస్టు అడ్వయిజరీ బోర్డు ఉన్నప్పుడు మీరు చెప్పింది వచ్చింది. 1962 సంవత్సరానికి పూర్వంనా ఫారెస్టులో ఉన్నటువంటి వారికి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, వారు చేసుకొన్నటువంటి భూములకు పట్టాలు ఇవ్వాలని తీర్మానించాము. గవర్నమెంటు కూడా ఒప్పుకున్నది. దాని మీరు అంగీకరించి పట్టాలకు ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— అది ఇస్తున్నాము. వారు చెప్పేది వేరే సమస్య. రాబోయే సమస్య వారు చెప్పింది.

శ్రీ జి. రామకృష్ణ రాజు (ఉండి):—అధ్యక్షా, భీమవరం తాలూకాలో ఎల్. జి. పాడు అనే గ్రామంలో ఫారెస్టు బంజరుమ పేదవారు సాగు చేసుకొంటున్నారు. అందులో సి. పి. ఐ. వారికి ఉన్నటువంటి అధికారాలు పురస్కరించుకొని ఆ భూమిని వీరు లీజుకు తీసుకున్నారు. పేదవారు సాగు చేస్తున్నటువంటి భూమి అది. అక్కడ పేదవారిని బయటకు గెంటాలని సి. పి ఐ. వారు చేసిన ప్రయత్నంలో అనేకమంది దెబ్బలు తిన్నారు. నేను ప్రూవ్ చేస్తాను. ప్రూవ్ చేయకపోతే నేను రాజీనామా చేస్తాను, దాని పరిశీలనకు

వుచ్చలపల్లి సుందరయ్యగారిని రమ్మనమండి. కాబట్టి వెంటనే రెవిన్యూమంత్రి గారు కలుగ జేసుకొని సుందరయ్యగారి అధ్యక్షతన బహిరంగ విచారణ పెట్టమని సవాల్ చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు:—అధ్యక్షా, ఆ విషయంలో నేను మెమో రాండం ఇచ్చాను మంత్రిగారికి తెలుసు. శ్రీ సుందరయ్యగారికి ఆ బాధ్యత ఇవ్వడంలో అందరికంటే మేము సిద్ధంగా ఉన్నాము. ఆ విషయంలో సి.పి ఐ. అంటే ఒక మనిషి కాదు. ఒక భూస్వామి కాదు. సి.పి.ఐ. నాయకత్వంలో ఉన్న వేయిమంది వ్యవసాయ కార్మికులు దున్నుకుంటు ఉండి గవర్నమెంటుతో 5 సంవత్సరాలకు లీజు తీసుకొని వ్యవసాయం చేసుకుంటే దక్కకుండా కుట్రలు పన్నినవారు ఎవరు? అన్యాయం చేస్తునటువంటివారు ఎవరు? అవన్నీ విచారణ చేసి, ఎంక్వయిరీ చేసి వారు ఏమి నిర్ణయం చేసినా మేము సిద్ధంగా ఉన్నామని వారి సవాలును స్వీకరిస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— దానికి సుందరయ్యగారు అక్కరలేదు. దానిని గురించి నిష్పక్షపాతంగా ఒక కలెక్టరును తెలుపమని చెప్పాను. దానిని గురించి చర్య తీసుకుంటాము. ఇళ్ల స్థలాలు లెవల్ చేయడం గురించి అందరు ఒక సమస్య క్రింద చెప్పడం జరిగింది నిజమే, ఇళ్ల స్థలాలు ఏదో ఇచ్చినా పరవా లేదు అనుకున్నాము. ఇచ్చినతరువాత లెవెల్ చేయడానికి అడిగితే బాధలు కూడా ఉన్నాయి. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఒంగోలు జిల్లా పర్యటనలో కలెక్టరును అడగడం జరిగింది పంచిన ఇళ్ల స్థలాలను లెవెల్ చేయడానికి ఎంత డబ్బు కావాలి అంటే సుమారు 4 నుంచి 5 కోట్లవరకు ఒక్క ఒంగోలు జిల్లాలోనే కావాలని అన్నారు. ఆ విధంగా ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయలేదు. కొన్ని జిల్లాలలో మట్టికూడా చిక్కడం లేదు. కాబట్టి ప్లాట్సు చేసేప్పుడు కామన్ ప్లాట్సుగా పెట్టి ఆ మట్టినివారు తీసుకొని తిరిగి వాటిని లెవెల్ చేసుకునేట్లు చేస్తున్నాము వారికి హాట్ గ్రాంటు కూడా ఇస్తున్నాము. ప్రభుత్వం వీటిని గురించి యోచన చేస్తుందని మనవిచేస్తున్నాను. శ్రీ జైపాల్ రెడ్డిగారు ఒకమాట చెప్పారు. 1969 నుంచీ ప్రోగ్రాం క్రింద ఈ భూములు పంచడానికి ఎక్స్టాబ్లిష్మెంట్ ఉందని నేను మనవిచేస్తున్నాను. ఈస్టాఫ్ అలాగే కంటిన్యూ అవుతుంది. ఈ కార్యక్రమం అలాగే కంటిన్యూ అవుతుంది. తొందరలోనే ఈ పని పూర్తి అవుతుందని కూడా వారికి హామీ ఇస్తున్నాను. కొందరు ఈ ఎన్సైన్మెంట్ కమిటీలను వేరే దృష్టితో చూస్తే బాగుంటుందన్నారు. స్థానిక ఎమ్.ఎల్.ఏలు. ఎమ్.ఎల్.సీలు. ఎమ్.పీలు దీనిలో ఉంటున్నారు. ఆర్.డి.ఓ. చైర్మన్‌గా ఉంటూ, తాసిల్దారు కన్వీనర్‌గా ఉంటున్నారు. ఆ కమిటీలో ఆ తాలూకాకు చెందిన ఇద్దరు సర్పంచ్‌లు, ఒక షెడ్యూల్డు కాస్టు సభ్యుడు, ఒక షెడ్యూల్డు ట్రైబ్ సభ్యుడు ఉంటున్నారు. ఏ పార్టీకి చెందినా ఈ ల్యాండు ఎన్సైన్మెంట్ కార్యక్రమంలో యక్టివ్‌గా పాల్గొనే వ్యక్తులనుమాత్రం పెట్టుకోడం జరిగింది.

శ్రీ పి. సుందరయ్య:— ఇప్పుడు ఉన్నవాళ్లు ఎమ్. పీ.లు అయినా ఎమ్.ఎల్ ఏలు అయినా ఒకపార్టికి చెందిన వారే ఉన్నారు. వారితో పాటు స్థానికంగా ఉన్న కొంత మంది ఇతర పార్టీల వారిని కూడ అందులో పెట్టాలని మా కోరిక.

2-30 p.m.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: పార్టీ దృష్టితో చూసి పెట్టలేదు. అది ఇక్కడికి వస్తే పార్టి దృష్టితో మేము చేస్తామేమోనని మాకు ఉన్న అధికారులు కలెక్టరుకు ఇచ్చి వారినే వేయమనడం జరిగింది, నెల్లూరు జిల్లాలో స్వర్ణ వేమయ్యగారు లాంటి వారిని కొంత మంది ఈ కార్యక్రమంలో ఉన్నారు. ఎక్కడైనా శాసన సభ్యులు మేము లేము అని చెప్పడం జరిగిన చోట్ల కలెక్టర్లువిని సభ్యులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అవి ఎఫెక్టివ్‌గా జరుతుగున్నాయి. ఇటీవల నేను కొన్ని చోట్లకు వెళ్ళినప్పుడు ఎఫెక్టివ్‌గా జరిగినట్లు నేను కనుగొన్నాను. వెంకటేశ్వర రావుగారు అన్నారు పట్టాలు ఇచ్చారు గానీ భూములు ఇవ్వలేదని. వారు ఈ వారోత్సవాలు వాడుకోని....

శ్రీ సి.జంగారెడ్డి:— షెడ్యూల్డు కేస్టువారు, షెడ్యూల్డు ట్రయిబ్సు వారు ఉన్నారని చెబుతున్నారు. మా పర్కాల తాలుకా కమిటీలో లేరు.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:— అలాంటి సందర్భాలు ఏమన్నా ఉంటే నాకు వ్రాసి కాగితం ఇస్తే నేను చర్య తీసుకుంటాను. కొంతమంది సభ్యులు అన్నారు కొద్ది జీవనోపాధి కలిగిన వారికి ఒక ఎకరమో అర ఎకరమో భూమి ఉన్న వారి నుంచి ఇళ్ళ స్థలాలకోసం భూమి తీసుకుంటున్నారు. వారికిపరిత్యాగ్మానాయకంగా పరిమిత్వ భూములు ఉంటే ఇవ్వాలి అనిసలహా ఇచ్చారు. ఇది మంచి సలహా. ఇది సాగుతున్నది. పట్టా భూములు తీసుకుంటే తిరిగి పరిత్యాగ్మానాయంగా ప్రభుత్వ భూములు ఇవ్వడానికి ప్రభుత్వం అడ్డం చెప్పడానికి వీలులేదు శాసన సభ్యులలో ఉన్న అనుమానాలకు, భావాలకు పరిణామంగా జరిగిన చర్చ ప్రభుత్వంగుర్తించిందని, పరిభుత్వం గుర్తించి తీసుకోబోయేచర్య దృష్ట్యా శ్రీనివాసుల్ రెడ్డిగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొని పరిభుత్వం జరిపే కార్యక్రమాలను సహకరించాలని సభ్యులను కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్ల పురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— రెండుమూడు విషయాలు క్లేరిఫైచేయ వలసివ అవసరం ఉంది. అన్‌రిజర్వుడు అడవులు పోరంబోకులుఉన్నాయి. కొన్ని గ్రామాలలో. 12, 14 సంవత్సరాలు సాగుచేసుకున్నారు ఉదాహరణతో కూడ చెప్పాను. సాగుచేసుకుంటున్నప్పుడు ఉన్నట్లుండి 2 సంవత్సరాల క్రిందటనో 8 సంవత్సరాల క్రిందటనో రిజర్వు అడవిగా చేసారు. దాంట్లో చెట్టు చేమా లేదు. అటువంటి రిజర్వు అడవిగా చేసి ల్యాండ్ లెస్ పూర్‌ను బయటికి గెంటి వేశారు. అటువంటి చోట మీరు ఏమి చర్య తీసుకుంటారు" అసలు ఆక్రమణ లేనటువంటి చోట కూడా సాగుకు లాయక్తైన చోట వెంటనే ఎసైన్‌మెంట్ చేసే ఏర్పాటు చేస్తారా? సాగుచేసుకోనేవారికి డి ఫారంపట్టాఇచ్చే ఏర్పాటు చేస్తారా? ఎబౌవ్ ఫుల్ ట్యాంకు లెవెల్ ఉండే ట్యాంక్సువిషయంలో ఎందుకు డిఫారం పట్టాలు ఇవ్వకూడదు. ఎడిషనల్ స్టాఫ్ వేయాలిగానీ ఎగ్జిస్టింగ్ స్టాఫ్ చాలదు. ఎడిషనల్ స్టాఫ్ వేసి కనీసం ఎమ్.ఎల్ .ఎ,లు వ్రాసినలెటర్స్‌ను ఫస్టుప్రిఫరెన్స్ ఇచ్చివాటినిరెవెన్యూఇనస్పెక్టరు

స్థాయివరకు పరూస్యేసి, వెంటనే పట్టాలుఇచ్చే ఏర్పాట్లుచేస్తారా? ౩ నెలలకుకాక పోయినా కనీసం సంవత్సరాంతంలోగానైనా పనిపూర్తి చేస్తామని కేటగారికల్‌గా ఎష్యూరెన్సు ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:—ఫారెస్టుల్యాండ్సు గురించి సాగుచేస్తున్న భూములు ఏమన్నాఉంటే, సాదృశ్యాలుఏమన్నాఉంటే, నాకువాస్తే సమస్యపరిష్కారానికి సహాయపడతాను. ఎఫ్.టి.ఎల్. ల్యాండ్సు గురించి స్టాఫ్ గురించి చెప్పారు. వాటిని జనరలుగా ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము, ఎమ్.ఎల్.ఏల లెటర్సు గురించి చెప్పారు. కలెక్టర్లకు క్లియర్‌గా ఆర్డర్సు వెళ్లాయి. ప్రజాప్రతినిధులు వాస్తినప్పుడు సపరేట్ రిజిష్టరు మైన్‌టెయిన్ చేసి ఎవరెవరు ఎప్పుడు లెటర్సు వాస్తారు, ఆలెటర్సు మీద ఏమి చర్య తీసుకున్నారు, తిరిగి జవాబు ఎప్పుడు పంపారు రిజిష్టరు మైన్‌టెయిన్ చేసి మంత్రులు అక్కడికి వెళ్ళినప్పుడు ఇవన్ని తనిఖీ చేయడం జరుగుతుంది. వీటి ఫలితాలు వెంటనే కనపడతాయని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి:— ఎడిషనల్ స్టాఫ్ గురించి చెప్పలేదు, ఎగ్జిస్టింగ్ స్టాఫ్ చాలదు. ౫ సంవత్సరాలయినా చాలదు. నరసారెడ్డిగారి కమిట్‌మెంట్ కూడా ఉన్నది ఇక్కడ. ఎడిషనల్ స్టాఫ్ వేయడాంలో ఎలాంటి ఇబ్బంది లేదు. వేయడానికి సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:— ఎడిషనల్ స్టాఫ్ ఎక్కడ అవసరమైతే అక్కడ కలెక్టర్లు వేస్తారు. టిక్కుళ్ళనల్ల విత్‌డ్రా చేస్తే ఆస్టాఫ్‌ను ఏమి చేయాలని అన్న ఆలోచన ఉన్నది. అప్పుడు ఆవిషయం ఆలోచిస్తాం.

(శ్రీ నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి:— మంత్రిగారు ఎష్యూరెన్సు ఇచ్చిన దృష్ట్యా నేను ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నాను.

Sri Nallapareddy Srinivasul Reddy:- Sir, I beg to move:

"That leave be granted to withdraw my Resolution given a follows:

"That this House recomends to the Government to complete thg work of assignment of banjar lands and surplus lands (under land Ceiline Aot) to the poor people for cultivation and also provide house sites to them wherever necessary within a period of three months,,"

Mr Speaker:- The question is:

"That leave be granted to withdraw the following Resolution given by Mr. Srinivasul Reddy:

"That this House recommends to the Government to complete the work of assigment of banjar lands and surplus lands (Under Land Ceiling Act) to the poor people for cultivation and also provide house sites to them wherever necessary within a period of three months."

The motion was adopted and the resolution was withdrawn.

re: (2) Providing of wet or dry lands to the tribal families.

Sri P. Sundarayya:- Sir, I beg to move;

"That this House recommends to the Government to provide 5 acres of wet land or 10 acres of dry land to each tribal family, that all baron lands and other Government lands that are taken into the reserved forest under aforestation schemes after 1955 be excluded from the reserved forest; that the non-tribal landless poor in the Agency areas who own 5 acres of wet or 10 acres of dry should not be disturbed from their existing possession. and the tribals land usurped by non-tribal rich peasants and land-lords be evicted and given to the tribals while not disturbing the possession of non-tribal landless poor who own 5 acres of wet or 10 acres of dry."

Mr. Speaker: Resolution moved;

Sri P. Sundarayya:—This can be considered in the next Sesssion, Sir.

Mr. Speaker ;—Yes.

There are certain announcements to be made now.

ANNOUNCEMENTS

re :(1) Messages from the Legislative Council

Mr. Speaker:—Here is a message received from the Acting Chairman, A. P. Legislativie Council:—

MESSAGE

In accordance with Rule 147 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Counci I transmit a copy of the Andhra Ptadesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978 (L. A. Bill No. 9 of 1978) as passed and agreed to by the Legislative Council on 28th June. 1978 without any amendment and signed by me."

Mr. Speaker:- There is another Massage from the Acting Chair man. A. P. LegisjaltiveCouncil:—

MESSAGE

"In accordance with Rule 147 of the Andhara Pradesh Lagislative Council. I traanmit a copy of the Andhara Pradesh Gram Panchayats (Amendment) Bill. 1978 (L. A. Bill No. 8 o 1978) as passed and agreed to by the Legislative Council on 28th June. 1978 without any amendment and signed by me."

re: (2) Joining of some of the Members in the Congress (I)and Janatha Parties.

Mr Speaker:—I am to announce to the House that I received letter from the following members informing that they have Joined the Congress Legislature Party(1).

1. Sri D. Venkata Rao
2. Sri P. Sambasiva Raju

Statistics for the meeting of the Assembly

I have also received communication from the Leader of thy Andhara Pradesh Legislature Congress Party (I) informing that the above Members have been admitted into the Legislature Congress Party (I).

Further, I am to annonnce to the House that I received a letter from A. Venkateswarlu. M.L.A. informing that he has Joined the Andhara Pradesh Janatha Legislature Party.

I have also received a communication from the leader of the Andhara Pradesh Janatha Legislature Party informing that the said member has been admitted into the Janatha Legislature Party."

Re: (3) Statistics for the Meeting of the Assembley

Mr. Speaker:—These are the statistics for the meeting of the Assembly from 23rd June, 1978. to 30th June, 1978

1.	No. of days for which the Assembly sat	6
2.	No. of hours for which the Assembly worked.	25 hrs. 50 mts.
3.	No. of Speeches made by the Ministers.	71
4.	No. of Speeches made by the Members	201
5.	No. of Short Notice Questions answered.	10
6.	No· of Starred Questions answered orally·	87
7.	No of Answeres to Starred Questions placed on the Table as per the orders of the Hon'ble Speaker.	56
8,	No. of answeres to Unstarred Questions placed on the Table of the House (Printed Lists).	70
9.	No. of Snpplementaries.	394
10.	No. of Notices under rule 329 admitted.	18
11.	No. of Call Attention Notice admitted and statements made by the Ministers.	17
12.	No. of Bills introduced.	16
13.	No. of Bills passed.	9
14.	Composition of the House as on 30-6-1978.	
	Indian National Congress—1 ..	205
	Janata ..	57
	Indian National Congress ..	12
	Communist Party of India (Marxists) ..	7
	Communist Party of India ..	6
	Majlis-Ittehad-ul-Muslimeen. ..	3
	Independents. ..	4
	Vacant.	1
	Total:	295

2-40p.m. Mr. Speaker:—With the permission of the House, I am adjourning the House sine die.

(The House, then adjourned sine die.)